RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :147 ఆదివారం , సెప్టెంబర్ 14, 2025, పేజీలు -20 వెల :5/-

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించాల్సిందే

## కృష్ణా జలాల వాటాలో రాజీలేదు



•రాష్ట్రానికి రావాల్సిన 71శాతం రాబడతాం
•ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తాం
•న్యాయనిపుణులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్

కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 2లో

-తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను రాబట్టాల్సిందే
-కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాలి
-న్యాయనిపుణులు, అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం



తెలంగాణ పత్రిక ప్రతినిధి:కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడావదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీ-ఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంటనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. - మిగతా2లో

### బూర్గుల చిరస్మరణీయ నేత

వర్ధంతి సందర్భంగా గుర్తు చేసుకున్న సిఎం

తెలంగాణ పత్రిక ప్రతినిధి:డాక్టర్. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా చిరస్మరణీయుడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బహు భాషావేత్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజనీతిజ్ఞుడిగా రాష్ట్రానికి అందించిన సేవలను ఆయన వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. - మిగతా2లో

## గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

2లక్షల ఉద్యోగాల హామీని విస్మరించిన రేవంత్
అశోక్ నగర్ చౌరస్తాలో రాహుల్ ఏం మాట్లాడారు
నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం
నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు



తెలంగాణ పత్రిక ప్రతినిధి:గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిండని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్ నగర్ లో కూర్చోబెట్టి హామీ ఇచ్చి మోసం చేశారు అని అన్నారు.నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. - మిగతా2లో



## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఎందుకు మాట్లాడాలి

కెటిఆర్ విమర్శలపై మండిపడ్డ పిసిసి చీఫ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి:ఓట్ చోరీ గురించి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో నిరూపించారని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. దేశవ్యాప్తంగా దీనిపై ఉద్యమిస్తున్న వేళ రాహుల్‌కు మద్దతు పెరిగిందని అన్నారు. మోడీ ఈ విషయంలో అడ్డంగా దొరికారని అన్నారు. ఓ జాతీయ అంశంపై పోరాటం చేస్తుంటే..బిఆర్ఎస్ ఎమ్మెల్యేల గురించి రాహుల్ ఎందుకు మాట్లాడాని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం సిబిఐకి అప్పజెప్పినా కేంద్రంలో ఎందుకు కదలిక లేదని అన్నారు.-2లో

## ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించాలి

అవసరమైతే వారికి ఆయుధాలు కూడా ఇస్తాం

అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేందుకు అవసరమైతే వారికి ఆయుధాలు ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటు-సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్టీఎఫ్ టీ-మ్‌లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడించారు.- మిగతా2లో

## దేశానికి మణిహారం మణిపూర్



-మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
-రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

-మణిపూర్ అల్లర్ల బాధితులకు పరామర్శ -శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం -రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ-మోడీ రాకతో భారీగా భద్రతా ఏర్పాట్లు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: మణిపుర్ పేరులోనే మణి ఉందని అది దేశానికే మణి వంటిదని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్ ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపుర్ కోసం రూ.7 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నామని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్ లో రావడం సాధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపుర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్ లో మోడీ పర్యటించారు.డలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపుర్ కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపుర్ లో మోడీ పర్యటించారు. మణిపుర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంఫాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. 2లో

## మణిపూర్‌లో ఇప్పుడా పర్యటించేది

మోడీ పర్యటనపై ప్రియాంక పెదవివిరుపు

తెలంగాణ పత్రిక ప్రతినిధి: జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపూర్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపూర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్ట కరమన్నారు. భారత్‌లోని ప్రధాన మంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తాం న్నారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. - మిగతా2లో

## నగరంలో పలుచోట్ల వర్షం



తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాలు నీట మునిగే పరిస్థితికి చేరుకున్నాయి. నగరంలో కొన్ని గంటల నుంచి నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో రహదారులపై నీరు చేరింది. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే టైం కావడంతో వాహనదారుల ఇక్కట్లు- పడుతున్నారు. రాగల రెండు గంటల్లో ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ హెచ్చరించింది. నగరంలోని సికింద్రాబాద్, బేగంపేట్, రసూల్‌పుర, సోమాజిగూడ, మల్కాజ్‌గిరి, కంటోన్మెంట్, తిరుమలగిరి, అల్వాల్‌లో వర్షం కురుస్తోంది. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఈ మేరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలంటూ.. జీహెచ్‌ఎంసీ హెచ్చరికలు జారీ చేసింది. కాగా, జీహెచ్‌ఎంసీ, హైడ్రా మాన్సూన్ బృందాలు సహాయక చర్యలకు సిద్ధం అవుతున్నాయి. నగరంలో ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఈ వర్షాలు మొదలయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్

బిజెపి అద్యక్షుడు రామ్ డిమాండ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి:యుపిఎస్‌సి తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టిజిపిఎస్‌సి) కూడా జాబ్ క్యాలెండర్ రూపొందించి ప్రతి ఏడాది పరీక్షలు నిర్వహించాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్షకు దిగక ముందే నోటిఫికేషన్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. గ్రూపు 1, గ్రూపు 2 పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.వేలాది మంది నిరుద్యోగులు హైదరాబాద్, అశోక్ నగర్ లైబ్రరీ వద్ద,అఫ్జల్‌గంజ్ లైబ్రరీ వద్ద ఇంకా వివిధ ఇనిస్టిట్యూట్స్ వద్ద రాత్రింభవళ్ళు చదువుతూ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారని ఆయన తెలిపారు.- మిగతా2లో



## మావయిస్ట్ అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

-ధృవీకరించిన డిజిపి జితేందర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి:మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు. పశ్చిమబెంగాల్‌లో 2011 జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్‌జీ భార్య ఆమె. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్‌ఛార్జిగా ఉన్నట్లు- సమాచారం.2లో

## భారత్,చైనాలపై టారిఫ్‌ల విధించండి

జి-7 దేశాలపై ట్రంప్ ఒత్తిడి

ఉక్రెయిన్‌పై యుద్ధం ఆపడానికేనంటూ వెల్లడి

రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీగా టారిఫ్‌లను విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనకు ఐరోపా సమాఖ్యతో పాటు-, జి 7 దేశాలు అంగీకరించినట్లు- తెలుస్తుంది. ఉక్రెయిన్‌లో శాంతి పునరుద్ధరణ చేయాలని, అందుకోసం రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గం అని అందులో భాగంగా రష్యా చమురును - మిగతా2లో

## ఇంటర్ బోర్డు భూముల ఆక్రమణ

ఆక్రమణలు కూల్చేసిన హైడ్రా

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధి సర్వే నంబర్ 217లోని 12 ఎకరాల భూమిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను హైడ్రా (అధికారులు కూల్చివేశారు. 2011లో ఈ భూములను బోర్డు ఆఫ్ ఇంటర్‌మీడియట్‌కు ప్రభుత్వం కేటాయించింది. వీటిని ఇటీవల ఓ నిర్మాణ సంస్థ కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టింది. ఈక్రమంలో ఫిర్యాదు అందుకున్న హైడ్రా చర్యలు తీసుకుంది. శనివారం పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసింది.



## మధ్యతరగతి ప్రజల సొంతింటి కల 2లో

సాకారానికి నిధిని ఏర్పాటుచేయండి

సుప్రీం ధర్మాసనం సూచన

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ఎందుకు మాట్లాడాలి

**-మొదటిపేజీ తరువాయి :** ఫార్ములా- ఈ కార్ రేసు కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ కు జైలు ఖాయం అని అన్నారు. ఢిల్లీలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే హరీష్ రావు, కెటిఆర్, నరేంద్ర మోడిని కలిశారని తెలియజేశారు. వాళ్లు బిజెపిలో చేరినట్లు- తాము కూడా నోటీసులు పంపిస్తామని, సిఎంగా రేవంత్ రెడ్డిని అందరూ కలుస్తారని మహేష్ పేర్కొన్నారు. ఫిరాయింపులపై రాహుల్ స్పందించాలని కెటిఆర్ అంటున్నారని చెప్పారు. రాహుల్ పై మాట్లాడే అర్హత కెటిఆర్ కు ఉందా? అని ప్రశ్నించారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ తప్పించుకోవడానికే.. ఉపరాష్ట్రపతి ఎన్నికకు బిఆర్ఎస్ దూరంగా ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## బూర్గుల చిరస్మరణీయ నేత

**-మొదటిపేజీ తరువాయి :** రెవెన్యూ మంత్రిగా వినోబా భావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్ధత కల్పించి భూ-సంస్కరణలకు నాంది పలికారన్నారు. బూర్గుల గారి రాజకీయం, న్యాయ వ్యవస్థలపై అవగాహన, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన తెలిపారు. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్కృతిక రంగాల్లో విశిష్టమైన సేవలందించారని ఆయనను గుర్తుచేసుకున్నారు.

## మణిపూర్‌లో ఇప్పుడా పర్యటించేది

**-మొదటిపేజీ తరువాయి :** కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఆయిజోల్ కేంద్రంగా రూ.8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్‌ను ప్రారంభించారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది.

## యూపిపిఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్

**-మొదటిపేజీ తరువాయి :** గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు అన్యాయం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం, 70 వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ మాటలు చెప్పడమే తప్ప నియామకాలకు సంబంధించి లెక్కలు చూపించడం లేదని ఆయన విమర్శించారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఆ ప్రకారం నియామకాలు చేపట్టాలని రాంచందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మావయిస్ట్ అగ్రనేత సుజాతక్క లొంగుబాటు

**-మొదటిపేజీ తరువాయి :**సుజాతక్క 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు. ఆమెతో పాటు మరికొందరు మావోయిస్టులు లొంగిపోయినట్లు తెలుస్తోంది. సుజాతక్కపై రూ.కోటి రివార్డు ఉంది. సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ వెల్లడించారు. ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు- మండలం పెంచికలపాడు. ఆమె మొదట్లో ఆర్ఎస్‌యూ, జన నాట్యమండలిలో పని చేశారు. 1996లో కమాండర్‌గా విధులు నిర్వహించారు. 2001లో రాష్ట్ర కమిటీ- సభ్యురాలిగా పనిచేశారు. అనారోగ్య కారణాలతో సుజాతక్క బయటికి వచ్చారు. ఆమెకు రూ.25 లక్షల రివార్డు అందిస్తాం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఆహ్వానిస్తున్నాం. మావోయిస్టులు చాలా మంది లొంగిపోతున్నారని జితేందర్ తెలిపారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పిచ్చి మొక్కల తొలగింపు



తెలంగాణ పత్రిక

మండలంలోని ముత్యం పల్లి, అమ్రాద్ గ్రామాల్లో ఉమెన్స్ కలశాల కంటేశ్వార్ వారి ఆద్వర్యంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆరవ రోజు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్రాద్ గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పిచ్చి మొక్కలను తొలగించారు. అనంతరం ముత్యంపల్లీ గ్రామంలో సిటీం ఆద్వర్యంలో యువతకు సోషల్ మీడియా వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిటీమ్ సబ్ ఇన్స్ పెక్టర్ స్రవంతి, కానిస్టేబుల్ హరిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కే. మాధవి, అర్ మమత, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పశువుల పాకలో టేకు దుంగల అక్రమ నిల్వ

**-అల్లీపూర్ సెక్షన్ అటవీ ప్రాంతంలో టేకు చెట్ల నరికివేత**

**-అక్రమాలకు అటవీ ఉద్యోగుల అండదండలేనా?**

తెలంగాణ పత్రిక

అల్లీపూర్ గ్రామ ఎగ్గల్ చెరువు సమీపంలోని ఓ పశువుల పాకలో టేకు దుంగలను అక్రమంగా నిల్వ చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. జగిత్యాల రేంజ్ పరిధిలోని అల్లీపూర్ సెక్షన్ అటవీ ప్రాంతంలో కొంతకాలంగా టేకు చెట్లను యథేచ్ఛగా నరికి,ఎద్దుల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా చెరువు దగ్గర డంప్ చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ టేకు దుంగలతో దర్వాజాలు,కిటికీలు,ఇతర గృహ సామగ్రి తయారు చేసి,అందిన కాడికి అమ్మకాలు జరుపుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ అక్రమాలకు అటవీ శాఖలో పనిచేస్తున్న ఓ వ్యక్తి అండదండలు ఇస్తున్నాడనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

# కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా సాధించాల్సిందే

**-మొదటిపేజీ తరువాయి :** తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం -మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ.ఎన్.సి. అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్కు అందించాలని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకీ 512 టీ-ఎంసీలు కట్టబెట్టి, 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు.

# కృష్ణా జలాల వాటాలో రాజీలేదు

**-మొదటిపేజీ తరువాయి :** కృష్ణా జలాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలకు కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా చాలా నష్టపోయామని, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. న్యాయంగా రావాల్సిన నీటివాటాను సాధిస్తామని తెలిపారు. ఈ నెల 23 నుంచి కృష్ణా ట్రిబ్యునల్ విచారణ దృష్ట్యా.. నీటిపారుదల రంగ నిపుణులు, న్యాయ నిపుణులతో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వైద్యనాథన్‌తో పాటు-, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 811 టీ-ఎంసీల కృష్ణా జలాల్లో రాష్ట్రానికి 71శాతం డిమాండ్ చేస్తున్నామన్నారు. ట్రైబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తామని చెప్పారు. తాగు, సాగునీటితో సహా పరిశ్రమలకు నీటి వినియోగానికి చర్యలు తీసుకుంటామన్నారు. -ట్రైబ్యునల్ విచారణ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి వచ్చి సమీక్షిస్తారని తెలిపారు. తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు 65 శాతం మేర నీటి కేటాయింపులు ఉండాల్సిందేనని అన్నారు. పెరుగుతున్న అవసరాలకు తగ్గట్లుగా నీటి కేటాయింపులు ఉండాలని అందుకు అనుగుణంగా తాజా సమాచారాన్ని -ట్రైబ్యునల్ కు సమర్పించామన్న ఉత్తమ్... ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ అవకాశాన్ని జారవిడుచుకోబోమని పునరుద్ఘాటించారు. జూన్, జూలై మాసాల్లో 80 టీ-ఎంసీల నీటిని అందుబాటు-లో ఉంచడంతో పాటు- ఆపరేషన్ ప్రోటోకాల్ అనుసరించి నీటిని వినియోగించుకునే స్వేచ్ఛ తెలంగాణకు ఉండేలా -ట్రైబ్యునల్ ముందు ఉంచుతామని తెలిపారు. ఏపీ అక్రమంగా వినియోగిస్తున్న 291 టీ-ఎంసీల నీటి ఉదంతం వెలుగులోకి వచ్చినందున... ఆ నీటిని పునర్విభజన చేయాల్సిందేనని మంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాజెక్టులకు ఏపీ అడ్డుపడుతోందని... రాష్ట్ర హక్కులను కూడా -ట్రైబ్యునల్ ఎదుట జరిగే వాదనల్లో వినిపిస్తామని చెప్పారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల అంశాలతో కూడిన ప్రత్యేక జీఓను విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్లే కృష్ణా జలాలను తెలంగాణ వినియోగించుకోలేక పోయిందని భారత రాష్ట్ర సమితి నేతలపై ఉత్తమ్ మండిపడ్డారు. గత పాలకుల ఉదాసీనత కారణంగా ఏపీ అక్రమంగా నీటిని తరలించుకుపోయి ప్రయోజనం పొందిందని విమర్శించారు.

# గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

**-మొదటిపేజీ తరువాయి :**మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్ వన్ లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. తప్పును సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్‌కి వెళ్లాలని ప్రభుత్వం భావించడం సిగ్గుచేటని.. అన్నారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని హరీశ్ పేర్కొన్నారు.. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుండు మంచి ఉద్యోగం వస్తేనే బాగుండు అని అనుకుంటారు. తప్పులేదు అలా అనుకోవడంలో.. కానీ జీవితంలో మొదటి అడుగు పడడం అనేది చాలా ముఖ్యమని పేర్కొన్నారు.సిద్దిపేట దాటి హైదరాబాదులో ఉద్యోగం చేస్తేనే మీకు అనుభవం వస్తుంది. ఉద్యోగం కోసం మీరు ఊరుదాటి వెళితే మీకు ప్రపంచం అర్థమవుతుంది. పోటీ- ప్రపంచంలో నువ్వెక్కడున్నావు, ఎక్కడ నిలబడ్డావు, ముందుకు సాగాలంటే ఏం చేయాలనే విషయాలతో మీ ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. కష్టం యొక్క విలువ తెలుస్తుంది డబ్బు విలువ తెలుస్తుందని హరీశ్ తెలిపారు. ఉన్నత ఉద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోండని యువతకు తెలిపారు. రాష్ట్రంలో ఈరోజు ఏం జరుగుతుందో మీకు తెలవనిది కాదు.. గ్రూప్ వన్ ఎగ్జామ్ పెడితే నిరుద్యోగులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. లక్షల రూపాయలు ఫలాన మంత్రులు, ఫలాన అధికారులు లంచం అడిగారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత నిర్లక్ష్యంగా పరీక్ష నిర్వహిస్తారా అని స్వయంగా హైకోర్టు ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది. నిజంగా తప్పు చేయకపోతే ముఖ్యమంత్రి సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి. అవినీతికి పాల్పడ్డ వారిని శిక్షించాలి. తప్పును సరిదిద్దకుండా మరో అప్పీల్‌కి పోదామని చెప్పడం మూర్ఖత్వం. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. రెండేళ్లు పూర్తకావస్తున్నాయి. 2 లక్షలు ఉద్యోగాలు ఏమయ్యాయి రేవంత్ రెడ్డి? రాహుల్ గాంధీని అశోక్ నగర్ చౌరస్తాలో కూర్చోబెట్టి మాటిచ్చారు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని.. ఏమైంది?' అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉద్యోగ నోటిఫికేషన్ వేసింది కేసీఆర్.. పరీక్ష నిర్వహించింది కేసీఆర్.. ఇంటర్వ్యూ నిర్వహించింది కేసీఆర్.. కేవలం ఉద్యోగ పత్రాలు ఇచ్చింది మాత్రం రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు.

# దేశానికి మణిహారం మణిపూర్

**-మొదటిపేజీ తరువాయి :** మణిపుర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపుర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ. 8 వేల కోట్లతో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మణిపుర్ లో రైల్ కనెక్టివిటీ- భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపుర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాపన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపుర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పుర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 'మణిపుర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపుర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించాలి

**-మొదటిపేజీ తరువాయి :** ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి అదేశించారు. నల్ల బెల్లం తయారీ, అమ్మకాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అధ్యాయనం చేయాలని జూపల్లి కృష్ణారావు సూచించారు. ఎ-క్సై-÷-సజ్‌శాఖ పట్టు-కున్న నల్ల బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వడానికి అవసరమైన మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. నాన్ డ్యూటీ- పెయిడ్ లిక్కర్‌ను పట్టు-కున్నప్పుడు వాటిని పగులగొట్టకుండా, వినియోగించుకోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వాటిని జాతీయ ఉత్పత్తిగా గుర్తించి అమ్మకాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయితోపాటు- సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణా, వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని మంత్రి జూపల్లి సూచించారు. నాచారం, చర్లపల్లి లాంటి ఇన్‌లీగల్ పరిశ్రమలను తనిఖీలు చేపట్టడానికి అవసరమైన కార్యాచరణ తయారు చేసుకోవాలని సూచించారు. ఒకే లైసెన్స్‌పై ఒకటి కంటే ఎక్కువ బార్లు నడుపుతున్నారని పలువురుపై ఆరోపణలను వస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫామ్ హౌస్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, బ్రాండీ షాపుల సిట్టింగ్ రైమ్‌లపై నిబంధనలు పాటించాలా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న రైస్ మిల్లులను, ఇతర ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు.హైదరాబాద్‌లోని ఆబ్కారీ భవన్లో రాష్ట్ర ఆబ్కారీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్ హడల్స్‌ట్రేషన్ వంటి సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని, ఎక్కడైనా కల్తీ మద్యం లేదా డ్రగ్స్ లాంటి అక్రమ కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులకు స్పష్టంగా హెచ్చరించారు. గతంలో చోటు-చేసుకున్న ఘటనలపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. చర్లపల్లి ఘటనపై వస్తున్న వార్తలకు మంత్రి సమాధానం ఇచ్చారు. అక్కడ 12 వేల కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ పట్టు-బడ్డాయన్న వార్తలు వాస్తవం కాదని, నిజానికి 3 నుండి 4 కోట్ల వరకు మాత్రమే ఉన్నట్లు- అంచనా వేశామని ఆయన స్పష్టం చేశారు. ఆ ప్రదేశం పెద్ద ఫ్యాక్టరీ కాకుండా చిన్న షెడ్ మాత్రమేనని, అక్కడ కొంతమంది డ్రగ్స్ తయారీ చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న సమయంలో పట్టు-కున్నామని వివరించారు. ప్రభుత్వ పరువు పెంచే విధంగానే వ్యవహరించాలని, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే చర్యలను సహించబోమని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. ఎవరైనా తప్పు చేసినా వదిలేది లేదని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## భారత్,చైనాలపై టారిఫ్‌ల విధించండి

**-మొదటిపేజీ తరువాయి :** రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీగా టారిఫ్‌లను విధించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రతిపాదనకు ఐరోపా సమాఖ్యతో పాటు-, జి 7 దేశాలు అంగీకరించినట్లు- తెలుస్తుంది. ఉక్రెయిన్‌లో శాంతి పునరుద్ధరణ చేయాలని, అందుకోసం రష్యాపై ఒత్తిడి తేవడమే సరైన మార్గం అని అందులో భాగంగా రష్యా చమురును కొనుగోలు చేస్తున్న భారత్, చైనాలపై భారీ టారిఫ్‌లు విధించాలని అమెరికా ప్రతిపాదించింది. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్‌లో జి 7 దేశాలు సమావేశమయ్యాయి. ఈ భేటీలో సుంకాల విధింపుపై చర్చ సాగింది. ఈ సందర్భంగా అమెరికా వాణిజ్య ప్రతినిధి జామిసన్ గ్రీర్ మాట్లాడుతూ ... ఇప్పటికే భారత దిగుమతులపై అమెరికా భారీ సుంకాలు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ క్లిష్ట సమయంలో నిర్ణయాత్మక చర్య తీసుకోవడానికి జీ 7 దేశాలు ముందుకురావాలని కోరారు. అందుకు జి 7 దేశాలు స్పందిస్తూ ... యుద్ధం ముగింపునకు కట్టు-బడి ఉన్నామని ప్రకటించాయి. రష్యాపై ఒత్తిడి తేవడానికి ఇంతకుముందు ఐరోపా సమాఖ్య (ఈయూ) దేశాల ముందు కూడా ట్రంప్ ఇలాంటి ప్రతిపాదనలే చేశారు. అయితే, ఈ విషయంలో ఈయూ దేశాల్లో భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. దీంతో అది సాధ్యపడలేదు. ఇవే ప్రతిపాదనలను ఆయన మళ్లీ జి 7 దేశాల ముందుపెట్టడం గమనార్హం. ఇప్పుడు కూడా టారిఫ్‌ల విధింపుపై ఐరోపా సమాఖ్య దేశాల నుంచి భిన్నాభిప్రాయలు వ్యక్తమయ్యాయి. ఫలితంగా అది ఇంకా సాధ్యపడలేదు.

## మధ్యతరగతి ప్రజల సొంతింటి కల

**-మొదటిపేజీ తరువాయి :**పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరా ను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, -ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది.

# "ది క్లోజెట్ స్టోరీస్" ఎగ్జిబిషన్ ప్రారంభం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 13:

కొత్త ఆలోచనలను వెలుగులోకి తేవడమే కాకుండా, సృజనాత్మకతకు వేదికగా నిలిచే "ది క్లోజెట్ స్టోరీస్" ఎగ్జిబిషన్ దినదినాభివృద్ధి చెందాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. అనంతరం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని హైందవ నిమంత్రణన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక ఎగ్జిబిషన్‌ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "సమాజంలో కొత్త ఆలోచనలు, నూతన అవకాశాలు పెంపొందాలంటే ఇలాంటి వేదికలు ఎంతో అవసరమని యువత ఆవిష్కరణలు, కొత్త ఉత్పత్తులు, ప్రతిభ ప్రజల ముందుకు రావడానికి ఎగ్జిబిషన్‌లు ఒక మంచి అవకాశమని" అన్నారు.



కొత్త తరహా ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



ప్రభాకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తెల్లా కృష్ణవేణి వినోద్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపద అని తెలిస్తే చాలు అండగా ఉండే సద్దాం హుస్సేన్ వేలేరు,కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్

-స్టేషనపూర్ నియోజక వర్గ0

తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్13

సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ సేవే లక్ష్యం సేవే మార్గం అందరికి ఆపద్బాంధవుడ కొందరి కోసం కాదు అందరి కోసంపనిచేస్తాను. ఇటీవల మరణించిన తూముల కవిత దశదిన కర్మ నిర్వహిస్తున్న భాదిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం పాటు బియ్యం సరుకులు అందజేసిన అండగా ఉంటాన న్నారు. ఈ



పరామర్శలో NSUI మండల అధ్యక్షులు జెట్టి అరవింద్, కాంగ్రెస్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అక్కల ప్రశాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సూత్రపు కనుకరాజు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కూరపాటి శ్రీకాంత్, కుర్సపెల్లి అజయ్, ఆరిఫ్, రఫీ, రియాజ్, సలీం మాలిక్, సతీష్, ప్రసాద్, రాకేష్, కుల సంఘ పెద్దలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతంగ సాయుధ పోరాటా వారోత్సవాలను జయప్రదం చేయండి

-సిపిఐ మండల కార్యదర్శి విట్టల్ గౌడ్ పిలుపు..

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13.

కోటగిరి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఏ విటల్ గౌడ్ మాట్లాడుతూ.... తెలంగాణ రైతంగా సాయుధ పోరాటా దినోత్సవం పేరుతో సెప్టెంబర్ 17న రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఈనెల 17న కోటగిరి బస్టాండ్ ఆవరణలో సిపిఐ జెండా వద్ద తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు



జరుగుతాయన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో మట్టి మనుషులంతా ఏకమై దొరల భూస్వాముల జగిర్దారులు గడియలను బద్దలు కొట్టి న మహోత్తర ఉద్యమం తెలంగాణ సాయుధ పోరాటమని అలాంటి వీర తెలంగాణ పోరాటాలు స్ఫూర్తి నేటి తరాలకు అందాలని తెలంగాణ సాయుధ పోరాటాల పాఠ్య పుస్తకాలలో చేర్పించాలని డిమాండ్ చేశారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ నైజం పై పోరాటాన్ని హిందూ ముస్లింలగా చిత్రకరిస్తుందని అన్నారు తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్లగంగాధర్ రాజు గోపి బుడాల రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు

-జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు.

హుజురాబాద్ సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక)

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి, అనునిత్యం బీసీల కోసం పోరాడే వ్యక్తి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో స్థానిక డీసీఎంఎస్ కాంప్లెక్స్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం



జరిగింది.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ బీసీల సంక్షేమ సారధి ,అహర్నిశలు పోరాడే వ్యక్తి ఆర్ కృష్ణయ్య ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకా మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆ దేవున్నీ మనస్ఫూర్తిగా ప్రార్థించడం జరిగింది. అనునిత్యం ప్రజా సేవలో ఉండాలని ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సలీం ,రమేష్ ,సురేష్, వెంకటేష్ ,మహేందర్, రాజు, లింగయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఆర్ కృష్ణయ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిపిన ఖమ్మం జిల్లా జాతీయ బిసిసంక్షేమ సంఘం

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా కార్యాలయంలో పిండిప్రోలు రామమూర్తి అధ్యక్షులు ఖమ్మం ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో ఆర్ కృష్ణ అన్న 71వ పుట్టినరోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు పాల్గొని కేక్ కట్ చేసి కృష్ణన్న కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం వారు మాట్లాడుతూ బీసీలకు పేద వర్గాల కోసం 45 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేస్తున్న బీసీల ఆరాధ్య దేవుడు ఆర్ కృష్ణ అన్న బీసీలకు చట్ట సభలో 50% రాజకీయ రిజర్వేషన్లు సాధించేవరకు విద్యా ఉద్యోగ ఉపాధి లో మన వాటా మనకు దక్కే విధంగా పార్లమెంట్లో బిల్లు పెట్టి రిజర్వేషన్లు సాధించేవరకు మనందరం కలిసి పోరాడదాం అని చట్టసభల్లో రిజర్వేషన్ ఉన్నప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు ఈ సందర్భంగా



పిండిప్రోలు రామమూర్తి మాట్లాడుతూ ఓబీసీ ఉద్యోగుల ప్రమోషన్ లో రిజర్వేషన్లు కల్పించాలి ఆర్ కృష్ణ అన్నగారు రాజ్యసభలో మాట్లాడి బీసీలకు రిజర్వేషన్లు సాధించేవరకు పోరాడుదాం అని ఖమ్మం జిల్లా నుంచి మరొకసారి ఆర్ కృష్ణ అన్న కి పుట్టినరోజు శుభాకాంక్షలు జిల్లా తరఫున తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా నాయకులు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అనుముల సోమయ్య రిటైర్డ్ ఉద్యోగ సంఘం ప్రధాన



కార్యదర్శి చెన్నోజు పుల్లయ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పోతగాని రమణ కుమార్ రాష్ట్ర కార్యదర్శి అనసూరి చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శి మొరం పాపారావు యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల ప్రకాష్ యాదవ్ రఘునాథపాలెం మండల అధ్యక్షులు ఆకుల సురేష్ యువజన సంఘం టౌన్ అధ్యక్షులు గూడూరు హరీష్ గణేష్ రసూల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుబ్బా తండా లో మెడికల్ - హెల్త్ క్యాంప్

-పీహెచ్ వైద్యాధికారి కిరణ్ కుమార్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-సెప్టెంబర్ 13 :-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని గుబ్బా తండా లో శనివారం రోజున మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ క్యాంప్ ముఖ్యం ఉద్దేశం ప్రజలకు అవగాహనా కల్పించి ఆరోగ్యం గా ఉండాలని ఈ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు జలుబు దగ్గు జ్వరములను గుర్తించి మందులు పంపిణీ చేయడం జరిగింది మరియు రక్తపోటు (బీపీ) మధుమేహం(షుగర్) వ్యాధులను గుర్తించి మందులు ఇవ్వడం జరిగింది. గర్భిణీ స్త్రీలు సక్రమంగా మందులు వాడాలని చెప్పడం జరిగింది మరియు వర్షాకాల నేపథ్యంలో ఇంటి చుట్టూ నీళ్లు,ట్యాంకులు, కొబ్బరి చిప్పలు పూల కుండీలలో నిల్వ ఉన్న నీటిలలో దోమల లార్వా లను గుర్తించి పారబోశారు అలాగే దోమల ద్వారా వచ్చే వ్యాధులు డెంగ్యూ,మలేరియా ,చికెన్ గునియా, లాంటి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు మన ఇంటి చుట్టూ పరిసరాలుపరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పవార్ రవీందర్ (ఎస్యూఒ) రాథోడ్ కైలాష్, రాజ్ కిరణ్,సుభాష్ (హెల్త్ అసిస్టెంట్) వసంత్ సుభాష్ (బ్రీడింగ్ చాక్కర్స్ ,అలాగే ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## హనుమకొండ జిల్లా 35 సంవత్సరం నుండి పోరాటం మందకృష్ణ మాదిగ సన్మానం

తెలంగాణ పత్రిక హనుమకొండ రిపోర్టర్ సెప్టెంబర్ 13



63 డివిజన్ కార్పొరేటర్ విజయ్ మరియు 31 డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ రాజాలి మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుండి పోరాటం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం మందకృష్ణ మాదిగ అన్నతో మాట్లాడడం ఆనందంగా ఉంది అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడాల,రాజు క్రాంతి భరత్ రాజ్ నదునూరి కుమార్ స్వామి మాదిగ బబ్లు రవీందర్ రెడ్డితదితరులు. పాల్గొన్నారు.

## ఇచ్చోడ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

-స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం....

-చక్కటి అవకాశని అందరు వినియోగించుకోవాలి....

-రిజిస్ట్రేషన్ ఫీ..కేవలం రూ.. 425..

-కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆచి శ్రీనివాస్ మాత్రమే...

-కో-ఆర్డినేటర్ డాక్టర్ సరిత రాణి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-సెప్టెంబర్ 13 :-



ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇచ్చోడలో ఖాళీగా ఉన్న డిగ్రీ సీట్లకు తేదీ 15-9-2025 మరియు 16- 9-2025 రెండు రోజులు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించబడునని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆచి శ్రీనివాస్ మరియు దోస్త్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సరిత రాణి తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనలు మరియు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటిస్తూ దోస్త్ వెబ్సైట్ ద్వారా అడ్మిషన్లు నిర్వహించబడునని తెలియజేశారు. అడ్మిషన్స్ కావలసిన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు ఒక సెట్ జిరాక్స్ కాపీలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజు తీసుకొని పై రెండు తేదీలలో కళాశాలలో ప్రత్యక్షంగా హాజరు కావాలి. స్పాట్ అడ్మిషన్ ద్వారా అడ్మిషన్ పొందిన విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ కు అర్హులు కారని తెలియజేశారు. ఇతర వివరాలకు సెల్ నంబర్స్ 9490139258, 9490741023 సంప్రదించగలరు.

## హైవేలో వేగ నియంత్రణ పాటించే విధంగా చర్యలు

-ఆయా శాఖల అధికారులతో పరిశీలన

-ఆత్మకూర్ సిఐ ఆర్. సంతోష్

ఆత్మకూర్ సెప్టెంబర్ 13, (తెలంగాణ పత్రిక):



జాతీయ రహదారి 163 లో వేగ నియంత్రణ కోసం రోడ్ సేఫ్టీ, ఆర్టీసీ డిపో మేనేజర్ ఆయా శాఖల అధికారుల బృందంతో పరిశీలించినట్లు సిఐ సంతోష్ తెలిపారు. శనివారం గుడెపాడు సమీపంలోని ఎన్ఎస్ఆర్ డైరీ ప్రాంతంలోని యూటర్న్ వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన విధితమే. కాగా జాతీయ రహదారిపై వివిధ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా ప్రజలు ఇచ్చిన లిఖిత పూర్వకమైన అభ్యర్థన మేరకు ఎన్ఎస్ఆర్ యూటర్న్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, సోలార్ బ్లీకింగ్ లైట్స్, వేగాన్ని నియంత్రించడానికి తగిన సైన్ అమర్చడానికోసం, అదేవిధంగా జాతీయ రహదారిలో ఉన్న లోపాలను రోడ్ సేఫ్టీ అధికారులు గుర్తించడం జరిగిందని తెలిపారు. త్వరలో జాతీయ రహదారికి వేగ నియంత్రణ సంబంధించిన సూచికలు , రంబుల్ స్ట్రిప్ట్ సోలార్ బ్లీకింగ్ లైట్స్ అమర్చబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్స్ సేఫ్టీ అధికారి శ్రీనివాస్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రమేష్ నాయక్ పరకాల డిపో మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## మన్మద్ ఎత్తిపోతల పథకం మరమ్మత్తులకు నిధులు మంజూరు

- కోటి 61 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం
- ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే రామారావు పటేల్

సెప్టెంబర్ 13, (తెలంగాణ పత్రిక):



నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక): లోకేశ్వరం మండలంలోని మన్మద్ ఎత్తిపోతల పథకానికి మరమ్మత్తుల కోసం ప్రభుత్వం ఒక కోటీ 61 లక్షల 20 వేల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ శుక్రవారం వెల్లడించారు. జి.వో.నెం. 210 ద్వారా ఈ నిధులు విడుదలైనట్లు చెప్పారు. వారం రోజుల్లో టెండర్ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. మరమ్మత్తులు పూర్తయితే రైతంగానికి సాగు నీరు అందుతుందన్నారు. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.

## యూరియా గోదాం ను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ భీమా సంతోష్

గొల్లపల్లి సెప్టెంబర్ 13తెలంగాణ పత్రిక



గొల్లపల్లి ప్యాక్స్ కు అనుబందంగాగొల్లపల్లి మండలంలోని మల్లన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఎరువుల గోదాంను మార్కెట్ చైర్మన్ భీమా సంతోష్ శనివారం ప్రారంభించారు. మల్లన్న పేట గ్రామంలో ప్యాక్స్ కార్యాలయం ఏర్పాటు చేయడం వలన చుట్టూ ప్రక్కల గ్రామల రైతులకు లబ్ధి చేకూరుతుందని ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కలిసి ఇటీవల వినతి పత్రాన్ని అందజేశారు. ఇందులో భాగంగా మొదటగా మల్లన్నపేట గ్రామానికి ఎరువుల గోదాం ను మంజూరు చేయగా, స్థానిక నాయకులతో కలిసి శనివారం భీమా సంతోష్ ప్రారంభించారు. దీంతో గోదాం ఏర్పాటు కు కృషి చేసిన మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారికి, మార్కెట్ చైర్మన్ భీమా సంతోష్ గ్రామ రైతుల కృతజ్ఞతలు తెలియజేసారు.

## బియ్యం అందజేసిన భూంపల్లి బహుజన మిత్రులు



దుబ్బాక, సెప్టెంబర్13 (తెలంగాణ పత్రిక):

అక్బర్ పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామంలో గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మంగలి భూమయ్య కుటుంబాన్ని శనివారం బహుజన మిత్రుల బృందం వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, ఆదుకోవాలని కోరారు.

## బిజెపి సేవా పక్షం మండల కార్యాశాల సమావేశం

దేవరుప్పుల, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు బస్వ భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం సేవా పక్షం మండల కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం, శ్రీ భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా పక్షం రోజుల పాటు మండల , బూత్ కార్యక్రమాలు వీధిగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పుష్పాంజలులు ఘటించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాగాల నవీన్ రెడ్డి, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి దుబ్బ రాజశేఖర్ గౌడ్,మండల సేవా పక్షం కన్వీనర్ నరసింహ చారి, సీనియర్ నాయకులు కొత్త సత్తిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు పెదగాని రాజు, సత్తన్న ,మండల ప్రధాన కార్యదర్శులు పన్నీరు రాజు, చిలుకాని శ్రీను, ఉపాధ్యక్షులు గణేష్, ఇల్లందుల భాస్కర్, మూడ అన్వేష్ నాయక్, రామగిరి రమేష్, ఉప్పునూతల నాగరాజు, కారుపోతుల సందీప్ గౌడ్ , రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ గా, గద్దల రమేష్

-నియమక పత్రాన్ని అందిస్తున్న.
-టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు,
-ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి,ప్రితం

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం టీపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గద్దల రమేష్ ని నియమిస్తూ టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, శనివారం ఆయన నివాసంలో నియామక పత్రాన్ని అందజేసినారు ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లేకపోయినా పార్టీకి కట్టుబడి ఉండి పార్టీ కోసం పనిచేసిన నాకు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా నియమించినందుకు గద్దల రమేష్ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు ,నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరిగారి ప్రీతం కి ,ఏఐసీసీ అధ్యకులు మల్లికార్జున్ ఖర్గే కి, ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మెన్ రాజేంద్ర పాలు గౌతం కి,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, రాష్ట్ర రెవెన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షులు పొదేం వీరయ్య కి ధన్యవాదములు తెలిపారు.

## రెండు కోట్ల 80 లక్షల వ్యయంతో రఘునాధపాలెం గుండెపూడి రోడ్డు నిర్మాణం

-కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన కాంగ్రెస్ శ్రేణులు
-మంత్రి పొంగులేటి కి రుణపడి ఉంటాం ఓరా వెంకటేశ్వర్లు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



రఘునాథపాలెం గుండె పూడి రోడ్డు నిర్మాణం కోసం నిరీక్షించిన రఘునాధపాలెం ప్రజల కలను పాలేరు శాసనసభ్యులు రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారం చేశారని మండల కాంగ్రెస్ నాయకులు ఓరా వెంకటేశ్వర్లు అన్నారు. తిరుమలాయపాలెం మండలం రఘునాథపాలెం గ్రామం నుంచి మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండేపూడి రోడ్డు నిర్మాణం కోసం గత పాలకులకు ఎన్నిసార్లు విన్నవించిన ఏ ఒక్కరు పట్టించుకోలేదని తమ ఆవేదనను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు స్థానిక జిల్లా నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి కి విన్నవించగా ఆయన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన మాట ఇచ్చిన ప్రకారం ప్రభుత్వం ఏర్పడి మంత్రి కాగానే మా కలను సహకారం చేశారని సుమారు రెండు కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల 80 లక్షల రూపాయలను ప్రభుత్వం నుంచి శాంక్షన్ చేయించి ఇటీవల శంకుస్థాపన చేయగా శుక్రవారం పనులు ప్రారంభించామని ఆయన అన్నారు. సుమారు 80 సంవత్సరాల క్రితం నుంచి ఉన్న రహదారికి పూర్వ వైభవం తీసుకొచ్చిన మంత్రి పొంగులేటి కి రుణపడి ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ మండల కాంగ్రెస్ నాయకులు ఓరా వెంకటేశ్వర్లు, గండు చంద్రయ్య, నిమ్మల వెంకన్న, కనుగంటి వెంకన్న, జనక ఉపేందర్, గ్రామ పెద్దలు రామదుగు సురేష్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో స్ఫూర్తిప్రదాత బాబురావు

-నిరుపేద రైతు కుటుంబంలో జన్మించినా సేవలోనే నిమగ్నం
-చెవిటి-మూగవారికి బధిరుల లిపి శిక్షణతో సేవారంభం
-బాబురావు సేవలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు
-వరించిన అంబేద్కర్, కలాం, థెరిస్సా సహా పలు అవార్డులు
-అమెరికా-ఇండియా యూనివర్సిటీల నుంచి డాక్టరేట్
-సామాజిక సేవకుడిగా, జర్నలిస్టుగా అరుదైన ఘనత
-జర్నలిజం ద్వారా ప్రజాసమస్యల పరిష్కరం
-రాష్ట్ర క్రైస్తవ సంఘం, మానవ హక్కుల పరిరక్షణ
-సంస్థల్లోనూ క్రియాశీలక సేవలు
-ఖమ్మం జిల్లాకు గర్వకారణంగా బాబురావు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామానికి చెందిన నిరుపేద రైతు కుటుంబమైన చిన్న పెద్దలు పిచ్చమ్మ దంపతులకు మోటపోతుల బాబురావు జన్మించారు తన అకుంఠిత దీక్ష, నిబద్ధతతో సమాజ సేవ, జర్నలిజం రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు. చిన్నప్పటి నుంచే సామాజిక సేవా దృక్పథంతో, చెవిటి-మూగవారికి బధిర లిపి శిక్షణ ఇవ్వడం ద్వారా తన సేవా యాత్రను ప్రారంభించిన బాబురావు సేవలకు అంతర్జాతీయ స్థాయిలో గౌరవం దక్కుతున్నది. అమెరికా ఇండియా సంయుక్త యూనివర్సిటీల ఆధ్వర్యంలో డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ కాలిఫోర్నియా మోటపోతుల బాబురావుకు ప్రతిష్టాత్మక డాక్టరేట్ పురస్కారాన్ని అందజేసింది. ఈ అరుదైన గౌరవం, ఆయన సీనియర్ జర్నలిస్టుగా, నిస్వార్థ సేవకుడిగా అందించిన సేవలకు దక్కిన గుర్తింపు. విశాఖపట్నంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు, ఉత్తమ సోషల్ సర్వీస్ అవార్డులు కూడా ఆయన అందుకున్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్నఅవార్డు, మదర్ తెరిసా జాతీయ సేవా రత్న అవార్డు, పలు అవార్డులు సైతం ఆయన్ని వరించాయి. ఈ అరుదైన గౌరవాలు, ఆయన చేస్తున్న నిస్వార్థ సేవకు, సమాజం పట్ల ఆయనకున్న అంకితభావానికి నిదర్శనం. సామాజిక సేవే కాకుండా తన వార్తల ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తూ, జర్నలిజం వృత్తికే వన్నె తెస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కూడా సేవలందిస్తూ, బహుముఖ ప్రజ్ఞాశాలిగా నిలుస్తూ ఖమ్మం జిల్లాకే గర్వకారణంగా నిలుస్తున్నారు. ఖమ్మం జిల్లా, కొనిజర్ల మండలం, సింగరాయపాలెం గ్రామానికి చెందిన మోటపోతుల బాబురావు ఒక నిరుపేద రైతు కుటుంబంలో జన్మించారు. ఆయన బాల్యం, విద్యాభ్యాసం అంతా సాధారణ పరిస్థితుల్లోనే సాగింది. ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు సింగరాయపాలెం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఇంటర్మీడియట్ వైరాలోని జూనియర్ కళాశాలలో, గ్రాడ్యుయేషన్ ఖమ్మంలోని ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలో విద్యను అభ్యసించారు. అయితే సమాజం పట్ల, పేదల పట్ల అపారమైన కరుణ, సేవ చేయాలనే తపన చిన్నప్పటి నుంచే ఆయనలో ఉండేవి. ఈ తపనే, ఆయనను జర్నలిజం వైపు, సేవా కార్యక్రమాల వైపు నడిపించింది. కష్టాలను ఎదుర్కొంటూ, విద్యను అభ్యసించి, ఆ తర్వాత సమాజానికి తన వంతు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు సాగారు. బాబురావు నిరుపేద రైతు కుటుంబంలో జన్మించినా ఎన్నడూ వెనకడుగు వేయని స్ఫూర్తితో, సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తూ వస్తున్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, ముఖ్యంగా చెవిటి, మూగ, మానసిక వికలాంగుల సంక్షేమానికి ఆయన చేస్తున్న కృషి ఎంతో ప్రశంసనీయం. బాబురావు తన సేవా కార్యక్రమాలను ఎంతో పవిత్రమైన లక్ష్యంతో ప్రారంభించారు. సికింద్రాబాద్‌లోని బోయినపల్లి ఎన్ఐయుహెచ్‌లో, చెవిటి, మూగ, అందుల కోసం బధిర లిపిలో శిక్షణ పొందారు. అనంతరం, మూడు సంవత్సరాల పాటు, వారికి లిపి ద్వారా విద్యను నేర్పడం, శిక్షణ ఇవ్వడం వంటి మహత్తరమైన సామాజిక కార్యక్రమాలను స్వయంగా చేపట్టారు. ఈ అనుభవం, ఆయనలో సామాజిక బాధ్యతను మరింత పెంచింది. సమాజంలో వెనుకబడిన, ప్రత్యేక అవసరాలు కలిగిన వ్యక్తులకు అండగా నిలవాలనే సంకల్పం తీసుకునేలా చేసింది. మోటపోతుల బాబురావు, తన వృత్తి, సేవా కార్యక్రమాలతో పాటు, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యతనిచ్చారు. ఆర్థిక స్థోమత లేక చదువు ఆపుకోదల్చుకున్న ఎందరో విద్యార్థులకు, ఆయన తన సొంత ఖర్చులతో చేయూతనిచ్చారు. ఐఐటీ ర్యాంకులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు సైతం ఆర్థిక సహాయం అందించి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారు. తన సంపాదనలో కొంత భాగాన్ని, ఇలాంటి సామాజిక కార్యక్రమాలకే కేటాయించడం, ఆయన మానవతా దృక్పథానికి, సామాజిక బాధ్యతకు నిదర్శనం. ఈ విద్యాదాన కార్యక్రమాలు, ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపాయి. సామాజిక సేవలో ముందుండే బాబురావు.. ఆకలితో అలమటించే వారికి అన్నదానం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. చెవిటి, మూగ, మానసిక వికలాంగులు, నిరుపేదలు, అనాథలు ఇలా సమాజంలో ఆపదలో ఉన్నవారికి, ఆకలితో ఉన్నవారికి అన్నదాన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, వారి ఆకలి తీరుస్తున్నారు. తన సొంత ఖర్చులతో, దాతల సహకారంతో ఈ కార్యక్రమాలను కొనసాగిస్తూ, ఆపన్నులకు అండగా నిలుస్తున్నారు. ఆయన చేస్తున్న అన్నదానం కేవలం కడుపు నింపడమే కాదు, ఆప్యాయతను, భరోసాను కూడా అందిస్తుంది. బాబురావు చేస్తన్న సేవలకు ఎన్నో పురస్కారాలు వచ్చి ఆయన వడిలో చేరుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో, 2025 సెప్టెంబర్ 5న జరిగిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంలో, సీనియర్ జర్నలిస్ట్ మోటపోతుల బాబురావు కు డాక్టరేట్ పురస్కారం అందజేయబడింది. డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ కాలిఫోర్నియా అమెరికా ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జాతీయ అవార్డు, ఉత్తమ సోషల్ సర్వీస్ అవార్డులు కూడా లభించాయి. ఇంతకు ముందు, 2023లో హైదరాబాద్ రవీంద్ర భారతిలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ సేవా రత్న అవార్డు, మదర్ థెరిస్సా జాతీయ సేవ రత్న అవార్డులను కూడా బాబురావు అందుకున్నారు. ఇంకా పలు అవార్డులు ఆయన్ని విరించటం విశేషం. ఈ పురస్కారాలు, ఆయన నిస్వార్థ సేవలకు, ప్రజా సంక్షేమానికి ఆయన చేసిన కృషికి దక్కిన జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు. ఈ గౌరవాలు, ఆయన జీవితకాలపు సేవా నిబద్ధతకు దక్కిన గొప్ప గుర్తింపుగా పరిగణించబడుతున్నాయి. మోటపోతుల బాబురావు, కేవలం సామాజిక సేవకుడే కాదు, ఒక నిబద్ధత కలిగిన సీనియర్ జర్నలిస్టుగా కూడా సమాజంలో తనదైన ముద్ర వేస్తున్నారు. 2003 సంవత్సరం నుండి ఆంధ్రప్రభ, విశాలాంధ్ర, వార్త, ఇతర ప్రముఖ తెలుగు దినపత్రికల్లో పనిచేస్తూ, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రభ తెలుగు దినపత్రికలో సీనియర్ జర్నలిస్టుగా కొనసాగుతున్న బాబురావు రాసే ప్రతీ వార్త, ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా, వారి గొంతుకగా వినిపించేలా ఉంటది. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తూ జర్నలిజంలో తనదైన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ఈ క్రమంలోనే బాబురావును ఖమ్మం జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయూ) సంఘానికి జిల్లా ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇది, ఆయన జర్నలిజం రంగంలో చేస్తున్న కృషికి, ఆయనకున్న ప్రజాదరణకు, తోటి జర్నలిస్టుల విశ్వాసానికి నిదర్శనం. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి పాటుపడటంలో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారు. సమస్యల్లో ఉన్న జర్నలిస్టులకు అండగా నిలుస్తూ, వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తూ, అందరి ఆధార అభిమానాన్ని చూరగొంటున్నారు. మోటపోతుల బాబురావు కేవలం జర్నలిస్ట్ గానో, సామాజిక సేవకుడిగానో మాత్రమే పరిమితం కాలేదు. ఆయన విస్తృత సేవా పరిధి, వివిధ రంగాల్లోనూ విస్తరించింది. ప్రస్తుతం, ఆయన క్రిస్టియన్ రైట్ ప్రొటెక్షన్ సమితి మీడియా సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ హోదాల్లో, ఆయన సమాజంలోని అన్ని వర్గాల ప్రజల హక్కుల పరిరక్షణకు, వారి సంక్షేమానికి పాటుపడుతున్నారు. ఆయన నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథం, ఈ సంస్థల అభివృద్ధికి దోహదపడుతున్నాయి. డాక్టరేట్, అవార్డులు, సత్కారాలు, సన్మానాలన్నీ బాబురావుకు దక్కిన గౌరవం మాత్రమే కాదు, ఆయన పుట్టి పెరిగిన ఖమ్మం జిల్లాకు, ఆయన సేవలు ఆదరించిన సమాజానికి లభించిన గర్వకారణం. నిరుపేద రైతు కుటుంబం నుండి వచ్చి, తన కృషి, పట్టుదల, నిస్వార్థ సేవలతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతూ ఎంతోమందకి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. ఆయన జీవితం ద్వారా కష్టపడితే ఏదైనా సాధించవచ్చని, సమాజానికి సేవ చేస్తే గుర్తింపు తప్పక వస్తుందని నిరూపించారు. ఈ సందర్భంగా, పలువురు ప్రముఖులు, స్నేహితులు, అభిమానులు ఆయనను ప్రశంసిస్తూ, అభినందనలు తెలియజేస్తున్నారు.

# కంటి చూపు కోల్పోయిన బాలుడు కుటుంబానికి సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి రూ.7.50లక్షల ఆర్థిక సాయం

సంగారెడ్డి సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి మరోసారి సాటి మనిషికి సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. కంటి చూపు కోల్పోయిన ఐదవ తరగతి విద్యార్థి, వికాస్ నాయక్ కు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే రూ. 7. 50 లక్షల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు. నిజాంబాద్ లోని స్నేహ సొసైటీకి చెందిన వికాస్ నాయక్ విజ్ఞప్తి మేరకు ఈ సాయం అందించినట్లు జగ్గారెడ్డి తెలిపారు. కంటి చికిత్స కోసం తన తల్లిదండ్రులు రూ. లక్షల అప్పు చేశారని, తమకు సాయం చేయాలని కామారెడ్డి జిల్లాకు చెందిన బాలుడు జగ్గారెడ్డిని ఆశ్రయించారు. దీంతో జగ్గారెడ్డి తక్షణమే స్పందించి ఆర్థిక సాయం చేయడంతో పాటు స్మార్ట్ ఫోన్ కూడా కొనిచ్చారు. భవిష్యత్తులో



యూట్యూబ్ ఛానల్ కూడా పెట్టిస్తానని భరోసా ఇచ్చారు. సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కు ఉన్నటువంటి సేవ కార్యక్రమం మరియు తోటి వారిని ఆదుకోవడం అనేది మానవత్వం చాటుకోవడం పెరిగిపోయింది. పదిమందిలో ఒకడిగా తన వంతు కృషి క్యాన్సర్ ,వ్యాధిగ్రస్తులకు గాని ,కాళ్లు ,చేతులు లేని వారికి కానీ ఇలాంటి, కళ్ళు ,చెవులు ,లేని వారికి కానీ తన వంతు సాయం చేసి మానవత్వం చాటుకోవడం ఆయన పెట్టిన పేరు. సంగారెడ్డిలో ఎమ్మెల్యేగా గెలిచి అప్పటినుంచి ప్రతి ఒక్కరికి తమకు అంజనా సహాయాన్ని అందజేయడంలో దిట్టుగా తన వంతు కృషి చేస్తారని సంగారెడ్డిలో నమ్మకం పెరిగినటువంటి జగ్గారెడ్డికి ఈ మధ్యలో అభిమానులు ఎక్కువయ్యారని తెలుస్తుంది. అదేవిధంగా తమ వ్యాధికి అనుకూలంగా తన దగ్గరకు వచ్చినటువంటి వ్యాధిగ్రస్తులకు తన వంతు సాయం చేయడం ఆయన ధర్మమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి తూపాజీ అనంత కిషన్, నాయకులు కూన సంతోష్ కూడా పాల్గొన్నారు.

# వైద్య సిబ్బందిపై అర్ధరాత్రి దాడి

-ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ఘటన మండలాన్ని ఉలిక్కిపడేలా చేసింది....

-బోథ్ ఎస్సై శ్రీ సాయి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- :-

బోథ్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది పై శుక్రవారం అర్ధరాత్రి కొంతమంది యువకులు దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం అర్థరాత్రి కనుగుట్ట గ్రామానికి చెందిన ఓ యువతి గుర్తు తెలియని మందు తాగడం తో కుటుంబికులు గమనించి బోథ్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు. అయితే వైద్య సిబ్బంది ఆ యువతికి వైద్యం అందిస్తుండగానే ముగ్గురు యువకులు వైద్య సిబ్బందిపై దాడి చేసినట్లు సిబ్బంది తెలిపారు. అయితే శనివారం ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ఓపి



సేవలు నిలిపి వేసి ఆసుపత్రి ముందర నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి సమయంలో విధుల్లో ఉన్న డ్యూటీ డాక్టర్ మిథిలేష్ మాట్లాడుతూ.. పేషెంట్ కంటిన్యూ వాంతులు చేసుకుంటుండంతో ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రి కి రిఫర్ చేశామని, అకారణంగా సిబ్బంది పై పేషెంట్ తో వచ్చిన వారు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. విధుల్లో ఉన్న సిబ్బంది పై దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయం పై ఆస్పత్రి సూపరింటెంట్ కే.రవికుమార్ మాట్లాడుతూ .. ఇటువంటి దాడులు గతంలో కూడా జరిగాయని, శుక్రవారం అర్ధరాత్రి ముగ్గురు వ్యక్తులు డ్యూటీలో ఉన్న డాక్టర్ తో గొడవ పడి, దుర్భాషలాడుతూ వైద్య సిబ్బందిపై దాడి చేశారన్నారు. దాడి చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా వెంటనే పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నామని తెలిపారు. ఆసుపత్రి వద్ద వైద్యులు, సిబ్బంది ఆందోళన చేస్తున్నారనే సమాచారం తెలుసుకుని బోథ్ ఎస్సై శ్రీ సాయి ఆసుపత్రికి చేరుకున్నారు.

# ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం





- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
- అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే
- ఇందిరమ్మ ఇల్లులు ప్రతి గ్రామానికి అందజేశాం
- కాంగ్రెస్ పథకాలు అందని ఇల్లు అంటూ లేదు
- భారీగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు
- 23 గ్రామపంచాయతీలో స్థానిక సంస్థల్లో సత్తా చాటాలి
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

పినపాక,, సెప్టెంబర్ 13(తెలంగాణ పత్రిక)

ప్రజా సంక్షేమమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం బీరపాక మండలం చెగర్శల గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి హాజరై ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందన్నారు. గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏమీ చేయని బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక పోతుందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేని ప్రతిపక్షాలు లేనిపోని కుంటి సాకులు చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణ లు అక్కడక్కడ చేస్తున్నారని అన్నారు. ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీకి అండగా ఉన్న కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని అన్నారు. పార్టీలోకి వస్తున్న నాయకులు ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ పార్టీ ప్రభుత్వ కోసం పనిచేయాలని సూచించారు. కల్వకుంట్ల ఫ్యామిలీలో వ్యక్తిగత గొడవలు ప్రారంభమయ్యాయని ఇక బీఆర్ఎస్ పార్టీకి పత్రం తప్పదు అన్నారు. కాలేశ్వరాన్ని కూలే స్వరం చేశారని లక్షల కోట్ల ప్రజాధనాన్ని కల్వకుంట్ల ఫ్యామిలీ దోచుకుందని మండిపడ్డారు. ఆ పంపకాల్లో తేడాల వల్లే కల్వకుంట్ల ఫ్యామిలీలో గొడవలు అన్నారు. గత పది సంవత్సరాల్లో ఏ ఊర్లో అయినా సరే ఇందిరమ్మ ఇల్లులు వచ్చాయా అని ప్రజలను అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెగర్శల గ్రామానికి 17 ఇల్లు మంజూరు చేసామని తెలిపారు. రెండో విడదలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లులు అందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో అవినీతికి తావు లేదన్నారు . బీఆర్ఎస్ పార్టీ అంటే అవినీతికి కేరాఫ్ అడ్రస్ అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత కల్వకుంట్ల ఫ్యామిలీకి దక్కుతుంది అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా 23 గ్రామపంచాయతీలో ఎగురవేయాలని తెలిపారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిన 110 కుటుంబాలు**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుతున్నారని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం చెగర్శల గ్రామం నుండి 110 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా తెలిపారు.పెద్దఎత్తున పార్టీలో జాయిన్ అయిన నాయకులకు, కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని అన్నారు. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలను భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరికలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వచ్చి స్వచ్ఛందంగా పార్టీలకు వస్తున్నట్లుగా ఎమ్మెల్యే తెలిపారు.

## ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (అమెరికా) అధ్యక్షులు మొహిందర్ సింగ్ గిల్జియాన్ ను మర్యాదపూర్వకంగా కలిసి, సన్మానించిన

-రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక)

ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (అమెరికా) అధ్యక్షులు మొహిందర్ సింగ్ గిల్జియాన్ ను,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. పాల్వంచ మండలం పరిధి సీతానగర్ కాలనీలోని,శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ నల్ల సురేష్ రెడ్డి, ఆహ్వానం మేరకు శుక్రవారం రాత్రి పాల్వంచకు వచ్చిన మొహిందర్ సింగ్, ను,కొత్వాల, ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో,కొత్వాల,తోపాటు పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు వై,వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నల్ల శ్రీరామ్

దేవరుప్పుల, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల మండలం లోని నీర్మాల గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు కామ్రేడ్ నల్ల మల్లయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీ రామ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల ఆండాలు కలిసి మల్లయ్య భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల రవీందర్ రెడ్డి, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

-సిఐటియు జిల్లా నాయకులు నీరటి మల్లేష్



రాజేంద్ర నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 13,తెలంగాణ పత్రిక.

సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల మధ్యాహ్న భోజన కార్మికులందరూ పాల్గొని రెండవసారి మండల మహాసభ ను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై సిఐటియు జిల్లా నాయకులు నీరటి మల్లేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ లో ఉన్నటువంటి బిల్లులు వెంటనే చెల్లించాలని అలాగే గుడ్ల బిల్లులు పెంచిన వేతనం కనీస వేతనం 18000 ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం అనంతరం రెండవసారి మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు నీరటి మల్లేష్ రెండవసారి ఎన్నికైన అధ్యక్షులు డబ్బి కార్ గణేష్ ఉపాధ్యక్షులు సుధాకర్ సరిత జనరల్ సెక్రెటరీ లావణ్య సహాయ కార్యదర్శి సావిత్రి కమలమ్మ రాజేష్ రవీందర్ రామలక్ష్మి కోశాధికారి లక్ష్మీదేవి కమిటీ సభ్యులు మల్లమ్మ పెద్ద గోల్కొండ కల్పన సాతం రాయి నర్సింగ్ రావు ఎయిర్పోర్ట్ కాలనీ లావణ్య తొండు పల్లి శివరాణి చిన్న గోల్కొండ యాదమ్మ తొండుపల్లి రజిత బోటి గూడ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆలేరు మండల ఆర్డినేటర్ గా హరీష్, కోఆర్డినేటర్ గా సతీష్ ఎన్నిక





ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి:

ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన సొంటెం హరీషు యువజన కాంగ్రెస్ మండల ఆర్డినేటర్ గా, మంతపురి గ్రామానికి చెందిన కొరుటూరి సతీష్ కోఆర్డినేటర్ గా శుక్రవారం నూతనంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి వారికి నియమక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను మరియు ఆలేరు ఎమ్మెల్యే ఐలన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్తామని మాపై నమ్మకంతో మాకు ఈ పదవులు ఇచ్చినటువంటి వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ జడ్పీ చైర్మన్ లోలం

నిర్మల్ జిల్లా ముధోల్ - లోకేశ్వరం సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):



ముధోల్ మండలంలోని విట్టోలి గ్రామానికి చెందిన ప్రముఖ పాత్రికేయుడు రామారావు యొక్క తండ్రి రాజేశ్వర్(70) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటం జరిగింది. విషయం తెలుసుకున్న నియోజకవర్గ బారాస సమన్వయకర్త, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా లోకేశ్వరం మండలంలోని వట్టొలి గ్రామానికి చెందిన జనార్దన్, రమేష్ (వేదం స్కూల్ లోకేశ్వరం నిర్వాహకులు)వాళ్ల తండ్రి కూడా ఇటీవలే అనారోగ్యంతొ మరణించటంతో వారి కుటుంబ సభ్యులను సైతం పరామర్శించారు. ఆయన వెంట బారాస లోకేశ్వరం మండల అధ్యక్షులు కరిపే శ్యామ్ సుందర్, మాజీ సర్పంచులు దిగంబర్, సాయన్న, సోషల్ మీడియా కన్వీనర్ బండి ప్రశాంత్, సుధాకర్,ప్రవీణ్, భోజరెడ్డి,ప్రకాష్, అమరేందర్,యూనిస్, సాయన్న తదితరులు ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్


## మృత్తిని కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేత



ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి:

ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు బాదురుపేటకు చెందిన కుళ్ళ బీరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ పార్టీ నాయకులు విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎజాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, ఆరో వార్డు కాంటెస్టెడ్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు, జర్నలిస్టు సిద్ధులు, సిద్ది మల్లయ్య, సిద్దిరాజు , సిద్ధులు, జాంగిర్ చంద్రశేఖర్ ,భాస్కర్, లక్ష్మణ్, నరేష్ వినయ్, పవన్ ,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కారణంగా నష్టపోయిన కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ



ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో భారీ వర్షం కారణంగా నష్టపోయిన కుటుంబాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి పరామర్శించి 40 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. గోడకూలి అశోక లైలాండ్ బండి ధ్వంసం కావడంతో ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ, తదితరులు ఉన్నారు.

## ఘనంగా బొడ్డెమ్మ పండుగ వేడుకలు

దేవరుప్పుల, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):



మండలంలోని సీతారాంపురం అంగన్వాడి కేంద్రంలో శనివారం బొడ్డెమ్మ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లల తల్లులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు కలిసి బొడ్డెమ్మ పండుగ సందర్భంగా ఆటపాటలతో హెూరెత్తించారు. చప్పట్లు కొట్టుకుంటూ బొడ్డెమ్మ చుట్టూ తిరుగుతూ ఆటపాటలతో ఆహ్లాదకరంగా గడిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అన్నపూర్ణ, ఆయా, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## వేగా జ్యూయలరీస్ ఎగ్జిబిషన్ ప్రారంభం

సత్తుపల్లి సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి పట్టణంలో గల చెర్రీస్ రెస్టారెంట్ హాల్లో ఏర్పాటు చేసిన విజయవాడ వారి జ్యూయలరీస్ ను సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, ఆశా ఫౌండేషన్ చైర్మన్, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యం చిట్లూరు ధనుష్ కి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాత రాణి, సత్తుపల్లి మండల ఆర్యవైశ్య అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుల్ల నరసింహారావు, కమల్ పాషా, కొత్తూరు రాజేష్, పింగళి సామేలు, సత్తుపల్లి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దొంగల హల్చల్

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక



అమీన్పూర్ మున్సిపాలిటీ కిష్టారెడ్డిపేటలో అర్ధరాత్రి దొంగల హల్చల్ కలకలం రేపింది. కాలనీలో ముగ్గురు అనుమానాస్పద వ్యక్తులు రెక్కీ నిర్వహిస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. కెమెరాలను గమనించిన వెంటనే వారు వెనుదిరిగినట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# భారతీయ జనతా పార్టీ, సేవ పక్షం మామడ

మామడ మండల్ రిపోర్టర్ సెప్టెంబర్ 13( తెలంగాణ పత్రిక)

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ జిల్లా శాఖ పిలుపు మేరకు మామడ మండలంలో 17వ తేదీ నుండి 2వ తేదీ వరకు నరేంద్ర మోదీ గారి జన్మదినం నుండి గాంధీ జయంతి వరకు సేవా పక్షంలో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించాలని మామడ బిజెపి మండల అధ్యక్షుడు బత్తుల రంజిత్ కుమార్ తెలిపారు కార్యక్రమ వివరాలు.... 17వ తేదీన.. మండలం కేంద్రంలో మేఘ రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయాలనీ 18వ తేదీన... ఆత్మ నిర్భర్ భారత్, వికసిత్ భారత్ అంశాలపై మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ లో చిత్ర లేఖనం నిర్వహించాలి. 18వ తేదీన.... మండల కేంద్రంలో



స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. 25వ తేదీన.... ప్రవాస్ బూత్ స్థాయిలో మొక్కలు నాటడం, దీన్ దయాళ్ గారికి నివాళులు అర్పించడం. 2 వ తేదీన......లాల్ బహదూర్ శాస్త్రి, మహాత్మా గాంధీ గార్ల చిత్రాలకు పుష్పాంజలి.ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు. పైన పేర్కొన్న కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు కార్యక్రమంలో మండల



ఇన్చార్జ్: సాహెబ్ రావు గారు, మండల సీనియర్ నాయకులు బాపురెడ్డి , కొండ్రా రాజారెడ్డి , గోవర్ధన్ రెడ్డి, లక్క వెంకటరమణ, ఏలేటి చిన్నారెడ్డి, సుంచు శ్రీనివాస్, కర్రల లక్ష్మి ,గంగాధర్, నవీన్, నరేందర్ రెడ్డి ,పందిరి సూరి, పవన్ ,ఆశన్న ,శమంత్ రెడ్డి, గోవర్ధన్ ,భీమేష్ శ్రీనివాస్, రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత ఇద్దరు అరెస్ట్

మంగపేట,సెప్టెంబర్ 13(తెలంగాణ పత్రిక)

మంగపేట మండలానికి గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి రూ.90 వేల విలువ గల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్సై టి వి ఆర్ సూరి తెలిపారు. మండలంలోని బ్రాహ్మణపల్లి చెక్ పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఆటోలో సతీష్, సాగర్, ఖలీమ్, దుర్గా ప్రసాద్, శ్రీనాథ్ అనే వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని పట్టుకోని విచారించి తనిఖీ చేయగా వారి వద్ద 1 కేజీ 820 గ్రాముల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.గంజాయి విలువ మార్కెట్లో



రూ.90 వేలు ఉంటుందని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన సతీష్, సాగర్, ఖలీమ్, దుర్గా ప్రసాద్, శ్రీనాథ్ ఒక టీంగా ఏర్పడి సీలేరు నుంచి గంజాయిని తీసుకు వచ్చి మణుగూరు చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు మంగపేట మండలంలోని రమణక్కపేటకు చెందిన శ్రీను అనే వ్యక్తి అమ్మడానికి వస్తూ పట్టుపడినట్లు తెలిపారు. వారి నుండి ఆటో, ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. మండలంలో ఎవరైనా గంజాయి అమ్మినా, తాగినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గంజాయి గురించి సమాచారం ఇచ్చినవారికి తగిన పారితోషికం అందజేయనున్నట్లు సీఐ, ఎస్సై తెలిపారు. చాకచక్యంగా గంజాయి ముఠాను పట్టుకున్న ఎస్సై టీవీఆర్ సూరిని ఎస్పీ శభరీష్, సీఐ శ్రీనివాస్ ని భినందించారు.

## సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

తుర్కపల్లి, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక)

సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని బిజెపి రాష్ట్ర నాయకుడు సుర్వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ విమోచనములు బిజెపి పార్టీ ఎంతో ముఖ్యపాత్ర పోషించిందని ఆ సమయంలో జన సంఘ పార్టీ ఉన్న రోజుల్లో రజాకారులపై ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ ప్రజల తో మమేకమై తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని, నరేంద్ర మోడీ 75 జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా రక్తదాన



శిబిరాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో జాతీయ జెండాను ఎగరవేసి తెలంగాణ విమోచన పోరాటంలో అసువులు బాసిన అమరులకు ఘన నివాళులు అర్పించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు కొక్కొండ లక్ష్మీనారాయణ, యాట పెంటయ్య, కందుకూరి చిన్న చలమయ్య, ఆకుల రమేష్, ఆకుల సైదులు, చాంద్ పాషా, పాముల రామచంద్రం, గొర్ల రామచంద్రం, డొంకెన రాజు గౌడ్, జక్కుల వెంకటేష్, బానోతు శంకర్ నాయక్, మోత్కుపల్లి బిక్షపతి, భీమారం కనకయ్య, తాడికొండ నరసింహులు, ఆకుల భాస్కర్, కందుకూరి వేణు, చిలుకూరి రమేష్, బత్తుల అనిల్ కుమార్, భీమారం నరసింహులు, గుండెబోయిన మల్లేశం, రమేష్ నాయక్, శోభన్ బాబు, జహంగీర్, బొడ్డెల్లి వంశీ పాల్గొన్నారు.

## ఎరువుల పంపిణీలో సహకార సంఘం, వ్యవసాయ అధికారులు ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తున్నారు

వాంకిడి, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలో ఎరువుల పంపిణీలో సహకార సంఘం, వ్యవసాయ అధికారులు ఇష్టా రాజ్యంగా వ్యవహరి స్తున్నారని, నిరసిస్తూ శనివారం పీఏసీఎస్ ఎదుట రైతులు ఆందోళనకు దిగారు .ఎరువుల కోసం నెలల తరబడి పీఏసీఎస్ కార్యాలయం చట్టూ తిరగాల్సి వస్తుందని రైతులు మండిపడుతున్నారు.మూడు నెలల క్రితం ఎరువుల కోసం పట్టాదారు పాసు పుస్తకాల జిరాక్స్ పత్రాలు ఇస్తే ఇప్పటి వరకు అందించలేదని రైతులు అధికారులపై ధ్వజమెత్తారు.. ముందు ఇచ్చిన పత్రాలను పక్కన పెట్టి ,కొత్తవారికి తమకు తెలిసిన వారికి , మాజీ ప్రజాప్రతినిధులకు ఫోన్లు చేసి మరి ఎరువుల కూపన్లు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేను చెలుక వదిలిపెట్టి నెలల తరబడి కేవలం ఎరువుల కోసం కార్యాలయం చుట్టు తిరుగుతూ ఉండాలా అంటు వాగ్వాదానికి



దిగారు.సీరియల్ ప్రకారం ఎరువులను ఒక బస్తా చొప్పున అందచేసినట్లు చెబుతున్నారు. రెండవ శనివారం సెలవు ఉన్న ఎరువుల కూపన్లు ఎలా ఇస్తున్నారని అధికారులను నిలదీయగా అధికారులు సమాధానం చెప్పకుండా నీళ్లు మింగారు. కాగా మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమల్ పూరి సుధాకర్ మాట్లాడుతూ.. మండలంలో ఎరువుల కొరత ఉండటం వాస్తవమని ,ఈ పరిస్థితి దేశవ్యాప్తంగా నెలకొన్నదని , దీనికి కారణం కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ సకాలంలో రైతులకు



ఎరువులు పంపిణీ చేయకపోవడంతో ఈ పరిస్థితి నెలకొన్నదని దాంతో రైతులు ఎరువుల కోసం ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆయన బిజెపి పార్టీపై నిప్పులు చెరిగారు. సోమవారం నుంచి రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులోకి ఉంటాయని, వారం రోజుల్లో ఎరువుల సమస్య లేకుండా చూస్తానని, రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ ఎరువులు అందించేల చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం తో రైతులు ఆందోళన ను విరమించారు.

## మంత్రి హరీష్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు



సంగారెడ్డి సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లారాయికోడ్ మండ లముమాజీ మంత్రి హరీష్ రావు విదేశీ పర్యటన ముగించుకుని వచ్చిన శుభ సందర్భంగా రాయికోడ్ మండల బీఆర్ఎస్ నాయకులు ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో శుక్రవారం మాజీ మంత్రి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.



ఈ సందర్భంగా మాజీ మంత్రిని శాలువా పులమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. తాజా రాజకీయ పరిణామాలకు వచ్చే స్థానిక సంస్థ ల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, కలిసి కట్టుగా విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. తనను సన్మానించిన కార్యకర్తలను అభినందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్, రాష్ట్ర



నాయకులు జైపాల్ రెడ్డి, సాయికుమార్, రాయికోడ్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చేవెళ్ల విట్టల్, ప్రధాన కార్యదర్శి శంకర్, వరం మాజీ ఉపాధ్యక్షుడు తుకరం, నాయకులు చంద్ర శేఖర్, మల్లేష్, మహబూబ్ పటేల్, రాములు, విష్ణు వర్ధన్ రెడ్డి, నిరంజన్, మాణిక్యం, రవి కుమార్, ప్రశాంత్ పాటిల్, జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రామర్ స్కూల్ లో సమాజ సేవకులపై కార్యక్రమం

కల్లూరు, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక)

కల్లూరు లోని తెలంగాణ గ్రామర్ స్కూల్ (ఇంగ్లీష్ మీడియం) లో శనివారం సమాజ సేవకులకు పై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మన సమాజంలో వివిధ రంగాలలో సేవలందిస్తున్న వ్యక్తుల ప్రాధాన్యత గురించి వివరించారు. డాక్టర్, టీచర్, పోలీస్, ఫైర్‌మాన్, రైతు, పోస్ట్‌మాన్, శుభ్రత కార్మికులు వంటి సేవకులు సమాజానికి ఎంత ముఖ్యమో విద్యార్థులు నాటకాల రూపంలో, పాటల రూపంలో ఆకర్షణీయంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా



ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సమాజ సేవకులు లేకుండా మన జీవనం సజావుగా సాగదు. అందుకే వారికి గౌరవం ఇవ్వడంతోపాటు వారి సేవలను గుర్తించాలి అన్నారు. విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా కృతజ్ఞత, గౌరవం, సహకారం వంటి విలువలను నేర్చుకున్నారు.



ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

కల్లూరు సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, కల్లూరు లోని రైతు వేదికలో సీఎం రిలీఫ్ ఫండ్ మరియు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. కల్లూరు పట్టణం మండల పరిధిలో లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ 90 చెక్కులు గాను 28,82,500 లక్షల రూపాయలు కళ్యాణ్ లక్ష్మి 22 చెక్కులు గాను లబ్ధిదారులకు 22,02,552/- రూపాయలు విలువ గల చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లబ్ధిదారులకు అందించడం జరిగింది. అనంతరం చెక్కులు పంపిణీ తెలంగాణ రాష్ట్ర ఇందిరమ్మ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు కార్యకర్తలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎమ్మార్వో పులి సాంబశివుడు, ఎంపీడీఓ చంద్రశేఖర్, మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులు రియాజుద్దీన్ ని పరామర్శించిన

– డాక్టర్ మట్టా దంపతులు.

సత్తుపల్లి సెప్టెంబర్ 13, (తెలంగాణ పత్రిక)



సత్తుపల్లి పట్టణ పరిధిలోని తుమ్మూరు రామారావు రోడ్ లో నివాసముంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు మహ్మద్ రియాజుద్దీన్ కి ఇటీవల గుండెకు స్టంట్ వెయ్యగా శనివారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారిని కలుసుకొని,వారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, సత్తుపల్లి మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్ రావు, చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, ఫయాజ్, పింగళి సామెలు, జీవన్, సత్తుపల్లి పట్టణ, మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## నిన్నరాత్రి కురిసిన భారీ వర్షం వలన కన్నాయిగూడెం, మండలంలోని భూపతిపూర్ నుండి గుర్రవుల వెళ్లే దారిలో చెరువు మత్తడి పడి రోడ్డు తెగిపోవడం జరిగింది

-రాకపోకలు ఆగిపోయాయి అని భూపతిపూర్ గ్రామస్థులు వేడుకొగా..

కన్నాయిగూడెం (తెలంగాణపత్రిక)జిల్లాబ్యూరో

వెంటనే తెలుసుకున్న మంత్రివర్యులు సీతక్క స్పందించి స్థానిక కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ ఇంచార్జ్ జాడి రాంబాబు కి సమాచారం ఇవ్వగా మండల నాయకులతో కలిసి గుంతలను ట్రాక్టర్స్, డోజర్,జేసీబీ తో మోరుమ్ పోయించారు, ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని నిన్న శుక్రవారం రాత్రి కన్నాయిగూడెం మండలంలోని వివిధ గ్రామాల్లో భారీ వర్షం పడినందువలన మండలంలోని భూపతిపూర్ గుర్రెవుల మధ్యలో భారీ వర్షం వలన చెరువు మత్తడీ పడి రోడ్డుపై బ్రిడ్జి దగ్గర మరియు ఇతర గుంతలు పడి భూపతిపూర్ గుర్రవుల రోడ్డు



రాకపోకలు ఆగిపోగా భూపతిపూర్ గ్రామస్థులు చాలా ఇబ్బంది ఉంది అని మంత్రి సీతక్క కి తెలియజేయగా సీతక్క, వెంటనే స్పందించి గ్రామస్థులకు ధైర్యం చెప్పి వెంటనే అక్కడి ప్రస్తుత కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ ఇంచార్జ్ జాడి రాంబాబు కి సమాచారం ఇవ్వగా డీసీసీ అధ్యక్షుడు పైడకుల అశోక్, ఆదేశాల మేరకు యువనేత సూర్య అన్న,సూచనల మేరకు మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి అక్కడి పనులను పరిశీలించి వెంటనే తహసీల్దార్ కార్యాలయనీకి సమాచారం ఇచ్చి మండల ఎమ్మార్వో, అర్ ఐ,ని కలిసి కావలసిన ట్రాకర్స్, డోజర్,మరియు జేసీబీ తో మోరమ్ మరియు మట్టి పోయించి గుంతలను తొలగించిన కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ ఇంచార్జ్ జాడి రాంబాబు,ఈ కార్యక్రమం ములుగు మార్కెట్ కమిటి డైరెక్టర్ చేర్ప పగిడయ్య, మాజీ ఉపసర్పంచ్ ఆలం జంపయ్య, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునార్కని సురేందర్,మాజీ సర్పంచ్ చిరంజీవి, ఎస్టీ సెల్.మండల నాయకులు బాబు, నర్సింగరావు,సురేందర్,ఆలం రాంబాబు, భూపతిపూర్ గ్రామ పెద్దలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# పటాన్చెరులో సద్దుల బతుకమ్మ - దసరా పండుగల తేదీలు ఖరారు

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక

పటాన్చెరు పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో సద్దుల బతుకమ్మ పండుగను సెప్టెంబర్ 29వ తేదీన, దసరా పండుగను అక్టోబర్ 2న నిర్వహించాలని నిర్ణయించారు. శనివారం ఉదయం పట్టణంలోని శ్రీ కోదండ సీతారామ స్వామి దేవాలయంలో జరిగిన సమావేశంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెప్టెంబర్ 29న సాయంత్రం సాకి చెరువు కట్టపై సద్దుల బతుకమ్మ



సంబరాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అక్టోబర్ 2న సాయంత్రం 5 గంటలకు జిహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ధ్వజారోహణ, అనంతరం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ వద్ద శమీ పూజ, రాత్రి 7 గంటలకు మైత్రి మైదానంలో మహిషాసుర దహనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో పండుగలను జరుపుకోవాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కోరారు. ప్రభుత్వ తరఫున అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పుర ప్రముఖులు, కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, పురోహితులు పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీలో సిసి రోడ్డు పనుల పరిశీలన



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో GHMC నిధులు రూ. 49.5 లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను శనివారం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, డీఈ కృష్ణవేణి, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



ముధోల్,13సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ ఈనాడు రిపోర్టర్ రామారావు తండ్రి ఇటీవలే మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న ముధోల్ బిఆర్ఎస్ సమన్వయ సభ్యులు, మాజీ జడ్పిచైర్మన్ లోలం శ్యాంసుందర్ శనివారం మండలంలోని విట్టోలి గ్రామంలో ఆయన నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.ఆయన మాజీ ఎంపిటిసి బండారి గంగాధర్, శంకర్ ,విజయ్, సోషల్ మీడియా కన్వీనర్ బండి ప్రశాంత్, సుధాకర్ తో పాటు పార్టీ కార్యకర్తలు తదితరులున్నారు.

## జీరో కరెంట్ బిల్లు ఆనందంలో లబ్ధిదారులు

-సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు

కల్లూరు సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక)



మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ వాసి ఉబ్బన బాబురావు కు జీరో కరెంట్ బిల్ కొట్టడంతో ఆయన సంతోషానికి అవధులు లేకుండా పోయిందని అన్నారు. దేశ చరిత్రలో గృహాలకు 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఉబ్బన బాబురావు అన్నారు. మధ్యతరగతి కుటుంబాల ప్రజల చిన్నచిన్న ఆనందాలు చంపుకొని కరెంటు బిల్లులు కడతామని తెలిపారు. సుమారు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున ఒక సంవత్సరానికి 12 వేల రూపాయలు ఉచిత కరెంట్ పంపిణీ ద్వారా తమకు మిగులుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రజల్లో ఆర్థిక పెనుబారం తప్పిందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

పెనుబల్లి, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక)



పెనుబల్లి మండల పరిధిలో గల సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు 98 లక్షల 55 వేల, కళ్యాణ లక్ష్మి 34 లక్షల సున్నా మూడు వేల తొమ్మిది వందల నలభై నాలుగు రూపాయల విలువ గల చెక్కులను శనివారం సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ అనంతరం ఎమ్మెల్యే రాగమయి తెలంగాణ రాష్ట్ర ఇందిరమ్మ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు, కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ డివిజన్ కలెక్టర్ అజయ్ యాదవ్ తాసిల్దార్, ఎంపీడీవో, ప్రభుత్వ అధికారులతో పాటు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, వైస్ చైర్మన్ కోటేశ్వరరావు నీలాద్రి చైర్మన్ చిన్న నరసింహారావు, పెనుబల్లి మండల అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి పొట్లపల్లి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, టేకులపల్లి శ్రీనివాస్ రెడ్డి, సీతారాములు, చిన్న స్వామి, చీకటి రామారావు, మాధవరెడ్డి, బుర్ర కోటేశ్వరరావు, పెనుబల్లి మండల గ్రామాల పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువ సేవ సంఘ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

సత్తుపల్లి, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక)



నేడు (ఆదివారం) మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం గ్రామంలో ఎస్ ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు భారతీయ యువ సేవ సంఘ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందనిభారతీయ యువ సేవ సంఘ్ యువ మోర్చా జాతీయ అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూభారతీయ యువ సేవ సంఘ్ అనేది కేంద్ర హోమ్, గృహ నిర్మాణ, ఎం ఎస్ ఎం ఈ శాఖలతో అనుబంధంగా పని చేస్తుందన్నారు. అదే విధంగా రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ ఎస్ ఎస్) సిద్ధాంతాలతో పని చేస్తున్న అతి పెద్ద సంస్థ అని అన్నారు.ఈ సంస్థ నుండి ముఖ్య అతిథిగా నేషనల్ ప్రెసిడెంట్ భరణి బాలకృష్ణన్ హాజరు అవుతున్నా రన్నారు. వారితో పాటుగా మరికొందరు అతిథులు హాజరు నేషనల్ జనరల్ సెక్రటరీ లిడా. అడ్వకేట్ సౌరవ్ దాస్, నేషనల్ జనరల్ సెక్రటరీ, సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ యష్ పవార్, సౌత్ ఇండియా లీగల్ అడ్వైజర్ తెలంగాణ హై కోర్ట్ అడ్వకేట్ ప్రశాంత్ గడిపే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్వీ ప్రభాకర్ తదితరులు హాజరు కానున్నా రని మద్దిశెట్టి సామెలు తెలిపారు. కావున ప్రతి ఒక ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా మిత్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మద్దిశెట్టి కోరారు.

## పటాన్‌చెరులో యువకుడు అదృశ్యం

పటాన్‌చెరు నియోజకవర్గ సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక



పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో యువకుడు అదృశ్యమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రమ్మ కాలనీకి చెందిన వీరేశ్ (22) గురువారం ఉదయం ఇంటి నుంచి "డ్యూటీకి వెళ్తున్నా" అంటూ బయలుదేరి తిరిగి రాలేదు. అదే రోజు సాయంత్రం తన అన్న విట్టల్‌కు వాట్సాప్ ద్వారా "నాకు కలలో దేవుడు ఒక స్థలాన్ని చూపించాడు, అక్కడికి వెళ్తున్నా" అని మెసేజ్ పంపినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ అయ్యిందని చెప్పారు. తమ్ముడు కనిపించకపోవడంతో విట్టల్ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు యువకుడి కోసం గాలింపు చర్యలు ప్రారంభించారు.

## డిగ్రీలో స్పాట్ అడ్మిషన్లు

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డాక్టర్ ఏపీజే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈనెల 15, 16 తేదీలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఇంటర్మీడియట్ ఒరిజినల్ పాస్ మెమో, ఒరిజినల్ టీసీ, బోనఫైడ్ సర్టిఫికేట్, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు మరియు రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తీసుకుని హాజరు కావాలని సూచించారు.

## బీహెచ్ఈఎల్ కార్మిక నాయకుడు ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక

ఇటీవల మృతి చెందిన బీహెచ్ఈఎల్ కార్మిక నాయకుడు ఎల్లయ్య నివాసానికి శనివారం మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఎల్లయ్య మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో, వారి హక్కుల సాధనలో ఎల్లయ్య ఎల్లప్పుడూ ముందుండి పోరాడిన నాయకుడని రఘునందన్ రావు గుర్తుచేశారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్ ఎంపీతో కలిసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎల్లయ్య సేవలు చిరస్మరణీయమని, ఆయన కలలు నిజం కావడానికి పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## గాయత్రి మానసిక దివ్యాంగుల కేంద్రంలో బిఆర్ఎస్ యువజన నాయకుడు పొట్ల నితీష్ జన్మదిన వేడుక - అన్నదాన కార్యక్రమం



తెలంగాణ పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13:

బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు పొట్ల నితీష్ పుట్టినరోజు సందర్భంగా శనివారం గాయత్రి మానసిక దివ్యాంగుల కేంద్రంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదానం చేసి దివ్యాంగులతో భోజనం పంచుకుంటూ వారిని సంతోషపరిచారు. నితీష్ మాట్లాడుతూ పుట్టినరోజులు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే విధంగా జరగాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. నితీష్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం స్థానికుల ప్రశంసలు అందుకుంది. పార్టీ నాయకులు ఆయన సామాజిక సేవా తపనను అభినందిస్తూ యువత సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరాటి వేణు, దుంపటి సందీప్, షారుఖ్ అర్ఫత్, మనీష్ మరియు నితీష్ మిత్రబృందం సభ్యులు పాల్గొని పుట్టినరోజు వేడుకలో భాగస్వాములయ్యారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు పొందిన మర్రి అవినాష్ పటేల్



హుజురాబాద్ సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక)

మట్టిలో మాణిక్యం. హలం పట్టిన చేతిలో, కలం పట్టి ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను అందిస్తూ కరీంనగర్ జిల్లా తెలుగు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందినశుభ సందర్భములో జమ్మికుంట మండల మున్నూరుకాపు సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. మొదటినుండి సామాజిక స్పృహ కలిగిన అవినాష్ నిరంతరం అనేక సామాజిక సేవలలో పాల్గొంటు, సాహిత్యముపై మక్కువతో రచనలు చేస్తూ 'తండ్లాట'అనే కవిత సంకలానాన్ని వేయడం జరిగిందని మున్నూరు కాపుముద్దుబిడ్డ మా అందరికి గర్వకారణమని జమ్మికుంట మండల మున్నూరు కాపు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాపు నాయకులు కడెం జనార్ధన్, ఆకుల రాజేందర్, పొనుగంటి సంపత్ కుమార్,( పి.ఎ.సి.ఎస్ చైర్మన్)ఆకుల పోచయ్య, పొనగంటి రవికుమార్ (పీజే ఆర్),ఊడుగుల మహేందర్, పొనగంటి సందీప్, సిరియాల విజయ్,పొనగంటి ప్రశాంత్,ఆకుల రాము,ఆకుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

గంగాధర, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక)

గంగాధర మండల కేంద్రానికి చెందిన యువకుడు అనుమానాస్పద రీతిలో మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఈ సంఘటనతో కుటుంబ సభ్యులు, స్థానికులు కలవరానికి గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంమండల కేంద్రానికి చెందిన తాళ్ల కార్తీక్ (19) కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. తరచూ మద్యపానం చేసి కుటుంబ సభ్యులతో వాగ్వివాదాలు, గొడవలు చేసేవాడు. గతంలో కూడా ఒకసారి డిష్ వైర్‌తో ఆత్మహత్యాయత్నం చేసినప్పటికీ కుటుంబ సభ్యులు వెంటనే గమనించి ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. శుక్రవారం కార్తీక్ పుట్టినరోజు కావడంతో కుటుంబ సభ్యులతో కలిసి వేడుక జరుపుకున్నాడు.



అనంతరం అతిగా మద్యం సేవించి మళ్లీ కుటుంబ సభ్యులతో గొడవపడ్డాడు. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. రాత్రి కుటుంబ సభ్యులంతా పడుకొని, శనివారం ఉదయం లేచి చూసినప్పుడు కార్తీక్ ఇంట్లోని గదిలో మృతిచెందినట్లు గుర్తించారు. వెంటనే కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న గంగాధర పోలీసులు అక్కడకు చేరుకొని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు. దర్యాప్తులో భాగంగా చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, గంగాధర పోలీసులు, కరీంనగర్ ప్రభుత్వాసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్ రావు, వైద్య బృందం సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

# అడవి పందుల దాడిలో గాయపడ్డ బాలుడికి పరిహారం అందజేత

**- అటవీ శాఖ నుంచి మంజూరైన రూ 1,75,000 చెక్కుని బాలుడికి అందజేసిన అధికారులు**

నిర్మల్ జిల్లా లోకేశ్వరం సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):

అడవి పందుల దాడిలో తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డ బాలుడికి అటవీ శాఖ నుంచి మంజూరైన 175000 రూపాయల చెక్కును శనివారం అటవీ శాఖ అధికారులు బాధితునికి అందజేశారు. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం తల్వేద గ్రామానికి చెందిన కొండపల్లి సాయిలు ఈ సంవత్సరం జనవరి మాసంలో లోకేశ్వరం మండలంలోని ఎడ్దూర్ పోట్పల్లి గ్రామ శివారులో



గొర్లు మేపుతుండగా ఆకస్మికంగా అడవి పందులు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడడం జరిగింది. చికిత్స అనంతరం సదరు బాధితుడు అటవీ శాఖ అధికారులకు దరఖాస్తు చేసుకోగా స్పందించిన అధికారులు విచారణ జరిపి పై అధికారులకు నివేదిక పంపడంతో ప్రభుత్వం నుంచి మంజూరైన రూపాయలు 1,75,327 విలువైన చెక్కును అధికారులు నిర్మల్ లోని అటవీశాఖ కార్యాలయంలో బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి మరియు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వరం మాజీ ఎంపీపీ లలిత భోజన్న, రాజురా మాజీ ఎంపిటిసి పోతన్న, మన్మద్ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, అటవీ శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# కేబుల్ ఆపరేటర్ల సమస్యలపై ధర్నాకు మద్దతు

**- బీజేపీ నేతలపై హౌస్ అరెస్ట్**

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక

రామచంద్రపురంలో ఉమ్మడి మెదక్-నిజాంబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ అంజి రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డిలను పోలీసులు ఈ రోజు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. ఇందిరా పార్క్ వద్ద కేబుల్ ఆపరేటర్లు సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ధర్నాకు బీజేపీ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ - రేవంత్ రెడ్డి ప్రభుత్వ



అనాలోచిత నిర్ణయాల వల్ల తెలంగాణలో చిన్న స్థాయి కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వారిని ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, అయితే ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో వ్యవహరిస్తోందని విమర్శించారు. తమపై జరిగిన అక్రమ హౌస్ అరెస్ట్‌లను తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. బీజేపీ నేతలు "గత బీఆర్ఎస్ ప్రభుత్వంలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటోంది" అని వ్యాఖ్యానించారు.

# గ్రామానికి మిషన్ భగీరథ తాగునీరు మూడు రోజులుగా బంద్

**-పంచాయతీ బోరు మోటర్లు కాలిపోవడంతో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన సరిపోవడం లేదని**

**-పంచాయతీలకు ఎన్నికలు జరగకపోవడంతో స్థానిక సమస్యలు పట్టించుకునే వారే లేరని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు**

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,13(తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కుకునూర్ గ్రామంలో తాగునీరు సమస్య నెలకొంది. గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా వస్తున్న తాగునీరు మూడు రోజులుగా



బంద్ కావడంతో నీటి ఎద్దడి నెలకొన్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో పంచాయతీ బోరు బావులు ఉన్నప్పటికీ మోటర్లు కాలిపోవడంతో నడవడం లేదని. దీంతో ట్యాంకర్ల ద్వారా నీళ్లను సరఫరా చేస్తున్నారని. అయితే పెద్ద గ్రామం కావడంతో నీరు సరిపోవడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. పంచాయతీ అధికారులను ప్రశ్నిస్తే నీటి సమస్యను తీర్చడం లేదని,గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగకపోవడంతోనే స్థానికంగా సమస్యలను పట్టించుకునే వారే లేకుండా పోయారని ప్రభుత్వం పై ప్రజలు, మహిళలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నీటి సమస్యలను తీర్చాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు.

# రైతాంగ సాయుధ పోరాటంలో షేక్ బందగి పాత్ర కీలకం

**-జనగామ మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి**

దేవరుప్పుల, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో షేక్ బందగి పాత్ర కీలకమని జనగామ మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి అన్నారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని కామారెడ్డి గూడెం బస్సు స్టేజి వద్ద ఉన్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు షేక్ బందగి స్మారక స్థూపానికి పూలమాలవేసి ఆయన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజారెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, బానిస బంధాల విముక్తి కోసం నాడు షేక్ బందగి కీలక భూమిక పోషించాడు అన్నారు. విస్నూర్ దేశ





ముఖ్ రాపాక రామచంద్రారెడ్డిని ఎదిరించినందుకు బందగి కాలినడకన నల్గొండ కోర్టుకు వెళుతుండగా తన అనుచరులతో దారి కాసి చంపారన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, రాష్ట్ర సమితి సభ్యులు పాతూరి సుగుణమ్మ, మండల ఇంచార్జ్ చొప్పరి సోమయ్య, బిల్లా తిరుపతి రెడ్డి, బెజిగం ఎల్లయ్య, ఏఐటీయూసీ సభ్యులు యాకుబ్, శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్ మోత్కుపల్లి సుజీత్, ఏఐవైఎఫ్ మండల ప్రతినిధి మామిడాల ప్రశాంత్, జిల్లా సమితి సభ్యులు కావటి యాదగిరి, జిల్లా సమితి సభ్యులు రావుల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ ను సన్మానించిన ఫోర్త్ క్లాస్ ఉద్యోగులు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 13

జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా రాజగౌడ్ బాధ్యతలు స్వీకరించారు. జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రాజగౌడ్ ఛాంబర్ కు వెళ్లి పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యూ. నారాయణ, నజీమోద్దిన్,చాంద్ పాషా, శంకర్, రత్నం, సుజనా, సతీష్, శ్రీనివాస్, మోహన్, భాగ్య, రాజు, శేఖర్ రెడ్డి, శేఖర్ తదితరులున్నారు.



# పిప్పడ్ పల్లి గ్రామానికి చెందిన జానోలా అనిల్ కు అరుదైన గౌరవం

సంగారెడ్డి సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

"జీవితం ఒక సాహస ప్రయాణం. ఎదురుకొనే ప్రతి అడ్డంకిని అవకాశంగా మార్చుకుంటే, విజయాన్ని సులభంగా అందుకోవచ్చు. మన శక్తిని, ధైర్యాన్ని గుర్తించండిబీ మీరు సాధించలేనిదేమీ లేదు." సరిగ్గా ఈ సూక్తి నీ అనుసరించి సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మారుమూల ప్రాంతమైన పిపడ్ పల్లి జానోళ్ల అనిల్ కుమార్ ఒక నిరుపేద కుటుంబం లో పుట్టి తన జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొంటూ ఎక్కడో మారుమూల గ్రామం అయిన ఆర్థికంగా వెనుకబడిన దళిత కుటుంబం నుండి హైదరాబాద్ కి వచ్చి అష్ట కష్టాలు పడి పట్టువధులని విక్రమార్కునిలా ఉస్మానియా యూనివర్సిటీ లో M.Sc,B.ed ,పట్టా పుచ్చుకొని, ఉస్మానియా విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్



ప్రొ. గుండా ప్రభాకర్ ఆధ్వర్యంలో NMDC ప్రాజెక్ట్"పూర్తి చేసుకొని ,ప్రైవేట్ రంగం లో ఉద్యోగం చేసుకుంటూ తనకు తన జాతి మీద ఉన్న అంకితభావం మరియు బాబాసాహెబ్ డా B R అంబేద్కర్ గారి అడుగుజాడల్లో నడవాలి అనే బలమైన దృక్పథం తో తనకున్న కొద్ది సమయాన్ని జాతి అభివృద్ధి కోసం వేచిస్తూ ఈ రోజు MICCI (మాదిగ ఇంటిగ్రేటెడ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) GHMC ఆర్గనైజేషన్ కీ అధ్యక్షులుగా




ఎన్నికయ్యారు తన జాతి పారిశ్రామికంగా ఎదగాలి ఎంతో మందికి జీవనోపాధి కల్పించాలి అనే అంశం మీద సుదీర్ఘంగా పని చేయుటకు సిద్ధపడ్డారు. తన మీద ఎంతో నమ్మకం తో MICCI రాష్ట్ర కమిటీ తనకి అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తాను అని తెలిపారు. ఈ బాధ్యతలను తనకు ఇచ్చిన MICCI రాష్ట్ర కమిటీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# లబ్ధి దారులకు చెక్కులు అందించిన ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్

తల్లాడ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13

సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ మండలంలోని పోలీస్ స్టేషన్ పక్కన గల రైతు వేదిక ప్రాంగణంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ చేతులమీదుగా కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్,2,402,784 రూపాయల చెక్కులను మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను73500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదల తరఫున ఏకపక్షపాతి గాను రైతన్నల విషయంలో ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ తెలంగాణ రాష్ట్రంలో



వివాహమైన ప్రతి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందిస్తూ ఆరోగ్యం బాగోక సీఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎం రిఫండ్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని రాబోయే కొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులని ఎక్కువ మెజారిటీతో గెలిపించుకోవాలని ఎమ్మెల్యే రాగమయి దయానంద్ విజయకుమార్ మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఈ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలందరికీ మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలందరికీ వివరించిన సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాతమట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ మాట్లాడారు ఈ కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులు మరియు సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల వారందరూ యూత్ కాంగ్రెస్ నాయకులు, తల్లాడ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్స్, మహిళలు పాల్గొనడం జరిగింది.

# రౌడీషీటర్ బండి శ్రీకాంత్ పై పీడి యాక్ట్ అమలు

-శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై పీడి యాక్ట్ అమలు చేస్తాం.

-జిల్లా ఎస్పి అశోక్ కుమార్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 13

జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కు చెందిన బండిఏతరాల శ్రీకాంత్ అనే వ్యక్తి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తరచు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, సామాన్య ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ ఉంటే గతంలో శ్రీకాంత్ పై రౌడి షీట్ ఓపెన్ చేసి పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించిన శ్రీకాంత్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో శాంతి భద్రతలకు తరుచూ విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నందున పీడి ఆక్ట్ నమోదు చేసి ఉత్తర్వుల కాపీని నిందితునికి కరీంనగర్ జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. తెలంగాణా నియంత్రణ చట్టం ప్రకారం నేరాలకు పాల్పడే వారిని నేరస్తుని గా నిర్ధారించి, ఇతని బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పి.డి.యాక్ట్ పెట్టడం జరిగిందని తెలిపారు.నిందితుని పై గతంలో హత్య ,పలు హత్యయత్నం దొంగతనాలు బెదిరింపులకు పాల్పడిన 20 కేసులు నమోదు కావడం జరిగిందన్నారు.ఈ సందర్భం గా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ సామాన్య ప్రజల భద్రత కోసం నేరప్రవర్తన కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పై పీడీ యాక్ట్ తో పాటు అవసరమైతే నగర బహిష్కరణ కూడా అమలు చేస్తామని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీషీటర్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, పునరావృత నేరాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కృషి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ పీడీ యాక్ట్ ను అమలు చేయడంలో కీలక పాత్ర పోషించిన డిఎస్పి రఘు చంధర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

-డివిజన్ మండల అధ్యక్షుల ఆధ్వర్యంలో

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13.

నిజామాబాద్ జిల్లా రాజీవ్ గాంధీ ఆడిటోరియం న్యూ అంబేద్కర్ భవన్ కార్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత బంగారు సాయిలుకు బాన్సువాడ డివిజన్ కోటగిరి ఉమ్మడి మండలాల అధ్యక్షుల ఆధ్వర్యంలో బంగారు సాయిలు దంపతులకు ఘనంగా సన్మానించారు. ఈ అభినందన సభ సందర్భంగా డివిజన్ మండల అధ్యక్షులు మిర్జాపూర్ సాయన్న దండు భూమేష్ మాట్లాడుతూ.....డాక్టర్ బి. ఆర్. ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత బంగారు సాయిలు విద్యార్థి దశ నుండి పోరాట యోధుడిగా గరుడుగట్టిన అంబేద్కర్ వాదిగా సమాజంలో కొనసాగుతున్న వివక్షాలపై పోరాటాలు చేస్తూ సమాజంలో అణగారిన పీడిత తాడిత ప్రజల పక్షపాతి అయిన అంబేద్కర్ వాదాన్ని తన నగరాలలో ఉమ్మడి జిల్లాలలో డివిజన్లో



మండలాలలో ప్రచారం చేస్తూ దళిత వర్గాల అభివృద్ధికి పాటుపడిన మహా గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు దళితులు బహుజనులు మైనార్టీ పేద బడుగు బలహీన వర్గాల వారికి, వివక్షకు గురైన కుటుంబాలకు ఆయనను దేవుడు లాగా భావించేవారని అన్నారు. అతను అందరికీ ఆదర్శవంతుడిగా ఉంటూ పేరుగాంచిన గొప్ప వ్యక్తి బంగారు సాయిలు అని కొనియాడారు. నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాలో ఆయన సేవలను గుర్తించి యూనివర్సిటీ ఆఫ్ టోలోసా మేక్సిక వారి ఆధ్వర్యంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డును అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాన్స్ వాడ డివిజన్ మాల సంఘం అధ్యక్షులు మీర్జాపూర్ చిన్న సాయన్న కోటగిరి మండల అధ్యక్షులు




దండు భూమేష్, డివిజన్ ఉపాధ్యక్షులు బ్యాగరి రాములు ప్రధాన కార్యదర్శి పుప్పల సైదయ్య కోటగిరి మండల ఉపాధ్యక్షులు పాల గంగారం గంగాధర్ కొత్తపల్లి అంబేద్కర్ కమిటీ సంఘం మాజీ నాయకులు పుప్పల రవికుమార్ సాయి సతీష్ రేణి సాయిలు, ఉమ్మడి మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం జె పి పాఠశాలలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు

-పాఠశాలలో నృత్యాలతో అలరించిన విద్యార్థులు

ఆత్మకూర్ సెప్టెంబర్ 13, (తెలంగాణ పత్రిక):

హిందీ దివస్ వేడుకలను పురస్కరించుకొని శనివారం మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో హిందీ దివస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయురాలు అత్వర్ ఫాతిమాను శాలువాతో సత్కరించారు.ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ హిందీ భాష మన రాజ్య భాష,మన దేశం లో అత్యధిక ప్రజలు హిందీ భాషలో మాట్లాడుతారని హిందీ




హమారీ శాన్ హై,భారత్ కి పహచన్ హై అని కొనియాడారు.అదేవిధంగా హిందీ ఉపాధ్యాయురాలు అయిన అత్వర్ ఫాతిమా మాట్లాడుతూ హిందీ ఏకత మే జోడ్ నే వాలి కడి హై, హిందీ ప్యారి భాషా హై,హిందీ కో అప్నయింగే సంస్కృతి కో బచయింగే. హిందీ భాష అందరినీ కలుపుతుంది,మన సంస్కృతిని కాపాడుతుంది.ప్రపంచంలో మాట్లాడే ప్రముఖ భాషలలో హిందీ కూడా ఒకటి అని హిందీ భాషను కొనియాడారు. అలాగే విద్యార్థులు హిందీలో పాటలు పాడి నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ బోధన్

-సెలవు దినాల్లో క్లాసులు నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలలు




తెలంగాణ పత్రిక బోధన్. సెప్టెంబర్ 13

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ప్రభుత్వం సెలవు ప్రకటించిన ప్రభుత్వా నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నడుపుతున్న వంశి హై స్కూల్ మరియు లయోలా హై స్కూల్ యజమాన్యాలు నిబంధనలు పాటించకుండా వారిష్టానుసారంగా పాఠశాలలు నడుపుతున్నారు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బోధన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రెసిడెంట్ అంకిత్ అభినవ్ వెంటనే పాఠశాల కి వెళ్లి ప్రభుత్వం రెండవ శనివారం అని ప్రకటించిన ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలు నడపడం ఏంటని అడుగుతుండగా యజమాన్యం స్పందించకపోవడం ఎటువంటి సమాధానం లేదు ఇటువంటి పాఠశాలలపై వెంటనే ఎంఈఓ మరియు డీఈఓ తక్షణమే చర్య తీసుకోవాలని ఏ వి బి పి నాయకులు కోరారు.

## శిధిలావస్థ ఇళ్లలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలి

బిక్నూర్, సెప్టెంబర్ 13 ( తెలంగాణ పత్రిక )



బిక్కనూర్ మండల పరిధిలోని శిథిలావస్థలో ఉన్నటువంటి ఇళ్లలో నివసించే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికంగా కురిసే వర్షాల వలన వారికి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వారికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించి సురక్షిత ప్రాంతాలకు పంపించాలని టిఆర్ఎస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దేవర లక్ష్మి అధికారులకు పత్రికాముఖంగా విన్నవించడం జరిగింది. భారీ వర్షాల కారణంగా రెండు రోజుల క్రితం శిథిలావస్థలో ఉన్నటువంటి గోడ కూలి ఒక వ్యక్తి మృతి చెందడం జరిగిందని మళ్లీ అలాంటి స్థితి కలగకుండా చూడాలని తెలియజేశారు.

## కోరుట్ల సిఐ,ఎస్ఐ లకు ఘన సన్మానం



కోరుట్ల మండలం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 13

జగిత్యాల జిల్లా కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబు కోరుట్ల ఎస్ఐ చిరంజీవి రెండవ ఎస్ఐ రామచంద్రం గౌడ్ లకు సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు పట్టణంతోపాటు కోరుట్ల మండలం కోరుట్ల సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంలో పోలీస్ అధికారుల పాత్ర అభినందనీయమన్నారు. అదేవిధంగా వినాయక నిమజ్జన మహోత్సవ కార్యక్రమాలు కూడా భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకునేందుకు అనేక సలహాలు సూచనలు ఇచ్చి ఎన్నడు లేని విధంగా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన మహోత్సవం నిర్వహించుకునేలా చేశారన్నారు.మూడు రోజులపాటు జరిగిన నిమజ్జనం వేడుకల్లో నిద్ర ఆహారాలు లేకుండా విధులు నిర్వహించినందుకు గాను ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు.పోలీస్ అధికారులకు సహకరించిన గణేష్ ఉత్సవ కమిటీ మంటపాల నిర్వహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బద్ది మురళి అంబేద్కర్ సంఘ నాయకులు గురు మంతుల సత్తయ్య, బలిజ సంతోష్ కుమార్, సామల వేణుగోపాల్, కండ్లే మైఖేల్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు



కామారెడ్డి సెప్టెంబర్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని శ్రీ, వెంకటేశ్వర ఆలయంలో ఆదివారం జరిగే శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ శనివారం కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని కామారెడ్డి లోని ఆయన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులు కలిశారు ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయనకు షాలువా కప్పి సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో ఆలయ కమిటీ నిర్వాహకులు అబ్బయ్య. స్వామి. కానుగంటి రాజు. సిద్ధ రాములు. బిజెపి నాయకుడు చింతల రాజేష్. రవీందర్ రెడ్డి తో పాటు పలువురు ఉన్నారు. రేపు మధ్యాహ్నం ఒంటిగంటకు ఎమ్మెల్యే రానున్నట్లు నిర్వాహకుడు అబ్బయ్య తెలిపారు.

# జాతీయ సాహిత్య పురస్కారానికి ఎంపికయిన దేవులపల్లి రమేశ్





నంగునూరు, సెప్టెంబర్ 13(తెలంగాణ పత్రిక):

మహాత్మా జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో తెలుగు అతిధి ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి రమేశ్ శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ స్థాయిలో అందించే సాహితీ కిరీటి పుష్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు పురస్కారానికి రమేశ్ ను ఎంపిక చేసినట్లు శ్రీ శ్రీ కళావేదిక మేనేజింగ్ డైరెక్టర్, కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ యువజన విభాగం అధ్యక్షుడు గరిమెళ్ళ రాజేంద్ర ప్రసాద్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీ భూషణం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 ఆదివారం హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో జరిగే సాహితీ పట్టాభిషేక మహెూత్సవంలో పురస్కారం ప్రదానం చేయునట్లు దేవులపల్లి రమేశ్ తెలుగు సాహిత్యానికి కృషి చేస్తున్నందుకు ఈ పురస్కారం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ నెల 28 ఆదివారం హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో జరిగే సాహితీ పట్టాభిషేక మహెూత్సవంలో పురస్కారం ప్రదానం చేయునున్నట్లు వివరించారు. ప్రపంచంలో నే అతి పెద్ద సాహిత్య సంస్థ, ఐఎస్ఓ గుర్తింపు పొందిన సాహిత్య సంస్థ తన సాహిత్య సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో తనను సాహితీ కిరీటీ పురస్కారానికి ఎంపిక చేయడం సంతోషంగా ఉందని కవి, రచయిత దేవులపల్లి రమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా రచయిత రమేశ్ ను పలువురు సాహితీ వేత్తలు అభినందించారు.

# పిల్లుట్లలో సినిమా షూటింగ్ సందడి

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 13



మండలంలోని పిల్లుట్ల గ్రామంలో శనివారం సినిమా షూటింగ్ సందడి నెలకొంది.హీరో శరత్ కుమార్ కూతురు వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో అరుణ్ ఆదిత్య హీరోగా ఆర్ కే ఫిలీం ప్యాక్టరీ ప్రొడక్షన్ నెంబర్ 1 నిర్మాణ సారద్యంలో కెవిన్ దర్శకుడుగా, నిర్మాతగా రమ్య కిల్లారి ఆధ్వర్యంలో తెరకేక్కిస్తున్న "జంగా" చిత్రానికి సంబందించిన కొన్ని సన్నివేశాలను పిల్లుట్లలో చిత్రికరించడం జరిగింది. హీరోయిన్ వరలక్ష్మి శరత్ కుమార్ పోలీస్ కమిషనర్ పాత్రలో క్యారెక్టర్ ఆర్థిస్టులు మధునందన్ సీఐగా, ఎస్ఐగా ఘగన్ విహారి, రచ్చ రవి ప్రధాన పాత్రలో ఒక మర్డర్ కేసు విచారణ సన్నివేశాలను గ్రామ రిటైర్డ్ వీఆర్ఓ దివంగత మహేందర్ రెడ్డి, మాజీ నీటి సంఘం చైర్మన్ దర్గాకాడి బండారి పోచయ్య ఇంటిలో చిత్రికరించారు.పిల్లుట్లలో సినిమా షూటింగ్ లో హీరోయిన్ వరలక్ష్మి శరత్ కుమార్ సందడి చేశారు.సినీ నటినటులను చూడడానికి జనం భారీగా తరలివచ్చారు. సినిమా షూటింగ్ లో నటులు పల్లవి, శ్రీకాంత్, శ్రీహరితో పాటు చిత్ర యూనిట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణం పై సమీక్ష

– బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్,



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13,

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హాఫీజ్ పేట్ డివిజన్ మాదినగూడ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నటువంటి ఇబ్బందులు మరియు నూతన భవన నిర్మాణ పనుల గురించి విర్తుస ప్రతినిధులు,జిహెచ్ఎంసి అధికారులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులతో కలసి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ సమీక్షించడం జరిగింది.ఇందులో భాగంగా తీసుకున్న నిర్ణయాలు 1. భవన నిర్మాణం భవిష్యత్ తరాలకు అనుగుణంగా మరియు అత్యాధునిక నిర్మాణం చేపట్టడం. 2. పాఠశాల లోపల అన్ని వసతులు మరియు కంప్యూటర్ ల్యాబ్స్ నిర్మాణం చేయడం 3. పాఠశాలని 10వ తరగతి వరకు అప్గ్రేడ్ చేసే విధంగా కృషి చేయడం. 4. వరద నీళ్లు స్కూల్ లోపలకి రాకుండా నివారించే విధానం వీటిపై నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల సహాయ సహకారాలను తీసుకొని త్వరలో స్కూల్ నిర్మాణ పనులను ప్రారంభించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం జరిగింది అన్ని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విర్తుస కంపెనీ ప్రతినిధులు పూజ , తదితరులు పాల్గొన్నారు,

# నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్ రెడ్డి

- తప్పును సరి దిద్దుకోకుండా అప్పీలుకు వెళ్లడమా
- గ్రూప్-1 అవకతవకలపై హరీశ్ రావు ఫైర్
- సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని డిమాండ్
- మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):





నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్ రెడ్డి గ్రూప్ వన్ తప్పును సరి దిద్దుకోకుండా ప్రభుత్వం మరోసారి అప్పీల్ కి వెళ్లాలని భావించడం సిగ్గు చేటని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేటలోని విపంచి కళా నిలయంలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీశ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్-1 అవకతవకలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "మంత్రులు, అధికారులు లక్షల రూపాయల లంచం అడుగుతున్నారని నిరుద్యోగులు చెబుతున్నారని ఆరోపించారు. నిరుద్యోగులను మోసం చేయడం దారుణం అన్నారు. ఈ అంశంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ఈ ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షల నిర్వహణపై హైకోర్టు ప్రభుత్వాన్ని తీవ్రంగా తప్పు పట్టిందని చెప్పారు. నిజంగా తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నారు? అని ప్రశ్నించారు. వెంటనే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. తప్పును సరిదిద్దకుండా మరోసారి అప్పీల్‌కి వెళ్లాలని నిర్ణయించడం మూర?త్వమన్నారు.

**రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీపై ఆగ్రహం**

రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, "రాహుల్ గాంధీని అశోక్ నగర్‌లో కూర్చోబెట్టి యువతకి హామీ ఇచ్చారు. ఇప్పుడు రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్నాయి. ఆ రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ? కేసీఆర్ ప్రభుత్వమే నోటిఫికేషన్ విడుదల చేసింది, పరీక్ష నిర్వహించింది. రేవంత్ రెడ్డి చేసిందల్లా కేవలం నియామక పత్రాలు ఇవ్వడమే" అని వ్యాఖ్యానించారు.

**జాబ్ క్యాలెండర్ కాదు, జాబ్‌లెస్ క్యాలెండర్**

ఉద్యోగాల నియామకాలపై అసెంబ్లీలో ప్రశ్నిస్తే సమాధానం ఇవ్వకుండా జాబ్ క్యాలెండర్' పేరిట తప్పించుకున్నారని ఆరోపించారు. అది జాబ్ క్యాలెండర్ కాదు, జాబ్ లెస్ క్యాలెండర్," అంటూ ఎద్దేవా చేశారు. ప్రియాంక గాంధీ హుస్నాబాద్ సభలో నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని "ఏమైంది ఆ భృతి?" అని ప్రశ్నించారు.

**ఉద్యోగం మానవ లక్షణం**

ఉద్యోగం మానవ లక్షణమని, ఇందు కోసం నిరుద్యోగులు మొదటి అడుగు వేయాలని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు యువకులకు సూచించారు. సిద్దిపేట మెగా జాబ్ మేళాలో శనివారం హరీశ్ రావు యువతను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా మాట్లాడారు. యువకులు ఉన్నత ఉద్యోగం కోసం ప్రయత్నం చేయడంలో తప్పు లేదని, ప్రయత్నం ప్రారంభం కావాలంటే ఏదైనా ఉద్యోగం చేసి అనుభవం సంపాదించాలని చెప్పారు. చిన్న ఉద్యోగాన్ని తక్కువగా చూడవద్దని, ఆ ఉద్యోగమే జీవితంలో గొప్ప మార్గదర్శకంగా మారుతుందని అన్నారు.

**ఆలోచనలను విశ్వవ్యాప్తం చేయండి**

మహిళలు పురుషులను దాటి అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని చెప్పారు. యువత ఆలోచనలు సిద్ధిపేట పరిధిని దాటేలా ఉండాలని తెలిపారు. హైదరాబాద్, ముంబై, ఢిల్లీ గాకుండా ప్రపంచం దాకా తమ ఆలోచనలను విస్తరించాలని సూచించారు.లండన్‌లోని తెలంగాణ బిడ్డలను కలిసి సిద్ధిపేట ఐటీ టవర్‌లో కంపెనీలు పెట్టాలని కోరానని తెలిపారు. త్వరలో మరిన్ని అవకాశాలు రాబోతున్నాయని చెప్పారు.

**సిద్ధిపేటకు అన్యాయం జరుగుతుంది...**

కాంగ్రెస్ పాలనలో సిద్ధిపేటకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. వెటర్నరీ కాలేజీని సిద్ధిపేటకు కాకుండా కొడంగల్‌కు తరలించడాన్ని హరీశ్ రావు తీవ్రంగా తప్పుబట్టారు. "వెయ్యి పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులు 90శాతం పూర్తయ్యాయి. ఆ చివరి పనులు చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ప్రజల భవిష్యత్తు కోసం పోరాటం ఆగదు రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయని, ప్రజల భవిష్యత్తే తమకు ముఖ్యమని పేర్కొన్నారు. ప్రజలు, నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకూ అసెంబ్లీలో ప్రశ్నిస్తామని, పోరాటం చేస్తామని చెప్పారు. నిరుద్యోగులకు ఉద్యోగ మేళాలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల ద్వారా ఉపాధి అవకాశాలను పెంచేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్ధిపేట జాబ్ మేళాలో సుమారు 30 కంపెనీలు పాల్గొని ఉద్యోగ అవకాశాలు ఇచ్చాయని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తొలి అడుగు వేయాలని హరీశ్ రావు పిలుపునిచ్చారు.

# చామనపల్లిలో చొక్కారావు విగ్రహ ఏర్పాటుకు కృషి

-సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13:





భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే చామనపల్లి చొక్కారావు విగ్రహాన్ని ఆయన స్వగ్రామంలో ఏర్పాటు చేయుటకు సిపిఐ జిల్లా సమితి వైపున కృషి చేస్తామని,నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన చొక్కా రావు ఆశయాలను,లక్ష్యాలను నెరవేర్చడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా శనివారం కరీంనగర్ రూరల్ మండలం పరిధిలోని చామనపల్లి గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సిపిఐ జెండాను ఆవిష్కరించి చొక్కా రావు చిత్రపటానికి పంజాల శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు బుర్ర రాజమల్లు ని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15న వచ్చింది కానీ తెలంగాణ ప్రాంతానికి హైదారాబాద్ స్టేట్ కు రాలేదని, నిజాం నవాబుల పరిపాలనలో హైదారాబాద్ స్టేట్ ఉండేదని, ఈ ప్రాంతంలో నిజాం నవాబులు,రజాకారులు, దేశ్ ముఖ్ల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోయి వెట్టిచాకిరి, బానిసత్వంలో మగ్గుతున్న ప్రజల మానప్రాణాలను రక్షించేందుకు ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ,కార్మిక సంఘాల అగ్ర నాయకులైన రావి నారాయణరెడ్డి బద్దం ఎల్లారెడ్డి, మక్దుం మొహియుద్దీన్ లు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చారని ఆ పిలుపునందుకున్న చొక్కారావు లాంటి ఎంతోమంది నాయకులు సాయిధ పోరాటంలో పాల్గొని ప్రజలకు మహిళలకు అండగా ఉన్నారని,వారి పోరాటం మూలంగానే 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ స్టేట్ భారతదేశంలో విలీనమై ఈ ప్రాంతానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. చొక్కారావు గతంలో నుస్తులాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులుగా ఎన్నికై అట్టడుగు వర్గాలకు,బలహీన పేద వర్గాల సంక్షేమం కోసం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, పేద ప్రజల కోసమే తన జీవితాన్ని త్యాగంచేసిన గొప్ప వ్యక్తి అని అలాంటి మహనీయుని విగ్రహాన్ని చామనపల్లి గ్రామంలో ఏర్పాటు చేయడానికి సిపిఐ అన్ని విధాలుగా సహాయ,సహకారాలు అందిస్తుందని శ్రీనివాస్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, గ్రామ శాఖ కార్యదర్శి మెరుగు కొమురయ్య,మాజీ సర్పంచ్ బొగొండ అయిలయ్య,నాయకులు తదితరులు ఉన్నారు.

# టెర్రరిస్టు యాక్టివిటీతో ప్రజల్లో భయాందోళనలు

-కాంగ్రెస్ సర్కార్ లా అండ్ ఆర్డర్ సరిగ్గా లేకనే..

-నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు

నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 13, (తెలంగాణ పత్రిక)



నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. టెర్రరిస్టుల కార్యకలాపాలతో ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయని నిజామాబాద్ లో వ్యాఖ్యానించారు.. కాంగ్రెస్ సర్కార్ లా అండ్ ఆర్డర్ సరిగ్గా లేకనే.. ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయం కోసం పోలీసులపై ఒత్తిడి తెస్తోందన్నారు. దీనివల్ల సమాజానికి ఒక ముప్పులా మారుతుందని చెప్పుకొచ్చారు.. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో ఎంపీ ధర్మపురి అరవింద్ భేటీ అయ్యారు.. అనంతరం అరవింద్ మీడియాతో మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ ఒకే మాదిరిగా ప్రవర్తిస్తున్నాయని విమర్శించారు.. ఇటీవల బోధన్ లో ఎన్ఐఏ ఓ యువకుడిని అరెస్టు చేయడంతో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.. ఇలాంటి ఘటనలు సమాజాన్ని భయాందోళనలు కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఒత్తిడితో లా అండ్ ఆర్డర్ దెబ్బతింటుందని ఆరోపించారు. హిందువులన్నా, హిందూ పండుగలు అన్నా చులకన భావంతో చూస్తున్నారని ఆరోపించారు.. హిందువులంటేనే నిబంధనలు గుర్తుకొస్తున్నాయని విమర్శించారు.. ఇటీవల నవీపేటలో ఓ రాజస్థానీ యువకుడు గణపతిపై కాషాయ జెండా ఎగురవేస్తే, ఫొటోలో అది కాస్త మసీదుపై పెట్టినట్లు వచ్చిందన్నారు. దీంతో అక్కడి ముస్లింలు బైక్ ర్యాలీలతో విధ్వంసం సృష్టించారని పేర్కొన్నారు. వారిపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ యువకుడిని రాజస్థాన్ పంపాలంటూ ఒత్తిడి తెస్తున్నారని, దేశంలోకి టర్కీ బంగ్లాదేశ్ మయన్మార్ల నుంచి ఎందరో అక్రమంగా ప్రవేశించారన్నారు. వారిని కూడా పంపించేద్దామా అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ఏ మతం వారు తప్పు చేసినా.. వారిని అరెస్టు చేయడం సమంజసమే కానీ.. మతాన్ని లాగడం సరికాదని అభిప్రాయపడ్డారు...

# యాసంగి పంటకు శాశ్వత కాలువల నిర్మాణం చేపట్టాలి

**- చంద్లాపూర్ లిఫ్ట్ పనులు ప్రారంభించాలి**
**- ఇర్కోడ్ లిఫ్ట్ పనులు వేగవంతం చేయాలి**
**- ఘనపురం పంప్ హౌస్ ప్రారంభాని కి సిద్ధం చేయాలి**
**- గోపులాపూర్, కస్తూరిపల్లి చెక్ డ్యామ్ పనులు ప్రారంభించాలి**
**- సిద్ధిపేట నియోజకవర్గ సాగు నీటి అధికారులతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు సమీక్షా**



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 13 (తెలంగాణ పత్రిక):

సిద్దిపేట నియోజకవర్గంలో గత యాసంగి వానాకాలంలో తలెత్తిన సమస్యలు వచ్చే , యాసంగి, వానాకాలం పంటలకు తలెత్తకుండా వచ్చే యాసంగి పంటకు శాశ్వత కాలువల నిర్మాణం చేపట్టాలని మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో నీటిపారుదల శాఖ అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ గత యాసంగి పంటకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తాయని చెప్పారు. అధికారుల సమన్వయంతో వ్యవహరించి తాత్కాలిక కాలువ ఏర్పాటు చేయడం వల్ల కొంత వరకు ఇబ్బందులు తొలగాయని తెలిపారు. వచ్చే యాసంగి పంట నాటికి శాశ్వత కాలువ ఏర్పాటు చేయాలని తెలిపారు. అందుకు ప్రణాళికలు చెపట్టాలని అన్నారు. 50వేల ఎకరాలకు సాగు నీరు ఇచ్చామని పెరిగిన ఆయకట్టు దృష్ట్యా ఆర్డీ-7, ఆర్డీ-8, ఆర్డీ-9 కాలువలు త్వరితగతిన పూర్తి చేసి రంగనాయక సాగర్ తో మల్లన్న సాగర్ ను అనుసంధానం చేయాలని కోరారు. నియోజకవర్గంలోని పెండింగ్ పనులు, పెండింగ్ కాలువలు వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. ఇర్కోడ్ లిఫ్ట్ పనులు వేగవంతం చేయాలని కోరారు, చంద్లాపూర్ లిఫ్ట్ పనులు వేంటనే ప్రారంభించాలని కోరారు. ఇర్కోడ్ లిఫ్ట్ పనులు వేగవంతం చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలన్నారు. నంగునూరు మండలం లోని ఘనపురం గ్రామం వద్ద నిర్మించిన పంప్ హౌస్ పనులు చివరి దశలో ఉన్నాయని చెప్పారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి పంప్ హౌస్ ని అందుబాటులో కి తేవాలని తెలిపారు. ఈ పంప్ హౌస్ నిర్మాణం పూర్తయితే వాగు అవతలి గ్రామాలకు 3 వేల ఎకరాలకు సాగు నీరందుతుందని చెప్పారు. కస్తూరి పల్లి, గోపులాపూర్ చెక్ డ్యామ్ పనులు ప్రారంభం చేయాలని చెప్పారు. సిద్దిపేట నియోజక వర్గంలో పలు గ్రామాల సాగు నీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు సాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సుధాకిరణ్, డిఈఈ నాగరాజు, ఈఈ (రంగనాయక సాగర్) గోపాల కృష్ణ, ఈఈ రమేష్ (అంతగిరి రిజర్వాయర్), ఈఈ శంకర్ (మల్లన్న సాగర్ ), డీఈ చంద్రశేఖర్, ఏఈఈ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# పటాన్చెరులో ఘనంగా ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవాలు







పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ లో శనివారం ప్రైవేట్ పాఠశాలల గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 200 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ "ఒక దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది. అలాంటి ఉపాధ్యాయులను 25 ఏళ్లుగా గౌరవిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కు అభినందనలు" అని ప్రశంసించారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ "నవ సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు. విద్యార్థులు చదువుతోపాటు నైతిక విలువలు, కుటుంబ బంధాలు, సమాజ మార్పులు నేర్చుకొని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడాలి. ప్రభుత్వ - ప్రైవేటు తేడా లేకుండా ఉపాధ్యాయులను గౌరవించడం గర్వకారణం" అన్నారు. ఎంపీ రఘునందన్ రావు టెక్నాలజీ దుర్వినియోగం గురించి ఆందోళన వ్యక్తం చేస్తూ, "ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల మానసిక ప్రవర్తనపై కూడా దృష్టి పెట్టాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో TRSMA ప్రెసిడెంట్ బ్రహ్మచారి, ప్రమోద్ ,కార్తీక్, వెంకటేష్ ,జగన్మోహన్,అధికారులు, ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హత్య కేసు లో నిందితులను రిమాండ్

**-వివరాలు వెల్లడించిన తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్.**

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 13

ప్రియుడి మోజులో పడి,తన జీవితానికి అడ్డుగా ఉందని, ప్రియుడితో కలిసి కన్న కూతుర్ని హత్య చేసిన నిందితులను రిమాండ్ కు తరలించినట్లు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వెల్లడించిన వివరాల ప్రకారం..శివ్వంపేట పోలీస్ స్టేషన్ లో గత మే 27న శబాషపల్లి గ్రామానికి చెందిన కోట్ల రాజు తన కుమార్తె మమత 15 రోజుల క్రితం తన పిల్లలను తీసుకొని మా ఇంటికి వచ్చిందని, మే నెల 21న మమత తన కొడుకు చరణ్ ను మాఇంటి వద్దనే ఉంచి, కూతురు తనుశ్రీ (3) తీసుకొని అత్తగారింటికి వడ్డేపల్లి వెళుతున్నానని చెప్పి వెళ్ళినది, తర్వాత తన అల్లుడు భాస్కర్ మాఇంటికి రాలేదని చెప్పగా,నాకూతురుకు ఫోన్ చేస్తే కలవడం లేదని, ఆమె ఆచూకీ లభించలేదని ఫిర్యాదు చేయడంతో ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారని ఆయన తెలిపారు. దర్యాప్తులో భాగంగా బంటు మమత గుంటూరు జిల్లా నరసరావుపేట మండలం కనపర్రు గ్రామంలో ఉంటున్నదని టెక్నికల్ ఎవిడెన్స్ ద్వారా తెలిసిన వెంటనే తూప్రాన్ సిఐ రంగ కృష్ణ,శివ్వంపేట ఎస్సై మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి అక్కడకు పంపించి, మమతతో పాటు ఆమె ప్రియుడు షేక్ ఫయాజ్ తీసుకొని వచ్చి విచారించగా వెంట తీసుకెళ్లిన తనుశ్రీ ఎక్కడని ప్రశ్నించగా ఆమెను హత్య చేసినట్లు ఒప్పుకోన్నారని తెలిపారు.గుంటూరు జిల్లా నరసరావుపేట మండలం, కనపర్రు వెళ్లి అక్కడ వివాహేతర సంబంధం కొనసాగిస్తూ పనులు చేసుకుంటూ ఉండగా రాత్రి సమయంలో తనుశ్రీ ఏడ్చుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తుందని, ఆమెను ఎలాగైనా చంపివేస్తేనే మాకు తొలగుతుందిని, అప్పుడు సంబంధం సాఫీగా కొనసాగించవచ్చని నిర్ణయించుకొని గత జూన్ 4న రాత్రి సమయంలో కనపర్రు నుండి శభాష్ పల్లికి చేరుకొని గ్రామ శివారులోని కొత్త కుంట క్రిందకు తనుశ్రీని తీసుకోచ్చి చుట్టుపక్కల ఎవరు లేని సమయం చూసి తనుశ్రీని ఇద్దరు కలిసి గొంతు పిసికి చంపివేసి కలువ కట్టలో పాతిపెట్టినారని ఆయన తెలిపారు. కేసు చేదనలో ముఖ్యపాత్ర వహించిన తూప్రాన్ సిఐ రంగకృష్ణ, ఎస్సై మధుకర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది మహేందర్, విష్ణువర్ధన్ రెడ్డి, గట్టేష్, ఐటి కోర్ సిబ్బందిని తూప్రాన్ డీఎస్పీ అభినందించారు.





# యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

**- రాత్రి ఒంటిగంట నుండి లైన్ లో ఉంటున్న రైతులు**
**- ఒక్క సంచి కోసం ఎన్ని కష్టాలో అంటున్న రైతులు**
**- పోలీస్ స్టేషన్లో పంప**

కామారెడ్డి ,సెప్టెంబర్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా బిబిపేటలో రైతులకు నూతన ఉరవడిని సృష్టించారు. కని విని ఎరగని రీతిలో పోలీస్ స్టేషన్లో రైతులకు యూరియా కోసం టోకెన్లను పంపిణీ చేశారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. బీబీపేట్ సొసైటీ వద్ద మల్కాపూర్, తుజాల్పూర్, జనగామ తదితర గ్రామాలకు చెందిన రైతులు యూరియా కోసం బిబిపేట సొసైటీ వద్ద రాత్రి నుండి పడి గాపులు కాశారు. అయినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదు అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీబీపేట మండల కేంద్రములో శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బీబీపేట లో యూరియా సరైన సమయంలో అందకపోవడం వల్ల రైతులు రాత్రనక పగలనక యూరియా కోసం సొసైటీల వద్ద లైన్లు కడుతూ నిరీక్షిస్తున్నారు. అయినప్పటికీ వారికి సరిపడా యూరియా అందడం లేదు. శనివారం ఉదయం బిబిపేట సొసైటీ వద్ద సుమారు 700 మంది మహిళలు, పురుషులు రైతులు వేచి చూచి చివరికి పోలీసులు వచ్చి వారి ఆధ్వర్యంలో యూరియా పంపిణీ వస్తే ఆన్లైన్లో జరుగుతాయని ఉద్దేశంతో రైతులను పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి పోలీస్ స్టేషన్లో టోకెన్లు ఇచ్చారు. పోలీసులతో వాగ్వాదానికి దిగిన రైతులు ఎన్ని గంటలు లైన్లో వేచి చూడాలని యూరియా ఇస్తే వెళ్లిపోతామని రైతులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో రైతులకు పోలీసుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో ఎస్సై ప్రభాకర్ రైతులను సముదాయించి పోలీస్ స్టేషన్లో ఇస్తామనిపేట పోలీస్ స్టేషన్ కు రైతులను పిలిపించి టోటల్ అందజేశారు.



# నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటా

**- సామాజికవేత్త సబ్బని వెంకట్**
**- పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించేందుకు రావడం పట్ల పలువురి హర్షం..**

హుజురాబాద్ సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక)



కరీంనగర్ జిల్లా హుజరాబాద్ నియోజకవర్గం లోని పాలు ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వ హాస్టలను పరిశీలించిన సామాజికవేత్త సబ్బని వెంకట్ పరిశీలించారు.నియోజకవర్గంలోని పలు పాఠశాలలో హాస్టల్లో ఉంటున్న విద్యార్థులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్న సబ్బని వెంకట్ తెలుసుకున్నారు.విద్యార్థులు వారి సమస్యలను సబ్బని వెంకట్ కు తెలియజేశారు. విద్యార్థుల సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సబ్బని వెంకట్. విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్ ను పాటు ఫ్యాకల్టీ టీచర్లను ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా విద్యార్థుల కు హామీ ఇచ్చారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కలిసి పని చేయాలి

**-మాజీ మంత్రి కేటీఆర్ నీ కలిసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ని హైదరాబాద్లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఈ సందర్భంగా ఆయన నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా కలిసి కట్టుగా పని చేయాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ విజిత రెడ్డి, ఆమనగల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్జున్ రావు ఉన్నారు.

# చిక్లి వాగులో పడి తల్లి కుమారుడు సహా తో ఇద్దరు చిన్నరుల మృతి



వాంకిడి,సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలో శనివారం మధ్యాహ్నం తీవ్ర విషాదం చోటు చేసుకున్నది. ధాబా గ్రామానికి చెందిన చిక్లి వాగులో పడి మొహర్లె నిర్మల మొహర్లె గణేష్ ,వాడై మహేశ్వరి, అదే శశికళ మృత్యువాత పడటంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి.స్థానికుల వివరాల ప్రకారం... గ్రామంలో ఉన్న చిక్లి వాగులో మొహర్లె నిర్మల ఎరువుల ఖాళీ ఎరువుల బస్తాలు కడుగుతుండగా ఒక ఖాళీ ఎరువు బస్తా నీటి ప్రవాహంలో కొట్టుకుపోయింది. ఆ ఖాళీ ఎరువు బస్తా కోసం గణేష్ నీటిలో దిగడంతో నీటి అధిక ప్రవాహానికి గణేష్ గల్లంతయ్యాడు. గమనించిన తల్లి మొహర్లె నిర్మల ఆమె వెంట ఉన్న శశికళ, మహేశ్వరి కూడా గణేష్ ను కాపాడేందుకు వెళ్లగా, ముగ్గురు కూడా వాగులో గల్లంతయ్యారు.వాగు ఒడ్డు మీద గమనిస్తూ ఉన్న అదే గ్రామానికి ఒక అమ్మాయి ఈ విషయాన్ని గ్రామస్తులకు తెలియ పరచగా గ్రామస్తులు హుటాహుటిన వచ్చి వాగులో నుంచి నలుగురి మృతదేహాలను వెలికితీశారు.

# సంగారెడ్డి తార డిగ్రీ కళాశాలకు 33 00పుస్తకాల అందజేత

సంగారెడ్డి సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



సంగారెడ్డి జిల్లాలోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు శనివారం సుల్తాన్ చాంద్ పబ్లికేషన్స్ ట్రస్టు ఆధ్వర్యంలో, 13 లక్షల విలువైన 3300 పుస్తకాలను విరాళంగా అందించారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇంత పెద్ద మొత్తంలో విలువైన పుస్తకాలను అందించడం అభినందనీయమని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రతి పుస్తకంలో జీవితంలో మెరుగుపడే బాగుపడే అవకాశాలు ఉంటాయని అలాంటప్పుడు విద్యార్థులు ఖాళీగా ఉన్న సమయంలో పుస్తకాలను చదువుకొని లైబ్రరీలో మంచి అవకాశం అని ఆమె తెలియజేశారు. పుస్తకాలు పంపిణీ చేసినటువంటి వారికి సత్కారాలు చేసి అభినందనలు తెలిపారు ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ మరియు లెక్చరర్స్ అందరు కలిసి కట్టుగా వారికి సన్మాన కార్యక్రమాన్ని జరిపించారు.

# 12 వేల ఆర్థిక సాయం అందజేసిన టిపిసిసి జనరల్ సెక్రెటరీ

**-గడ్డం చంద్రశేఖర్ రెడ్డి**

కామారెడ్డి ,సెప్టెంబర్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలోని మహమ్మద్ నసిరుద్దీన్ , తండ్రి అబ్దుల్ కరీం, గత కొన్ని రోజుల కిందట పాత బస్టాండుకు చెందిన మహమ్మద్ నసీరుద్దీన్ తన పని కోసం పాల్వంచ గ్రామానికి వెళ్లగా హౌస్ ఎలక్ట్రిషన్ వర్క్ చేస్తుండగా కరెంట్ షాక్ రావడంతో చెయ్యి వేళ్లకు గాయాలు కావడం వల్ల నెల రోజులుగా చెయ్యి వేళ్ళు పనిచేయడం లేనందున ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న తగ్గకపోవడం వల్ల ప్రైవేట్ హాస్పిటల్ లో చూయించుకున్న లాభం లేకుండా పోయింది కావున ఆ విషయం తెలుసుకున్న టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వారిని పీల్చుకొని ప్రైవేట్ హాస్పిటల్ వాళ్ళతో మాట్లాడి అలాగే 12, వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో, కామారెడ్డి పట్టణ మాజీ కౌన్సిలర్లు, చాట్ల వంశీ, పిడుగు మమతా సాయిబాబా, పంపరి లతా శ్రీనివాస్, ఉన్నారు.

# బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కార్యశాల సమావేశం

ముస్తాబాద్ సెప్టెంబర్ 13(తెలంగాణ పత్రిక)



ముస్తాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో "సేవా పక్షం" మండల స్థాయి కార్యాశాల సమావేశాన్ని మండల అధ్యక్షుడు సౌల్లా క్రాంతికుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతాపార్టీ పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆడెపు రవీందర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు 15 రోజులు చేసే సేవా కార్యక్రమాలను వివరించారు.రక్తదాన శిబిరాలు,మొక్కలు నాటడం,కుల వృత్తుల మరియు విశ్వబ్రాహ్మణులను సన్మానించడం,ప్రభుత్వ ఆసుపత్రిలో, పాఠశాలల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ నాయకులకు నిర్దేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపికృష్ణ,మహేశ్వరీ,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి,జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, సేవపక్షం మండల కన్వీనర్ పప్పుల శ్రీకాంత్,కో కన్వీనర్ దీటి సత్యం,చిట్టినేని శ్రీనివాస్ రావు,జిల్లెల్ల మల్లేశం,కమిటీకారి పద్మ,జనార్దన్,చిగురు వెంకన్న,కాసోడి రమేష్,తిరుపతి,ప్రశాంత్,కనకయ్య,ప్రభాకర్,మీస స్వామి,ఊరడి రాజు,నవీన్, చంద్రశేఖర్,సాయి,పిరాళ్ల విజయ్,శివ, బూత్ అధ్యక్షులు,బిజెపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల ఎస్సీ బాలుర హాస్టల్ నందు తల్లిదండ్రుల సమీక్ష సమావేశం



నేరేడుచర్ల : సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక

నేరేడుచర్ల ఎస్సీ బాలుర హాస్టల్ నందు తల్లిదండ్రుల సమీక్ష సమావేశం బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి డి. దేవదాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఆలోచనలో మార్పు రావాలని, ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యంతో చదవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని కోరారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ పిల్లలను చెడు వ్యసనాలకు దూరంగా ఉండేటట్లు చూడాలని పాఠశాలకు క్రమం తప్పకుండా పంపించాలని పిల్లల పట్ల బాధ్యత రహితంగా ఉండకూడదని ఎల్లప్పుడూ వాళ్ళ ఆలోచన విధానాన్ని తెలుసుకోవాలని ఉపాధ్యాయులను పెద్దలను గౌరవించే విధంగా చూడాలని కోరారు. వసతి గృహ సంక్షేమ అధికారి మాట్లాడుతూ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు మా వంతు కృషి చేస్తామని మీరు కూడా సహకరించాలని తల్లిదండ్రులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు తమ పాటలతో అందర్నీ అలరించారు. కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది నాగరాణి, అంజయ్య, వెంకటయ్య, అలివేలు, ట్యూటర్ పాశం లూకాస్ పాల్గొన్నారు.

# ఈ ఏడాది అధిక వర్షపాతం నమోదైన రాజ కుంట చెరువులో చుక్కనీరు లేదు

**-జిల్లాలోని చెరువులన్నీ మత్తడి పోసిన రాజ కుంట చెరువు ఏమి పాపం చేసింది?**

**-అధికారులు చొరవ తీసుకొని చెరువు మత్తడిని పునర్నిర్మాణం చేయాలని రైతుల వేడుకోలు**

ఆత్మకూరు సెప్టెంబర్ 13, (తెలంగాణ పత్రిక):



హనుమకొండ జిల్లా లోని ఆత్మకూరు మండల కేంద్రంలోని రాజా కుంట రాయకుంట చెరువు చూద్దామన్న నీటి జాడలేదు.ఆత్మకూరు రాయకుంట చెరువు మత్తడీ, కట్టా మరమ్మతు చేయాలని రైతులు మొరపెట్టుకుంటున్నారు. మత్తడి నిర్మించి చెరువు కట్ట నిర్మాణం పెంచినచో ఆత్మకూరులో వాడేసిన డ్రైనేజ్ వాటర్ తో సునాయాసంగా చెరువు నిండుతుందని స్థానికులు తెలుపుతున్నారు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి మత్తడిని పునర్నిర్మించి చెరువు నిండుగా నీరు ఉండేలా కట్ట నిర్మాణం చేయాలని కోరుతున్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ తీసుకొని చెరువుకు మత్తడి నిర్మించి చెరువు నిండుగా సాగునీరు ఉండే లాగున కట్ట నిర్మించాలని స్థానికులు ఎదురుచూస్తున్నారు. చెరువులో నీరు లేనిచో 200 ఎకరాలు వరి పొలాలు ఎడారి గా మారుతున్నాయని బోరుణ విలపిస్తున్నారు. ఆత్మకూరు గ్రామ ప్రజలందరూ వాడేసిన డ్రైనేజీ వాటరు ను సాగునీరుగా మార్చి వరి పొలాలకు ప్రతినిత్యం అందించేదే రాయకుంట చెరువు అని రైతులు వివరిస్తున్నారు. ఈ చెరువులో మత్స్యకారులు మావులు పెట్టుచూ చాపలు పట్టేవారు చరిత్ర గురించి మాట్లాడుతున్నారు రజక సోదర సోదరీలు చాకిరేవు కుండలు పాతుకొని ప్రతినిత్యం బట్టలు ఉతికేవారు గుర్తు చేసుకుంటున్నారు రాయకుండా చెరువు వలన ఆత్మకూరు గ్రామ ప్రజలకు తమ దైనందిన జీవితంలో నిత్యం జీవాధారగా ఉన్నది ఇక ముందు కూడా అధికారుల చొరవతో రాయకుండా చెరువే ఆత్మకూరు గ్రామ ప్రజలకు జీవనాధారం గా ఉంటుందని ఆశిస్తున్నారు. గత 15 సంవత్సరాల వరదాక బొడ్డెమ్మలు బతుకమ్మలు వినాయకులు నిమజ్జనానికి పెట్టింది పేరు ఈ రాయకుంట చెరువు అని వాస్తవాలను గుర్తు చేసుకుంటున్నారు. గ్రామాభివృద్ధికి మూలాధారం అయిన చెరువులు ప్రస్తుతం అత్యంత దయనీయ స్థితిలో ఉన్నాయి. మత్తడి చెక్కిపోయి చెరువు కట్టలు బలహీనమవడం వల్ల నీటి నిల్వ గణనీయంగా తగ్గిపోతోంది. ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకున్న కొందరు చెరువు ప్రాంతాన్ని కబ్జాకు గురి చేస్తున్నారని మహిళా మణులు వాపోతున్నారు. చెరువులో నీరు నిలవకపోవడమే కాకుండా, చెరువు పరిధి ప్రైవేట్ ఆస్తుల్లా మారిపోయే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే కొందరు నిర్మాణాలు వేసే ప్రయత్నంలో ఉన్నారు. ఇది పర్యావరణానికి మాత్రమే కాకుండా గ్రామీణ ప్రజలకు తీవ్ర నష్టం కలిగించగలదని మేధావులు తెలుపుతున్నారు కట్టల మరమ్మతులు మత్తడి పునరుద్ధరణ తక్షణమే చేపట్టినట్లయితే, చెరువు పూర్వ వైభవం పునరుద్ధరించబడుతుంది. అలాగే, చెరువు కబ్జాలకు తావు ఉండదని, ఎఫ్ టి ఎల్ పరిధినీ కాపాడాలని స్థానికులు తెలుపుతున్నారు మత్తడి మరమ్మతు పనులు తక్షణమే చేపట్టాలని ఆశిస్తున్నారు చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిని స్పష్టంగా గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని రైతులు ఎదురుచూస్తున్నారు పాలకులు, అధికారులు దీనిపై చర్యలు తీసుకుని చెరువుకు పునర్వైభవం తీసుకురావాలని ఆయకట్టు రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

# మణికొండ మున్సిపల్ వెంకటేశ్వర కాలనీ సర్వసభ్య సమావేశంలో కొట్లాట

**-సహనం కోల్పోయిన వర్గాలు**

**-కొర్రలతో కుర్చీలతో ఒకరికి ఒకరు దాడి.**

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని మణికొండ మున్సిపాలిటీ వెంకటేశ్వర కాలనీలో సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చిన్న గొడవగా మొదలై ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. ఓ నాయకుడు అసహనానికి లోనై కర్రలతో ఓ వ్యక్తి తల పగలగొట్టారు. దీంతో బాధితుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఇరువు వర్గాల ఘర్షణ రణరంగాన్ని తలపించింది. నార్సింగి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సంఘటన శనివారం మధ్యాహ్నం మణికొండ మున్సిపల్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం వెంకటేశ్వర కాలనీలోని షెడ్డు వద్ద కాలనీ ప్రెసిడెంట్ ఉపేంద్ర నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. అయితే, అసోసియేషన్ సభ్యులు కొన్ని రోజులుగా ఇరు వర్గాలుగా విడిపోయారు. ఇందులో భాగంగా మధ్యాహ్నం సమావేశం నిర్వహించుకోగా కొందరు ప్రెసిడెంట్ ఉపేంద్ర నాథ్ రెడ్డిని నిలదీశారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం ఘర్షణ చోటు చేసుకుంది. స్థానిక నాయకుడు తన అనుచరులతో కలిసి కర్రలతో వ్యక్తి తలను పగులగొట్టారు. కుర్చీలతో ఒకరికి ఒకరు దాడి చేసుకున్నారు. దీంతో రణరంగాన్ని తలపించింది. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా బాధితుడి భార్య శ్రీలత మాట్లాడుతూ అసోసియేషన్ లో కాలనీలో ప్రెసిడెంట్ ఉపేంద్ర నాథ్ రెడ్డి ఏకపక్షంగా తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తన భర్త పై కక్షపూరితంగా దాడి చేసిన ఎవరూ పట్టించుకోలేదని ఆమె మండిపడ్డారు.అసోసియేషన్ సభ్యులు ఇప్పటి వరకు 2 కోట్లు వసూలు చేశారని, ఈ విషయంలో అడిగినందుకు కాలనీ జనరల్ బాడీ మీటింగ్ లో దాడి చేశారని ఆరోపించారు.

# ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ డబ్బుల వెంటనే పెంచాలి

**-15న తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి.**

**-ఎంఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లేష్.**

శివ్వంపేట/తెలంగాణ పత్రిక 13



ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు, ఆసరా పెన్షన్ దారులకు పెన్షన్ డబ్బులు వెంటనే పెంచాలని ఎంఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శివన్నగారి ఎల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగుల సంఘం మండల అధ్యక్షులు బాసంపల్లి స్వామిగౌడ్, ఎంఆర్పీఎస్ మండల కన్వీనర్ కుమార్, అధికార ప్రతినిధి అంబిగారి నర్సిములుతో కలిసి శనివారం శివ్వంపేటలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా దండోరా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లేష్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగులకు రూ.6 వేలు, ఆసరా పెన్షన్ దారులకు రూ.4 వేలు అందిస్తామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి అధికారం చేపట్టి రెండేండ్లు కావస్తున్న అమలు చేయకపోవడమెంటనీ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వికలాంగుల పెన్షన్లు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, వృద్ధాప్య పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాలతో ఈనెల 15న మండల తహసీల్దార్ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. అర్హత కలిగిన ప్రతి పెన్షన్ దారునికి, నూతన పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరికీ ప్రభుత్వం పెన్షన్లు మంజూరు చేయాలనీ ఆయన డిమాండ్ చేశారు. ఈనెల 15న నిర్వహించే తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమానికి మండలంలోని అన్నిరకాల పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలనీ ఆయన విజ్ఞప్తి చేశారు.

# గోపీ నగర్ కాలనీలో మన బస్తి బాట

**-3వ రోజు కార్యక్రమం విజయవంతం.**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13,



శేరిలింగంపల్లి నియోజకవర్గం 106వ డివిజన్లో ప్రజల సమస్యాలను నేరుగా తెలుసుకున్న రవి యాదవ్. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ని 106వ డివిజన్ గోపీ నగర్ కాలనీలో ఈ రోజు ప్రజా సమస్యలపై మన బస్తి బాట 3వ రోజు కార్యక్రమం విజయవంతంగా జరిగింది. గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ ఎక్స్-వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ఉదయం 7 గంటలకే గోపీ నగర్ కాలనీ చేరుకుని, ప్రజల సమస్యాలను నేరుగా విన్నారు. ప్రజలు తెలిపిన ప్రధాన సమస్యలు: తాగునీటి సరఫరా లోపం, రోడ్ల మరియు సౌకర్యాల డ్రైనేజీ సమస్యలు వీధి వారీగా, విద్యుత్ స్తంభాలపై దీపాల లోపం,మంజీరా నీటి ప్రవాహం అన్ని రుతువుల్లో, అశుభ్రత మరియు దోమల వ్యాధులు, ప్రాథమిక మౌలిక సదుపాయాల కొరత రవియాదవ్ మండిపడ్డారు ప్రజల అవసరాల పట్ల స్థానిక కార్పొరేటర్ మరియు ఎమ్మెల్యే నిర్లక్ష్యం చూపించడం చాలా బాధాకరం. నేను ఈ సమస్యలన్నింటినీ తవరగా పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాను. ఏ సమస్యను ఎదుర్కొన్నా నేను వెనుకాడను. ప్రజలకు అవసరమైన సదుపాయాలు అందించడం నా ప్రాథమిక విధి. కేసీఆర్ ప్రభుత్వం ఈ ప్రస్తుత ప్రభుత్వం కంటే మెరుగ్గా ఉండేది, రవి యాదవ్ పట్టుదలకు స్థానికులు సంతోషం వ్యక్తం చేసారు, గోపీ నగర్ కాలనీ అభివృద్ధికి వారి ప్రయత్నాలు ఖచ్చితంగా ఫలితాన్ని ఇస్తాయని నమ్మకం. ఈ కార్యక్రమం లో మల్లేష్ ముదిరాజ్, స్వామీనాథ్, వెంకటరెడ్డి, వెంకట చారీ, శ్రీకాంత్ యాదవ్, శ్రీశైలం యాదవ్, గడ్డం శ్రీనివాస్, సురేష్ యాదవ్, గంగాధర్ గౌడ్, కొండకల శ్రీనివాస్, నవీన్ గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, పవన్, స్వామి, రాజు గౌడ్, జంగయ్య, అనిల్ యాదవ్, బాలరాజు, శంకర్, మున్నా, రాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణ, నర్సింహా, దివ్య, నిరూప, నాగమణి తదితరులు పాలుగోన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# భీమేశ్వరాలయనికి వచ్చే భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి

**-ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలి:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్**

**వేములవాడ, సెప్టెంబర్, 13, తెలంగాణ పత్రిక.**





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన భీమేశ్వరాలయనికి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.వివిధ ప్రాంతాల నుండి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా చర్యలు పటిష్టం చేయాలని,వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్స్, విఐపి దర్శనం, కోడె మొక్కుల దర్శనం,వీఐపీ రోడ్డు, పార్కింగ్ స్థలాలు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి భక్తుల రాకపోకలు సాఫీగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు , ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఏఈ నాగరాజ్, ఆలయ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బహుజన బతుకమ్మ కార్యక్రమం కరపత్ర ఆవిష్కరణ

**గుండాల సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక.**



ప్రకృతి విధ్వంసంకు వ్యతిరేకంగా, స్త్రీల రక్షణ కోసం, ఆదివాసుల మనుగడ కోసం, బహుజన బతుకమ్మను ఒక ఉద్యమంగా కొనసాగిద్దాం అని విమలక్క ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల కేంద్రంలో బహుజన బతుకమ్మ కార్యక్రమం కరపత్ర ఆవిష్కరణ జరిగింది. అనంతరం రైతుకూలీ సంఘం రాష్ట్రఉపాధ్యక్షుడు మోకాళ్ళ సమ్మన్న మాట్లాడుతు....ప్రకృతి విధ్వంసం అంటేనే ప్రజలపై యుద్ధం. ప్రకృతికి మరోరూపం స్త్రీ. నేడు ప్రకృతిని సామ్రాజ్యవాదుల లాభంకోసం పాలకులు దారదత్తం చేస్తున్నారు. గుట్టలను, అడవులను ధ్వంసం చేయడంతో ప్రజల జీవనవిధానం చిన్నభిన్నం అయ్యింది. అభయారాణ్యాల పేర ఆదివాసులను అడవికి పరాయి వారిని చేస్తున్నారు. మూలవాసులైన ఆదివాసులపై యుద్ధం మొదలెట్టినారు.. అడవిలోని పచ్చని ఆకులు నెత్తురు పులుముకుంటున్నాయి. మోడీ -అమిత్ షాల నేతృత్వంలో ఈ నరమేధం కొనసాగుతుంది. అమరులైన ఆదివాసీలకు బహుజన బతుకమ్మ విప్లవ జోహార్లు అర్పిస్తుంది. మహిళలపై జరుగుతున్న హత్యచారాలకు, లైంగిక వేధింపులకు, హత్య కాండలను నిరసిస్తూ పూల కవాతు తో తేదీ 25 సెప్టెంబర్ -2025న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ఉల్వనురులో జరుగు బహుజన బతుకమ్మను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. గ్రానెట్ రాయి తరలింపు పేర గుట్టలాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా ఇవ్వడంతో పశు గ్రాసం లేక పశువులు కబేలాలకుతర్లుతున్నాయి. నేడు ప్రకృతి విధ్వంసంకు వ్యతిరేకంగా స్త్రీల రక్షణ కోసం, ఆదివాసుల మనుగడ కోసం, బహుజన బతుకమ్మను ఒక ఉద్యమంగా కొనసాగిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో టీజెఎస్ నాయకులు గొల్లపల్లి రమేష్, తుడుందెబ్బ నాయకులు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ గుండాల మండల అధికార ప్రతినిధి పెండకట్ల దుర్గ, సీపీఐ అనుబంధం వ్యవసాయ కార్మిక సంఘం జాయింట్ సెక్రెటరీ బచ్చల రామయ్య, శ్రీను, బొమ్మెర్ల రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో వర్షం కురిస్తే రహదారి ముంపే రోడ్డంతా కంపే

**-అధికారులకు సైతం అంతు పట్టని వైనం**

**తెలంగాణ పత్రిక/దమ్మపేట, సెప్టెంబర్ 15**



దమ్మపేట మండల కేంద్రంలో అర్బన్ కాలనీ జంక్షన్ వద్ద నుండి పశువుల ఆసుపత్రి వరకు వర్షం పడినప్పుడల్లా రహదారిని వర్షం నీరు ముంచేత్తుతుంది. ఆర్ అండ్ బి అధికారులు పలు సర్వేలు చేసినప్పటికీ, అధికారుల అంచనా వేయలేకపోతున్నారు. ఈ క్రమంలో జులై నెలలో అర్బన్ కాలనీ జంక్షన్ వద్ద తూరల నిర్మాణం చేపట్టినప్పటికీ సమస్య తీర లేదు. గాయత్రి నగర్ ని ముంచెత్తుతున్న ఈ వర్షపు నీరు రహదాన్ని ముంచుతూ రామాంజనేయ కుంట చేరి కోమలచెరువుకి వెళ్తుంది. వర్షం పడ్డప్పుడల్లా గంటలకొద్దీ వర్షపునీరు రహదారిని ముంచేత్తడంతో గ్రామంలోని ప్రజలు, రహదారి వెంబడి వ్యాపారస్తులు తీవ్ర అవస్థలకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు సమాలోచన చేసి దమ్మపేట ప్రధాన రహదారిని వర్షపు నీరు ముంచేత్తకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# గంభీరావుపేటలో సేవా పక్షం సమావేశం

**-ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13**





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో సేవాపక్షం మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాజపా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి సెప్టెంబర్ 17 నాడు ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం తో పాటు తెలంగాణ విమోచన దినోత్సవం, విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఆరోజు చేసే కార్యక్రమాల గురించి మండలంలోని పార్టీ నాయకులకు కార్యకర్తలకు కార్యాచరణ గురించి వివరించారు నిజాం రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ఆనాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలో సైనిక చర్య చేపట్టి తెలంగాణ సంస్థానాన్ని భారత్ దేశంలో విలీనం చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవా పక్షం మండల కన్వీనర్లు పత్తి స్వామి కో కన్వీనర్లు శ్రీనివాస్ చారి ఎలేందర్ ప్రధాన కార్యదర్శిలు విగ్నేష్ గౌడ్ మల్లేష్ యాదవ్ మాజీ మండలాధ్యక్షుల గంట అశోక్ నాయకులు రాజు స్వామి డాక్టర్ సత్యనారాయణ గాండ్ల రాజం రాజు సర్వోత్తమ్ దేవేందర్ గౌడ్ పుల్య నాయక్ దేవేందర్ యాదవ్ నర్సింలు చంద్రం యాదవ్ రమేష్ ఎల్లం దేవేందర్ నాయక్ సంతోష్ చారి బాలరాజు రాజేష్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శేషగిరి నగర్ గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు. శంకుస్థాపన. కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-సిపిఐ మహిళా జిల్లా నాయకురాలు కరిష రత్నకుమారి**

**కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. శేషగిరి నగర గ్రామపంచాయతీలో. సోమవారం. 15వ తారీఖున. సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న. స్థానిక ఎమ్మెల్యే. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి. కూనమనేని సాంబశివరావు. మారుమూల ప్రాంతం అయినా. శేషగిరి నగర్ గ్రామపంచాయతీ. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మా పంచాయతీని ఎమ్మెల్యే సారవతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన. మన శాసన సభ్యులకి. శేషగిరి నగర గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. గత ప్రభుత్వాలు పనిచేసిన గాని. శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా స్తంభించి. డ్రైనేజీలు లేక గుట్ట నుండి వచ్చే వరద రోడ్లమీద ప్రవహించి ఇళ్లల్లోకి వస్తుంటే ప్రజలు ఎన్నో ఇబ్బందుల కు గురవుతున్నారు. తమరు గమనించి మా గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని డ్రైనేజీ వ్యవస్థను మంజూరు చేయాలని మా ప్రాంత ప్రజలు వేడుకొను చున్నారు. అలానే పోస్ట్ ఆఫీస్ నుంచి. హేమచంద్రపురం. బైపాస్ రోడ్డును. త్వరగా ప్రారంభించే లా చేయాలని కోరుకుంటున్నాము. ఈ రోడ్డు వెంబడి భారీ వాహనాలు. నడుపుతుండగా. పెద్ద పెద్ద గుంటలు గా ఏర్పడి. ప్రజలకు, బడి పిల్లలకు, ఇబ్బందికరంగా మారాయని. దారి వెంబటి దుమ్ము దూలతో. ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని అలా పడకుండా, తమరు సారవ తీసుకొని నగర ప్రజల. కష్టాలు తీర్చాలని. మా ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మా గ్రామానికి అంగన్వాడి స్కూలు, సైడ్ కాలువలు, మరికొన్ని గల్లీ రోడ్లు కూడా మంజూరు చేయగలరని మా గ్రామం తరపున తెలియజేస్తున్నాము, ఈ కార్యక్రమంలో.కరిష రత్నకుమారి,మాజీ వార్డ్ మెంబర్. బానోతు శాంతి. గుంటి సునీత, రేణిగుంట్ల లక్ష్మి, కుంటి పుష్ప, రాజమణి, కోటేశ్వరి లక్ష్మి,, వెంకటమ్మ, ప్రసన్న, వెంకట నరసమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక లో శుక్రవారం 12 మంది గ్రామ పాలన అధికారులు జాయినింగ్..

**-శుభాకాంక్షలు తెలిపిన మండల తహసీల్దార్ అనుపమ రావు..**

**వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 13( తెలంగాణ పత్రిక).**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి, ధరణి పోర్టల్ బదులుగా, భూ భారతిని తీసుకువచ్చిన సంగతి తెలిసిందే, వీఆర్వో వ్యవస్థను బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేయగా, క్షేత్రస్థాయిలో రైతుల ఇబ్బందులను గమనించిన తెలంగాణ ప్రజా ప్రభుత్వం గతంలో పనిచేసిన వీఆర్వోలను, వీఆర్ఏలను విద్య అర్హతలను బట్టి ఎంపిక చేసి, గ్రామ పాలనాధికారి( జిపిఓ )లు గా మార్పు చేసి, నూతనంగా నియమించగా, వీణవంక మండలానికి 18 మంది జిపిఓల అవసరం ఉండగా, శుక్రవారం 12 మంది జిపిఓలు జాయిన్ కావడం జరిగిందని, వీణవంక తహసిల్దార్ అనుపమ రావు తెలిపారు. నూతనంగా జాయిన్ అయినా జిపిఓలకు తహసిల్దార్ అనుపమ రావు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రెవెన్యూ సిబ్బంది జిపిఓ లకు సాదర స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజల దాహార్తి తీర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం

**-కాంగ్రెస్ మండల అధ్యక్షులు హమీద్**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ సీతారాంబజార్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో నూతన బోర్ పంప్ సెట్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత కొద్ది రోజుల నుండి ఇక్కడి ప్రాంత వాసులకు నీటి ఎద్దడి ఉండడంతో వారి దాహార్తి తీర్చాలని స్థానికుల తెలపగా వారి దాహర్తిని తీర్చేందుకు హమీద్ వెనువెంటనే సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సహకారంతో జిల్లా కలెక్టర్ సందీప్ ఝ దృష్టికి తీసుకుపోగా వారు వెంటనే బోరు మోటారు మంజూరు చేశారు ఇక్కడి ప్రాంత వాసులు పార్టీ నాయకులకు పెద్దలకు ఆది శ్రీనివాస్ పొన్నం ప్రభాకర్ సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు ఎడబోయిన ప్రభాకర్ బంగ్లా రాజు గౌడ్ అక్కపెల్లి బాలయ్య, ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్ లక్కం నాంపల్లి పెద్దవేని మల్లయ్య యాదవ్ కూడెల్లి ప్రవీణ్ కుమార్,దేశెట్టి రాజశేఖర్ ప్రసాద్ చందూ గౌడ్ కృష్ణమూర్తి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## లంబాడిల ఆత్మ గౌరవ ర్యాలీని జయప్రదం చేయండి

**-పాల్వంచ మండల జేఏసీ చైర్మన్, దేవీలాల్ నాయక్**

**కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ నుండి కొత్తగూడెం వరకు సాగే లంబాడిల ఆత్మగౌరవ ర్యాలీని జయప్రదం చేయాలనీ పాల్వంచ మండల జె ఏ సి చైర్మన్ దేవీలాల్ నాయక్ పిలుపునీచ్చారు .కావున లంబాడ మేధావులు, విద్యావేత్తలు,ప్రభుత్వ ఉద్యోగస్తులు,కార్మికులు, కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీని జయప్రదం చేయగలరని తెలిపారు. ఈకార్యక్రమంలో జె ఏ సి వైస్ చైర్మన్ ఉపేందర్, కన్వీనర్, కుశ నాయక్, జె ఏ సి సభ్యులు భద్రు నాయక్, కుమార్ నాయక్, పరమేష్ నాయక్, సురేష్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే జారె



**తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 13**

గండుగులపల్లి క్యాంపు కార్యాలయం నందు దమ్మపేట మండలం వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

# వేములవాడ రాజన్నను దర్శించుకున్న సినీ నటుడు సత్యం రాజేష్

**వేములవాడ, సెప్టెంబర్,13, తెలంగాణ పత్రిక.**



వేములవాడ శ్రీపార్వతి రాజరాజేశ్వర స్వామివారిని శనివారం సినీ నటుడు సత్యం రాజేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనం తర్వాత అర్చకులు వారిని ఆశీర్వదించి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# గోపయ్య కి ఘన నివాళులు

-భద్రాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్
-పసుపులేటి వీరబాబు..




భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 13 :( తెలంగాణ పత్రిక )

భద్రాద్రి జిల్లా ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ దుద్దుకూరి రామారావు తండ్రి గోపయ్య గారు ఇటీవల మృతిచెందగా జూలూరుపాడు లోని వారి గృహానికి గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు వెళ్లి శనివారం పరామర్శించారు.తొలుత గోపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. రైతు కుటుంబ నేపథ్యం కలిగిన గోపయ్య రైతులతో పాటు జూలురుపాడు ప్రజలకు సుపరిచితులుగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చైర్మన్ వెంట.. శివ వర్ధిని ఆగ్రో ఏజెన్సీస్ అధినేత పసుపులేటి శివకృష్ణ, సాదం నరసింహారావు, బుక్య రవి, గోపి, యువజన కాంగ్రెస్ నాయకులు గూగుల్ ప్రవీణ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మా బాబాయ్ తమ్ముడిని బ్రతికించండి

-నిరుపేద కుటుంబానికి చేయూతనివ్వండి
-అన్నయ్య కూతురు భార్గవి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన ముత్తయ్యగారి రవి కొడుకు సాయివర్ధన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో యాక్సిడెంట్ అయి ఇద్దరికి బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ కావడంతో ప్రస్తుతం గాంధీ హాస్పిటల్‌లో విషమ పరిస్థితిలో ఉన్నారు వీరిది నిరుపేద కుటుంబం ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నివాసం ఉంటున్నారు రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితి వీరి కుటుంబానిది వీరికి వచ్చిన కష్టం ఎవరికి రాకూడదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వారి కుటుంబ దీనస్థితి చూసి దాతలు ముందుకు వచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుకుంటున్నారు వారి అన్నయ్య కూతురు భార్గవి తన బాబాయిని తమ్ముడిని కాపాడడానికి దాతలు సాయం చేయాలని వేడుకుంటూ ఈ నెంబర్ 9030115756 కు గూగుల్ పే ఫోన్ పే ద్వారా సహాయం అందించాలి అంటూ వేడుకుంటు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ వారిని బ్రతికించండి అంటూ వేడుకుంటుంది.

# మరో మారు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన పిల్లి రవి యాదవ్



వీణవంక ప్రతినిధి, సెప్టెంబర్ 13( తెలంగాణ పత్రిక).

కరీంనగర్ ఆల్ మండల్ హమాలి యూనియన్ సిఐటియు 12వ జిల్లా మహాసభల ముఖ్యఅతిథి రాష్ట్ర కార్యదర్శి వంగూరు రాములు హాజరయ్యారు. నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మరోసారి జిల్లా అధ్యక్షులుగా పిల్లి రవి యాదవ్, ప్రధాన కార్యదర్శిగా యు శ్రీనివాస్,కమిటీ సభ్యులుగా వీణవంక మండలం నుండి గుంపుల సంపత్,తడివప్పుల రాజయ్య, బల్ల రవి, లక్ష్మణ,సదయ్య, తదితరులు ఈ సందర్భంగా పిల్లి రవి యాదవ్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హమాలి శ్రమ నుండి కోట్లాది రూపాయలు లాభాలు పడుతున్న అమాలి కార్మికులకు ఎలాంటి ప్రయోజనం లేకుండా చేస్తునయి హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అందించాలని పిఎఫ్ ఇ ఎస్ఐ భీమ సౌకర్యం కల్పించాలని చనిపోయిన కార్మికునికి ప్రభుత్వమే 10 లక్షల ఎక్స్గ్రే చెల్లించాలని మండల తాసిల్దార్ ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నేడు శ్రామిక్ భవన్ లో ఉచిత వైద్య శిబిరం

-అమేదా హాస్పిటల్స్ సౌజన్యంతో కళ్ళు, ఆరోగ్య పరీక్షలు

పటాన్ చెరు నియోజకవర్గ సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక

నేడు ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక్ భువన్ లో ఆమేదా ఆస్పత్రి సౌజన్యంతో మంజీర విజ్ఞాన కేంద్రం, సిఐటియు ఆధ్వర్యంలో ఉచిత( కళ్ళు) వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మంజీరా విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు అర్జున్, అబ్దుల్ బాసిత్, సుదర్శన్ రెడ్డిలు తెలిపారు, పటాన్ చెరు ఆమేదా హాస్పిటల్స్ సౌజన్యంతో అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్ నిపుణులైన డాక్టర్ల బృందం చే కళ్ళు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరమును పటాన్ చెరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినాయక్ రెడ్డి ప్రారంభిస్తారన్నారు. పటాన్ చెరు పట్టణ ప్రజలు,కార్మికులు మరియు కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# వినూత్న పరిష్కారాలతో విధాన నిర్ణయాలు

-కౌటిల్య కాలోక్వీలో నిపుణుల సూచన
-విజయవంతంగా ముగిసిన పబ్లిక్ పాలసీ వార్షిక సమావేశం

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక

ప్రజా విధానాన్ని రూపొందించడంలో అంతర్-విభాగ విధానాలు, వినూత్న పరిష్కారాలు, సహకార ప్రయత్నాలు అవసరమని నిపుణులు అభిప్రాయపడ్డారు. కౌటిల్య స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీ (కేఎస్ పీపీ) మూడో వార్షిక సమావేశాన్ని 'కౌటిల్య కాలోక్వీ' పేరిట శనివారం విజయవంతంగా నిర్వహించింది. 'అస్థిర, అనిశ్చిత, సంక్లిష్టమైన, అస్పష్టమైన (వీయూసీఏ) ప్రపంచం ద్వారా మార్గనిర్దేశనం' ఇతివృత్తంగా నిర్వహించిన ఈ సదస్సు ప్రపంచ, జాతీయ సవాళ్లను ఎదుర్కోవడానికి ఆలోచనాపరులు, పండితులు (స్కాలర్లు) అభ్యాసకులు, విద్యార్థులను ఒకచోట చేర్చింది. రోజంతా జరిగిన ఈ కార్యక్రమంలో ప్యానెల్ చర్చలు, పత్ర సమర్పణ, నిర్దిష్ట పనిని పూర్తిచేయడానికి నిర్దేశిత సమయం (పాలసీ స్ప్రింట్) తదితరాలు ఉన్నాయి. జ్ఞాన మార్పిడి, విధాన ఆవిష్కరణలకు క్రియాశీలకమైన వేదికగా ఈ సమావేశం తోడ్పడింది. 'భారతదేశానికి ఫిన్ టెక్ - ముందుకు సాగే మార్గం', 'స్థిరమైన భవిష్యత్తు: వీయూసీఏ ప్రపంచంలో వాతావరణ విధానం' పేరిట ప్యానెల్ చర్చలను నిర్వహించారు. ఫిన్ టెక్ చర్చలో ఇండియా బ్లాక్ చైన్



ఫోరం అధ్యక్షుడు ప్రసన్న లోహర్, మాస్టర్ కార్డ్ దక్షిణాసియా అధిపతి అభిషేక్ లాహిరి, డీవీజీ గ్రూపు వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి రాఘవన్ వెంకటేశన్ పాల్గొన్నారు. ఈ చర్చలను కౌటిల్య అసిస్టెంట్ డీన్ (పరిశోధన) డాక్టర్ అమరేంద్ర పాండే సమన్వయం చేశారు. స్థిరమైన భవిష్యత్తుపై జరిగిన చర్చలో క్లైమేట్ ట్రెండ్స్ డైరెక్టర్ ఆర్తి ఖోస్లా, ఏథర్ ఎనర్జీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సుబ్రతా మిత్రా, సస్టైనబిలిటీ సొల్యూషన్ రీసైకల్ లీడ్ డాక్టర్ స్వాతి సింగ్ పాల్గొన్నారు. ఆయా చర్చలలో ప్రధానంగా వాతావరణ మార్పు, పర్యావరణ, సామాజిక పాలన (ఈఎస్జీ) కార్యక్రమం, ఆర్థిక వృద్ధి, సామాజిక సమానత్వం, పర్యావరణ బాధ్యతలను పరిశీలించడంతో పాటు కార్బన్ సుంకాలు, స్థిరమైన వాణిజ్య పద్ధతులు వంటి ప్రపంచ విధానాల గురించి చర్చించారు. ఆర్థిక స్థితిస్థాపకత, ఈఎస్జీ విధానాలు, డిజిటల్ గవర్నెన్స్, కృత్రిమ మేధస్సు (ఏఐ),



జియోపొలిటిక్స్, సమ్మిళిత పాలన వంటి ఇతివృత్తాలపై విద్యార్థులు, పరిశోధకులు, విద్యావేత్తలు పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఇక పాలసీ స్ప్రింట్ లో స్థిరత్వం, పట్టణ పాలన, సాంకేతిక అంతరాయంపై దృష్టి సారించి, వినూత్నమైన, ఆధార సహిత, అందుబాటులోని విధాన ప్రతిపాదనలను రూపొందించారు. అంతేగాక, జట్ల మార్గదర్శకత్వం, నిపుణుల అభిప్రాయం, విధాన అభ్యాసకులతో పరిచయాలను పొందారు. ఈ చర్చలు, చొరవల ద్వారా కార్యాచరణపై లోతైన అవగాహనతో పాటు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే విధాన సిఫార్సులను రూపొందించడానికి ప్రయత్నించారు. ఈ సమావేశం నుంచి వెలువడే ఆలోచనలు భవిష్యత్తు పద్ధతులను తెలియజేస్తాయని, సమ్మిళిత, డేటా-ఆధారిత, స్థిరమైన పాలన చట్రాలను పెంపొందిస్తాయని కేఎస్ పీపీ విద్యార్థులు భావిస్తున్నారు.

# వలిగొండ మండల కేంద్రంలో కార్యాల సేవాపక్ష కార్యక్రమం

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 13.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ సమక్షంలో. భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ కార్యాలయంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బోల్ల సుదర్శన్ సారధ్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం, గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా నిర్వహించ తలపెట్టిన ""సేవా పక్షం "" వలిగొండ మండల కన్వీనర్ కందుల తానేష ఆధ్వర్యంలో. నిర్వహించిన సమావేశంలో సేవా పక్షం కార్యక్రమాల వలిగొండ మండలానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి శ్రీమతి ఆకవరం వైజయంతి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ ఈ పక్ష ఉత్సవాల్లో భాగంగా అన్ని బూతుల్లో, అన్ని గ్రామాల్లో తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా




ఆవిష్కరణలు, మరియు గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా అన్ని గ్రామాల్లో స్వచ్ఛభారత్, ఇతర సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఇలాంటి అనేక కార్యక్రమాలు వలిగొండ మండలంలో చాలా పెద్ద ఎత్తున నిర్వహించాలని వారు కార్యకర్తలకు తెలియజేశారు. ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వారు మాట్లాడారు. ఈ సమావేశంలో వేములకొండ గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో బోల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా పక్షం మండల కో కన్వీనర్లు మందుల లక్ష్మి, పల్లెర్ల నరసింహ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు సిఎన్ రెడ్డి, జిల్లా నాయకులు రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, ఎలిమినేటి వెంకటేశం, ఆనంద్, పుల్లయ్య, రామ నర్సు, మంద నరసింహ వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి లోడె లింగస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు గంగాధరి దయాకర్, మందుల నాగరాజు, మండల కార్యదర్శి ఎదురుగట్ల వెంకటేశం, వివిధ మోర్చాల అధ్యక్షులు రంజిత్ రెడ్డి, రామచంద్రు, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటుపరచకూడదు - ఏఐటీయూసీ

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ , సెప్టెంబర్ 13:( తెలంగాణ పత్రిక)

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా హెచ్చరించారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్లో జరిగిన జిల్లా 3వ మహాసభలో వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన పథకాన్ని ప్రైవేటుకు అప్పగిస్తే అసలు లక్ష్యం నెరవేరదని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు కూడా దీనిపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిందని, ప్రభుత్వం వెంటనే



సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన రూ.10 వేల గౌరవ వేతనం ఇప్పటికీ అమలు చేయకపోవడం తప్పు అని విమర్శించారు. స్లాబ్ రేటును రూ.25గా నిర్ణయించి, నిత్యావసరాలు, గుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. కార్మికులకు పనిభద్రత, గుర్తింపు కార్డులు, ప్రొసీడింగ్ ఆర్డర్లు, డ్రస్ కోడ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య, కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ - వంట కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించి, ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద భీమా, టర్మినల్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. మహాసభలో మున్నా లక్ష్మీకుమారి, వేర్పుల మల్లికార్జున్, నిమ్మటూరి రామకృష్ణ, సత్తెనపల్లి విజయలక్ష్మి, దాసుల పుష్పవతి, ఎన్ ప్రభావతి, పైడిపల్లి లక్ష్మి, షహీన్, మంగ, నర్సమ్మ, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గామ్ దాడి, సింధూర్ ఆపరేషన్ నేపథ్యంలో సెప్టెంబర్ 14న దుబాయ్‌లో జరగాల్సిన మ్యాచ్‌ను రద్దు చేయాలి

-శివసేన రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు హైదరాబాద్ అధ్యక్షులు డాక్టర్ గణేష్ గౌటే

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13

ఆసియా కప్ లో భాగంగా భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ అనుమతి ఇవ్వడంపై శివసేన(%ఖ%) శివసేన పార్టీ రాష్ట్రా కోర్ కమిటీ సభ్యుడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే తీవ్రంగా ఖండించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడాలన్న నిర్ణయం దేశ ప్రజలకు బాధ కలిగించే అంశమని, ఇది అమానుష చర్య అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ఒక లేఖ రాశారు పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల రక్తం ఇంకా ఆరనేలేదు. వారి కుటుంబాల కన్నీళ్లు ఇంకిపోనేలేదు. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటం మానవత్వం లేని చర్య' తన లేఖలో పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటం మన సైనికుల పరాక్రమాన్ని అవమానించడమే కాకుండా, కశ్మీర్ కోసం ప్రాణత్యాగం చేసిన శ్యామప్రసాద్ ముఖర్జీతో సహా ప్రతి అమరవీరుడిని




అగౌరవపరచడమే అవుతుందని ఆయన విమర్శించారు. ప్రధాన మంత్రి, హోంమంత్రిత్వ శాఖ అనుమతి లేకుండా క్రీడా మంత్రిత్వ శాఖ ఇంత పెద్ద నిర్ణయం తీసుకోలేదని దేశభక్తి కలిగిన పౌరుల మనోభావాలనే తాను వ్యక్తపరుస్తున్నానని తెలిపారు. భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతున్నాయని, ఒకవేళ భారతదేశంలో జరిగి ఉంటే బాలాసాహెబ్ ఠాక్రే శివసేన వాటిని అడ్డుకుని ఉండేదని అన్నారు. కేంద్రం హిందుత్వం, దేశభక్తి కంటే పాకిస్థాన్‌తో క్రికెట్‌కే ప్రాధాన్యం ఇస్తూ దేశ ప్రజల మనోభావాలను కాలరాస్తున్నదని మండిపడ్డారు. కేంద్రం నిర్ణయాన్ని శివసేన (యూ) తీవ్రంగా ఖండిస్తోందని . దీని వెనుక బీజేపీకి ఏమైనా ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయా..?' అని ఆయన క్వశ్చన్ చేశారు. 'ఒకప్పుడు రక్తం, నీళ్లు కలిసి ప్రవహించవు అని మీరే అన్నారు. మరి ఇప్పుడు రక్తం, క్రికెట్ కలిసి ప్రవహిస్తున్నాయా..?' అని ప్రశ్నించారు. 'పహల్గామ్ ఉగ్రదాడికి పాల్పడింది పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థే. ఆ దాడి 26 మంది మహిళల నుదుటి సిందూరాన్ని చెరిపేసింది. ఆ తల్లులు, సోదరీమణుల ఆవేదనను మీరు పరిగణనలోకి తీసుకున్నారా..?' అని శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో శివసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ కార్యదర్శి రామ్ పాక మహేష్ కుమార్, రాజేష్ కుమార్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి

- కళాశాల బంద్ కి మద్దతు తెలిపిన యాజమాన్యాలు
- ఈనెల 18 లోగా బకాయిలు చెల్లించాలి
- బంద్ బాటలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్

హుజురాబాద్ సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంటలోని న్యూ మిలీనియం స్కూలు లో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల యాజమాన్యాల సమావేశం నిర్వహించారు.. కొన్ని సంవత్సరాలుగా ఈ స్కూళ్లకు విద్యార్థుల కు రావాల్సిన బకాయిలు పెండింగ్ లో ఉన్న అంశంపై సమావేశం ఏర్పాటు చేశారు. ఇంటర్ మీడియట్, డిగ్రీ కళాశాలల యాజమాన్యాల వలె స్కూళ్లు సహాయ నిరాకరణ బాటలో పయనించాలని నిర్ణయించారు. సుమారు యాభై స్కూళ్ల యాజమాన్యాల పాల్గొన్న ఈ సమావేశంలో అతిథిగా పాల్గొన్న యాదగిరి శేఖర్ రావు హాజరై రెండు రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు.. పాఠశాల దసరా సెలవుల తర్వాత పునః ప్రారంభం కష్టతరం అవుతుందని అన్నారు. బాస్ స్కీమ్ పిల్లల తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుకు నీలు నీడలు కమ్ముకున్నాయని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా సంబంధిన అధికారులు, మంత్రులు ప్రజా ప్రతినిధులు వెళ్లి పాఠశాలలకు రావాల్సిన బకాయిలు చెల్లించే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు.. పాఠశాలలు తిరిగి పునః ప్రారంభం చేయలేని పరిస్థితి ఉందని ఈ నెల 18 తేదీ లోపు బకాయిలు చెల్లించని పక్షంలో తదుపరి కార్యాచరణను విడుదల చేస్తామని అన్నారు. వృత్తి విద్యా కళాశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాలలు వారి కార్యాచరణకు మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రవేట్ స్కూళ్ల యాజమాన్యాల సంఘం పూర్వ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోరం సంజీవ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిపట్ల తిరుపతి రెడ్డి , జమ్మికుంట పట్టణ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివార్ రెడ్డి కరీంనగర్, వరంగల్ జిల్లాల స్కూళ్ళ యాజమాన్యాలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి

పాలకుర్తి/తొర్రూరు, (తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :



సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని పిడిజిలు లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, లయన్ లక్ష్మీనరసింహారావులు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో 16 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శుక్రవారం రాత్రి స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో షీల్డ్, గిఫ్ట్, పత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువులు మన జీవితంలో వెలుగులు నింపే దీపస్తంభం లాంటివారని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి గురువులకు ఉందన్నారు. గురు దేవో భవ అని మన సంస్కృతి చెబుతుందని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ తుమ్మాటి వెంకట్ రెడ్డి, ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న, జిఎల్టి కోఆర్డినేటర్ శారద, కూల్ గ్యాట్ డాక్టర్ పి. కిరణ్ కుమార్, ఆర్ సి దామెర సరేష్, జెర్సీ చిదిరాల నవీన్, రీజినల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్,తమ్మి రమేష్, రమణారెడ్డి, పెరుమాండ్ల రమేష్, డాక్టర్ యాదగిరి రెడ్డి, తమ్మెర వీరభద్ర రావు, మాదారపు వేణుగోపాల్, డాక్టర్ సునీల్, మచ్చ సురేష్, మచ్చ సోమయ్య, నగేష్, చక్రపాణి, సుధాకర్, వేముల రమేష్ ,కిన్నెర పాండు, మున్నూరు కోటయ్య, ఎడ్ల వెంకట్ రెడ్డి, గంగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లిలో బీజేపీ కార్యకర్తలతో కార్యాచరణ సమావేశం

-బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో

తంగళ్ళపల్లి సెప్టెంబర్ 13(తెలంగాణ పత్రిక)





తంగళ్ళపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో కార్యాచరణ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి హాజరయ్యారు. సెప్టెంబర్ 17 వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం మరియు తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని ఆరోజు చేసే కార్యక్రమాల గురించి మండలంలోని పార్టీ నాయకులకు కార్యకర్తలకు కార్యాచరణ గురించి వివరించారు. పార్టీ ఇచ్చినటువంటి కార్యక్రమాలను విజయవంతం చేసే బాధ్యత గ్రామాలలోని కార్యకర్తలపై ఉన్నది అని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి,జిల్లా సోషల్ మీడియా జూకంటి అఖిల్,జిల్లా కోశాధికారి ఆసాని లింగారెడ్డి, తంగళ్ళపల్లి మండల ప్రధాన కార్యదర్శిలు ఇటికల రాజు, కోసిని వినయ్,ఉపాధ్యక్షులు రెడ్డిమల్ల ఆశీర్వాద్, కొడం భవిత,ఇటికల మహేందర్,బూత్ అధ్యక్షులు కర్నె గణేష్,కరెండ్ల రవీందర్ రెడ్డి, బోల్గం భాస్కర్,బక్కశెట్టి రాజేందర్, అమరగొండ రాజు,గోనపెల్లి శ్రీనివాస్, కందుకూరి మహేశ్,సామల బాల మల్లేశం,బోయిని రాజు,శేఖర్,సిరిసిల్ల శ్రీనివాస్,జిందం సంతోష్,మ్యాకల సురేష్,కాళి చరణ్,నాగుల శ్రీనివాస్, ఉమ్మరెడ్డి అరవింద్ రెడ్డి,బొజ్జ అజయ్, బొజ్జ తిరుపతి, మైలారం మహేష్, తిరుపతి రెడ్డి,పిట్టల దేవరాజు, పిట్టల పరశురాం, కొట్టే రాజిరెడ్డి,రావుతూ శ్రీనివాస్,ఎస్ కే సాభిర్,గొట్టం సందీప్, శ్రీనివాస్,పాండాచారి,అడిగొప్పుల శంకర్,బరిగాల రాజు,రాములు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తన చిత్తశుద్ధి కాపాడుకోవాలి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 13



ఈరోజు జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాప భీతి కాదు పదవి పోతుందనే భయంతోనే ఫిరాయింపు ఎమ్మెల్యే లు అబద్దాలు ఆడుతున్నారు. కేటీఆర్ ఎమ్మెల్యేల చోరి అంటూ ఎక్స్ లో పెట్టిన పోస్ట్ పై రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి. రాజ్యంగం పట్టుకొని ప్రజాస్వామ్యం అంటూ రాహుల్ గాంధీ దేశంలో తిరగడం కాదు తెలంగాణ లో తిరగాలి. రాజీవ్ గాంధీ ఆకాంక్షలకి రేవంత్ రెడ్డి తూట్లు పొడుస్తుంటే సోనియా, రాహుల్ మౌనం వహించడం దుర్మార్గం. గాంధీలా పార్టీలో గాడ్సే లాగ రేవంత్ రెడ్డి పాలన ఉంది. అభివృద్ధి ముసుగులో ఫిరాయింపులకు దారి తెరిచారు. నమ్మి ఓట్లేసిన ప్రజలను వంచించి, నమ్మిన పార్టీని,నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచారు. అనర్హత నీడలో అంతులేని భయంతో అబద్దలతో ఫిరాయింపు ఎమ్మెల్యే లు కాలం గడుపుతున్నారు. నిజం ఎప్పటికి దాగదు ఎన్నటికో ఒకనాడు పాపం పండక మానదు. పదవి గండం రాగానే బీఆరెస్ లో ఉన్నామని బుకాయిస్తున్నారు. పార్టీ మారి ప్రజలకు చేసిన సంక్షేమమేంటో, ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏంటో, తెచ్చిన నిధులు ఎన్నో శ్వేత పత్రం విడుదల చెయ్యాలి. ఫిరాయింపు ఎమ్మెల్యే ల విషయంలో స్పీకర్ తన నైతికత చిత్త శుద్ధిని కాపాడుకోవాలి. స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారి, తాము పార్టీ మారలేదు,అభివృద్ధి కోసం ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నాం అని మాట్లాడ్డం విడ్డురం. అన్ని నియోజకవర్గం లను ఒకేలా చూడడం ప్రభుత్వం బాధ్యత. ఆ మాత్రం అయినా అటు ప్రభుత్వం కు, ఇటు పార్టీ ఎమ్మెల్యే లకు తెలియకపోవడం విచారకరం. అభివృద్ధి నిరంతర ప్రక్రియ.. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన చెయ్యాల్సిందే,అలాంటప్పుడు పార్టీ మారడం వెనుక దురుద్దేశం తప్ప, అభివృద్ధి ఆలోచన ఎక్కడ ఉంది? అర్ధరాత్రి దొంగల్లా పార్టీ మారి నేను పార్టీ మారలేదని, ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నాని బుకయించడం ఏంటో ప్రజలకు అర్థం కావడం లేదు. స్థానిక ఎమ్మెల్యే పార్టీ మారారాని,స్థానిక కాంగ్రెస్ నేతలు గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం చేశారు. దేశం మొత్తం ఫిరాయింపు ఎమ్మెల్యే ల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బంది చూసింది. అయినా దేవుని కండువా, మూడు రంగుల జెండా అని మాట్లాడ్డం సిగ్గు చేటు. కరీంనగర్ మీటింగ్ లో పాడి కౌశిక్ రెడ్డి లోకల్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ని నీలదీస్తే నేను కాంగ్రెస్ లోనే ఉన్న మాట్లాడాడు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకుంటామన్నాడు. ఇంకా కూడా అతను ప్రభుత్వం తో పనిచేస్తున్న అని బుకయిస్తున్నాడు. రాజ్యాంగం పై దేశ అత్యున్నత న్యాయస్థానం పై పూర్తిగా విశ్వాసం ఉంది. న్యాయం గెలుస్తుందని విశ్వసిస్తున్నాం. ప్రజా క్షేత్రంలో ఫిరయింపు ఎమ్మెల్యే లకు గుణపాఠం తప్పదు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ అర్బన్ మరియు రాయికల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు తుమ్మ గంగాధర్ బర్కం మల్లేష్ మాజీ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సాగి సత్యం రావు ఐయిల్నేని వెంకటేశ్వర్ రావు చింత గంగాధర్ ప్రసాద్ మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్ ఎల్లా రాజన్న గంగారం లక్ష్మణ్ రావు బి ఆర్ ఎస్ నాయకులు నక్క గంగాధర్ కిషోర్ అనంతుల గంగారెడ్డి అనురాధ సాగర్ రావు హరీష్ సన్నిత్ రావు గాజుల శ్రీనివాస్ జూనెద్ గంగిపిల్లి వేణు మాధవ్ ప్రణయ్ భగవాన్ బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ మామిళ్లగూడెం బ్రాంచ్‌లో హిందీ దివస్ ఘనంగా నిర్వహించారు



ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక

శ్రీ చైతన్య స్కూల్ మామిళ్లగూడెం బ్రాంచ్‌లో హిందీ దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఫ్యాన్సీ డ్రెస్సుల్లో పాల్గొని కవితలు, పాటలు, నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు హిందీ భాష ప్రాధాన్యతపై ప్రసంగించి, విద్యార్థులను ప్రోత్సహించారు. మంచి ప్రదర్శన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేయగా, హిందీ ఫ్యాకల్టీ సభ్యులను సన్మానించారు. ఆనందభరిత వాతావరణంలో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, ప్రిన్సిపల్ నీరజ, కోఆర్డినేటర్ కృష్ణారావు ,డీన్ ఉమా , ప్రైమరీ ఇంచార్జ్ రేణుక ,హిందీ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఏఆర్ క్యాప్చర్స్ "ఫోటోగ్రఫీ" ని ప్రారంభించిన ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13:

జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరినగర్ అభిషేక్ రెడ్డి, జి.రాకేష్ ల అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన "ఏ.ఆర్.క్యాప్చర్" స్టూడియో ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనలోని భావాలకు భాష్యం చూపే కళ "ఫోటోగ్రఫీ" అని, యువకులు అభిషేక్ రెడ్డి, రాకేష్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ "ఏ.ఆర్. క్యాప్చర్స్" మరిన్ని శాఖలకు విస్తరిస్తూ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మాధవరం రోజాదేవి రంగారావు, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు మల్లేష్ గౌడ్, అజమ్, మెట్ల శ్రీను, శశిధర్, బండ మహేందర్, వెంకటేష్, యాదగిరి, అమర్నాథ్, లక్ష్మణ్ బక్క, బిఎస్ఆర్ నాని, సయ్యద్ సాజిద్, మనోజ్, విఘ్నేష్, ఖయ్యూమ్, మహిళల నాయకురాలు త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

# ట్రోఫీ ఆవిష్కరించిన వెలిచాల

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13:



కరీంనగర్ లోని రేకుర్తి శ్రీ మహాలక్ష్మి గార్డెన్స్ లో నేడు నిర్వహించనున్న సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల ప్రారంభానికి రావాలని కరాటే పోటీల నిర్వాహకులు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావును ఆహ్వానించారు. ఈ మేరకు కొత్తపల్లిలోని వెలిచాల ప్రజా కార్యాలయంలో రాజేందర్ రావును శనివారం సాయంత్రం కలిసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. కరాటే పోటీల ప్రారంభ కార్యక్రమాన్ని తప్పకుండా వస్తానని రాజేందర్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరాటే పోటీల ట్రోఫీని రాజేందర్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుడికి వెలిచాల రాజేందర్ రావు పరామర్శ

కరీంనగర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13:



అనారోగ్యంతో బాధపడుతున్న సాక్షి రిపోర్టర్ భాస్కర్ ను శనివారం సుభాష్ నగర్ లోని ఆయన ఇంట్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యానికి సంబంధించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాజేందర్ రావు భాస్కర్ కు సూచించారు. రాజేందర్రావు వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వర్ష వాస్

వాంకిడి, సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):-



వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో 34 వ వర్ష వాస్ లో భాగంగా 64 వ రోజు శుక్రవారం భంతే భరధ్వాజ్ ద్వారా బుద్ధుడు మరియు అతని ధర్మంపై ప్రవచనం చేశారు. ఈ ప్రవచనానికి మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం, సిద్ధార్థ యువజన సంఘం. మరియు రమాబాయి మహిళా మండలి సంఘం నాయకులు హాజరయ్యారు.

# యూరియా దొరకక రైతు ఆత్మహత్య ప్రయత్నం

**-యూరియా కోసం తిరిగి తిరిగి మనస్థాపానికి గురై గడ్డి మందు తాగిన రైతు**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో మల్లెల నరసయ్య అనే రైతు తాను, పది ఎకరాలు వ్యవసాయం చేస్తున్నాడు. సరైన సమయానికి యూరియా వెయ్యాలని మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పొగళ్లపల్లికి, కొత్తగూడ సబ్ సెంటర్ కి తిరిగి, తిరిగి దొరకటం లేదని చివరికి పంట ఎర్రబడుతుందని, సాగు చేసిన పొలం దగ్గరికి వెళ్లి, ఈసారి వ్యవసాయం చేయడం వల్ల పెట్టుబడి కూడా రాదనే మనస్థాపంతో, గడ్డి మందు తాగాడు. విషయం తెలుసుకున్న స్థానికులు హుటా హుటిన అంబులెన్స్ లో కొత్తగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. తదానంతరం మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఘనంగా ఎంపీ ఆర్ కృష్ణయ్య పుట్టినరోజు వేడుకలు



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తిరుమలాయపాలెం, ఎంపీ ఆర్ కృష్ణయ్య 71వ పుట్టినరోజు వేడుకలు జిల్లా కార్యాలయంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్లు సాధించేవరకు విద్యా ఉద్యోగాల్లో మన వాటా మనకు వచ్చే వరకు పార్లమెంటులో బిల్లు పెట్టి రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. పిండిప్రోలు రామమూర్తి మాట్లాడుతూ ఓబీసీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు కార్యక్రమంలో రుద్ర ప్రదీప్, అనుముల సోమయ్య, చెన్నోజు పుల్లయ్య, పోతగాని రమణకుమార్, అనసూరి చంద్రశేఖర్, మొరం పాపారావు, జక్కుల ప్రకాష్, యాదవ్ ఆకుల సురేష్, గూడూరు హరీష్, గణేష్, రసూల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ బర్త్ డే సందర్భంగా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

**-యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మాస శ్రీనివాస్**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



భారత ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సెప్టెంబర్ 17 సందర్భంగా అక్టోబర్ 2 వరకు 15 రోజుల పాటు నిర్వహించవలసిన సేవ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ పేర్కొన్నారు బిజెపి జాతీయ పార్టీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర శాఖ సూచనలతో శనివారం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నలమాస శ్రీనివాస్ పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాలు, చిత్రాలేఖనం, స్వచ్ఛ భారత్, నమో మారథాన్, దివ్యాంగులకు సన్మానం, అక్టోబర్ 02 న మహాత్మా గాంధీగారికి, లాల్ బహదూర్ శాస్త్రి గారికి నివాళు లు అర్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండా శ్రీనివాస రెడ్డి, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి మండలం ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, వీరభద్రం సందీప్ శరత్ సంతోష్ మహేష్ తదిదారులు పాల్గొన్నారు.

# అడవి పందులతో పంటల నాశనం

తెలంగాణ పత్రిక, జిల్లా ఆర్సి తుడుం జీతేందర్ సెప్టెంబర్13:



జన్నారం మండలం ధర్మారం గ్రామంలోని గోండు గూడెం కు చెందిన వెడమ మారుతి సాగుచేసిన మొక్కజొన్నతోట శుక్రవారం రాత్రి అడవి పందులు ధ్వంసం చేశాయి. బాధితుడు మాట్లాడు తూ.. రెండు ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగుచేశానని, శుక్రవారం రాత్రి మొక్కజొన్న పంటకు ఆలస్యంగా వెళ్లాను అప్పటికే అడవిపందులు ఎకరం మొక్కజొన్న పంటను నాశనం చేశాయని అప్పులు చేసి పంట సాగు చేశానని వాపోయారు. దీంతో రూ. ఒక లక్షకు పైగా నష్టం జరిగిందన్నారు. ఇట్టి విషయము పై సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే అశోక్, టిఏజిఎస్ జిల్లా నాయకుడు ఎస్కే అబ్దుల్లా తెలుసుకొని పంట వద్దకు వెళ్లి పరిశీలించరు. ఈ సమస్యపై ఫారెస్ట్ అధికారులు మోకాపై వచ్చి పరిశీలించి ఎడమ మారుతికి తగు నష్టపరిహారం ఇవ్వాలని వారు అధికారులను కోరారు.

# వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్ పెంచాలి

నార్సింగి సెప్టెంబర్ 14 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శనివారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు 2000 పెన్షన్ ను 40000 పెంపు చేస్తామని అట్లాగే 4000 పెన్షన్ 6000 లకు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు పెంచకుండా విషయంలో మౌనం వహించడం ప్రభుత్వానికి తగదని అన్నారు.రాష్ట్రంలో 50లక్షల పైగా పెన్షన్ దారులు ఉన్నప్పటికీ పెన్షన్ పై ఆధార ఆధార పడే జీవనం కొనసాగిస్తున్న కుంటుంబాలు చాలావరకు ఉన్నాయిని తెలిపారు. అట్లాగే పది సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న వృద్ధుల,వింతంతు, ఒంటరి మహిళ, బీడి కార్మీకులు, చేనేత,గీత కార్మికులు,వికలాంగులు పెన్షన్లు వెంటనే మంజూరి చేయాలిని డిమాండ్ చేశారు.అనంతరం నూతన మండల వికలాంగుల కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్ర మంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుమార్,మహిళ అధ్యక్షురాలు స్వరూప,ఎమ్మార్పీఎస్ నార్సింగి మండల అధ్యక్షులు చిగుల్లపల్లి ప్రభాకర్,మండల ఇంచార్జ్ బోడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో మండల అధికారులు విఫలం

**-చట్టాల అవగాహన లోపమే ఈ కుల వివక్ష కి కారణం**

**-ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు**

వాంకిడి ,సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక):-



ప్రతినెల నిర్వహించే పౌర హక్కుల దినోత్సవాన్ని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడంలో మండల అధికారులు విఫలం అయ్యారని ,స్థానిక అధికారులు పకడ్బందీగా ఎస్సీ ఎస్టీ చట్టాల గూర్చి ప్రజలకు తెలుపక పోవడంతోటే నేటికీ కొన్ని గ్రామాలలో కుల రక్కసి బుసలు కొడుతుందని ఆసిఫాబాద్ జిల్లా ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం చిన్న బెండార అంగన్వాడి టీచర్ ఇగరపు లక్ష్మి పట్ల గత ఐదు సంవత్సరాలుగా జరుగుతున్నా కుల వివక్షపై వారు మాట్లాడారు. జిల్లా కలెక్టర్,ఎస్పీ లు ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవాన్ని అంటరానితనం నేటికి నెలకొన్న గ్రామాలలో పకడ్బందీగా నిర్వహించాలని చెబుతున్నప్పటికీ స్థానిక అధికారులు సక్రమంగా నిర్వహించడం లేదని వారు తెలిపారు. దీన్ని బట్టి చూస్తే ప్రజలకు అవగాహన కల్పించడంలో స్థానిక అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారని చెప్పడానికి మంచి ఉదాహరణ అని పేర్కొన్నారు.ఉన్నత అధికారులు ఆదేశించినట్లు మండల అధికారులు పౌర హక్కుల దినాన్ని పకడ్బందీగా ఏర్పాటు చేసి, అట్రాసిటీ చట్టాలను ప్రజలకు అవగాహన కల్పిస్తే ఈ రకమైన వివక్ష దూరం అవుతుందని వారు వెల్లడించారు. స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులను, కమిటీ సభ్యులను ఆహ్వానించ కుండా తూతూ మంత్రంగా పౌర హక్కుల దినాన్ని నిర్వహించడమే దీనికి ప్రధాన కారణమని కమిటీ సభ్యులు అన్నారు. చట్టాలపై అవగాహన లేని నిరక్షరాస్యులు మాత్రమే కుల వివక్ష చూపుతున్నారని, అలాంటి వారికి రెవిన్యూ ,పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు కమిటీ సభ్యులు కలిసి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి , మండల స్థాయి అధికారుల చేత జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రతినెల నిర్వహించే పౌర హక్కుల దినాన్ని పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రేగుంట కేశవరావు, అశోక్ మహల్కార్, గోపాల్ నాయక్, ఇగరపు గణేష్, శ్యామ్ రావు దొండుజి దుర్గేలు పాల్గొన్నారు.

# మహావీరయోధుడు “సోయబ్ ఉల్లాఖాన్” కి ఘన నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు

**-బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి**

**-బిజెపి జిల్లా కన్వీనర్ నున్న రవికుమార్**

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామంలో బీజేపీ నేతలు మహావీరయోధుడు సోయబ్ ఉల్లాఖాన్ కి ఘనంగా నివాళులు అర్పించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పరాక్రమంగా పోరాడి ఇమ్రోజ్ పత్రిక ద్వారా ప్రజల్లో చైతన్యం నూరిపోసిన మహావీరయోధుడు సోయబ్ ఉల్లాఖాన్ జన్మస్థలమైన సుబ్లేడు గ్రామంలోని ఆయన విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి గౌరవం తెలియజేశారు. సెప్టెంబర్ 17న కేంద్రం అధికారికంగా నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవానికి ముందుగా రాష్ట్రవ్యాప్తంగా వీరయోధుల స్మారక స్తూపాలను సందర్శించే కార్యక్రమంలో భాగంగా ఈ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా కన్వీనర్ నున్న రవికుమార్ బిజెపి నాయకులు కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయ రెడ్డి డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు రవి రాథోడ్ వీరు గౌడ్ హట్యా నాయక్ గడ్డం వెంకటేశ్వర్లు నకిరికంటి భద్రం మేగడ గోపి ఇందూరి మహేష్ ఉపేందర్ రెడ్డి నల్లగట్టు ప్రవీణ్ షరీఫుద్దీన్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు . జిల్లా కన్వీనర్ నున్నా రవికుమార్ (పాలేరు బీజేపీ మాజీ అసెంబ్లీ అభ్యర్థి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు సుబ్లేడు గ్రామ ప్రజలు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయాల ముట్టడిని విజయవంతం చేయాలి

నంగునూరు, సెప్టెంబరు 13(తెలంగాణ పత్రిక):




ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్ పీఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 15 వ తేదీన తహశీల్దారు కార్యాలయం ముట్టడి మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వీహెచ్ పీఎస్ మెదక్ ఉమ్మడి జిల్లా నాయకుడు కట్కూరి యాదయ్య, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు దేవులపల్లి బాలరాజు ఎమ్మార్పీఎస్ మండలం ఇన్చార్జ్ ఆరెపల్లి కనకయ్య కోరారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు చేయూత పెన్షన్ల పెంపు అమలు చేయకపోవడం దారుణమన్నారు. దీనికి నిరసనగా తహశీల్దారు కార్యాలయం ముట్టడి, మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని వీ హెచ్ పీ ఎస్, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీని నెరవేర్చక పోవడం దారుణమని అన్నారు. తక్షణమే వికలాంగులకు రూ.6,000లు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత, గీత, బీడీ కార్మికులకు రూ.4,000లు, కండరాల క్షీణత వ్యాధి కలిగిన వికలాంగులకు రూ.15 వేల పెన్షన్లు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దేవులపల్లి భూమయ్య దేవులపల్లి హరిబాబు దేవులపల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాగులో చిక్కుకున్న కూలీలు

**- గాలింపు చేపట్టిన పోలీసులు**

**- ఇరువురు గల్లంతు**

(తెలంగాణ పత్రిక):

వ్యవసాయ పనులకు వెళ్ళిన ఆరుగురిలో నలుగురు వాగులో చిక్కుకొని ఇరువురు ఒడ్డుకు చేరుకోగా ఇరువురు గల్లంతు అయ్యారు. స్థానికులు కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కావడి గుండ్ల పంచాయితీ గోపన్నగూడెం - కావడిగుండ్ల మధ్య వాగు లో గుబ్బల మంగమ్మ వాగు వంతెన దిగువ భాగం లో శనివారం పత్తి సాగులో పనిచేస్తుండగా ఉధృతంగా వచ్చిన వరదలో నలుగురు మహిళా కూలీలు కొట్టుకు పోయారు.ఇందులో ఇరువురు ఒడ్డుకు చేరుకోగా ఇరువురు గల్లంతు అయ్యారు. ఆంధ్రప్రదేశ్,జీలుగుమిల్లి పూచిక పాడు గ్రామానికి చెందిన పాలడుగుల చెన్నమ్మ,పచ్చితల వరలక్ష్మి మరో నలుగురితో కలిసి మొత్తం ఆరుగురు తెలంగాణ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కావడి గుండ్ల పంచాయితీ చెన్నాపురం కూలి పనులకు వచ్చి తిరిగి వెళుతుండగా ఘటన చోటుచేసుకుంది. మొత్తం నలుగురు కొట్టుకు పోగా క్షేమంగా ఇద్దరు బయటపడ్డారు.గల్లంతయిన చెన్నమ్మ, వరలక్ష్మి ఆచూకీ కోసం ఆంధ్రప్రదేశ్ జీలుగుమిల్లి,తెలంగాణ అశ్వారావుపేట పోలీస్ లు గాలింపు చర్యలు చేపట్టినట్లు అశ్వారావుపేట ఎస్.హెచ్.ఓ యయాతి రాజు తెలిపారు.

# నిద్రలోనే చనిపోయిన 19 మంది స్టూడెంట్స్

(తెలంగాణ పత్రిక):

మయన్మార్‌లో అంతర్గత ఘర్షణలకు 19 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం రాత్రి రఖై రాష్ట్రంలోని క్యాక్తాలో రెండు ప్రయివేట్ స్కూళ్లపై డ్రోన్ల దాడి జరగడంతో 19 మంది స్టూడెంట్స్ నిద్రలోనే కన్నుమూశారు. 22 మంది గాయపడినట్లు అరాకన్ ఆర్మీ తెలిపింది. డ్రోన్లతో బాంబులను జారవిడిచారని, ఇది మయన్మార్ మిలిటరీ పనేనని ఆరోపించింది. కాగా కొన్నాళ్లుగా అరాకన్ ఆర్మీ, మయన్మార్ మిలిటరీ మధ్య ఘర్షణ జరుగుతోంది.

# మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా బీఎన్ఐ అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో ప్రారంభం

- 200 పైగా ఎంఎస్ఎంఈల ఉత్పత్తులు, సేవలు ప్రదర్శన
- దేశ, విదేశాల నుంచి సందర్శకుల ఆగమనం
- రెండు రోజులలో ఇరవై వేల మంది వచ్చే అవకాశం

రాజేంద్ర నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 13,తెలంగాణ పత్రిక.





ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార నెట్వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ అయిన బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) ఆధ్వర్యంలో శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో 'బీఎన్ఐ వాంటేజ్ గోనాట్ 2025' పేరుతో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ ఎక్స్‌పోను పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఇది తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో, సెమినార్ అనవచ్చు. ఈ కార్యక్రమాన్ని బీఎన్ఐ హైదరాబాద్ నిర్వహిస్తోంది. రెండు రోజులు జరిగే ఈ ఈవెంట్ పారిశ్రామికవేత్తలు, పరిశ్రమ నాయకులు, వ్యాపార దృక్పథం కలిగిన వ్యక్తులను ఒకే వేదికపై చేర్చింది. ఇప్పుడు ఐదో ఎడిషన్‌లోకి ప్రవేశించింది. హైదరాబాద్‌లో బీఎన్ఐ 13 ఏళ్ల సేవా ప్రయాణాన్ని సూచిస్తోంది. ఈ గోనాట్ 2025కు భారత్, మధ్య ప్రాచ్య దేశాలు, పొరుగు దేశాల నుంచి ఇరవై వేలకు పైగా సందర్శకులు రానున్నారు. 200 పైగా ఎంఎస్ఎంఈలు తమ విభిన్న ఉత్పత్తులు, సేవలను ప్రదర్శిస్తూ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద బీఎన్ఐ రీజియన్ గా నిలిచిన బీఎన్ఐ హైదరాబాద్, 400 పైగా పరిశ్రమల్లో 4,000 పైగా వ్యాపార యజమానులను కలిగి ఉండడం ద్వారా తన విశిష్టమైన స్థానాన్ని కలిగి ఉంది. మంత్రి శ్రీధర్ బాబు ఎంఎస్ఎంఈ భవిష్యత్తు, దేశ నిర్మాణంలో వాటి పాత్ర, ఈ రంగాన్ని బలపరచేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై డైనమిక్ ఫైర్‌సైడ్ చాట్ రీజియన్ గా పాల్గొన్నారు. ప్రముఖులు లీడ్ ఆర్ బ్లీడ్ పుస్తక రచయిత, క్వాంటమ్ లీప్ లెర్నింగ్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు రాజీవ్ తల్రేజా, జూహెూ కార్పొరేషన్ ఇంజినీరింగ్, బిజినెస్ సొల్యూషన్స్ డైరెక్టర్, జూహెూ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు రాజేంద్రన్ దండపాని, జెట్ సెట్‌గో ఏవియేషన్ సహ వ్యవస్థాపకురాలు, సీఈఓ కనికా తెక్రివాల్ తమ అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ ఇది కేవలం ఒక ఎక్స్‌పో మాత్రమే కాదన్నారు. ఇది సహకారాలకు జన్మనిచ్చే, ఆలోచనలకు రెక్కలు విప్పే ఎకోసిస్టం అన్నారు. ఈ వేదిక వందల వేల ఎంఎస్ఎంఈలు తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి, తమ పరిధిని విస్తరించడానికి సహాయపడిందని తెలిపారు. గోనాట్ 2025లో ఈ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనున్నామని చెప్పారు. సరైన అవకాశాలతో, పెద్ద కలలతో గ్లోబల్ స్టేజ్‌లో నిలబడే అవకాశాన్ని అందించడం మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో బేకింగ్, ఫొటోగ్రఫీ, ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియర్ స్టైలింగ్, అడ్వర్టైజింగ్, ఫుడ్ ఇన్నోవేషన్ వంటి విభాగాల్లో చాప్టర్ కాంటెస్టులు, వ్యక్తిగత పోటీలు సృజనాత్మకతతో సందడిగా సాగాయి. 121 కాన్‌క్లేవ్ పారిశ్రామికవేత్తలకు తమ ఆలోచనలను పంచుకోవడానికి, అవకాశాలను అన్వేషించడానికి ఒక ప్రీమియం వేదికగా నిలిచింది. మొదటి రోజు అజీమ్ బనాత్వాలా స్టాండ్-అప్ కామెడీ ఆకట్టుకుంది. ఉత్తమ ప్రతిభావంతులకు అవార్డ్స్ అందించారు. రెండో రోజు డీజే పరామా సంగీతంతో గ్రాండ్ ఫినాలే గాలా జరగనుంది. అనంతరం బీఎన్ఐ మూల సిద్ధాంతమైన 'గీవర్స్ గెయిన్' ప్రతిబింబించేలా అవార్డులు అందజేయనున్నారు. బీఎన్ఐ వంటేజ్ గోనాట్ 2025కి శ్రీ ఆదిత్య వాంటేజ్ రీగల్ రెసిడెన్సెస్ టైటిల్ స్పాన్సర్గా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమానికి కో-స్పాన్సర్లు ఓపీపీఈఐఎన్, పోకర్ణా లిమిటెడ్, లియో పాకర్స్ - మూవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గోల్డ్ స్పాన్సర్గా ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్ఐ హైదరాబాద్ ఏరియా డైరెక్టర్ టీ సతీష్ కుమార్, శ్రీ ఆదిత్య కెడియా రియల్టర్స్ ఎల్ఎల్పీ విష్ణు కుమార్ కెడియా, ఓపీపీఈఐఎన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అల్లూరి శ్రీనివాస్ రాజు, క్వాంట్రా క్వార్ట్జ్ చైర్మన్ - మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ చంద్ర జైన్, లియో పాకర్స్ - మూవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రద్ధా షా తదితరులు పాల్గొన్నారు. ఎన్ఐ గురించి బీఎన్ఐ అనేది నాలుగు దశాబ్దాల పురాతన, ప్రపంచంలో అతి పెద్ద వ్యాపార నెట్‌వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ. 76 దేశాల్లో 3.45 లక్షల సభ్యులతో ఉంది. కేవలం గత 12 నెలల్లోనే సభ్యుల మధ్య 17.2 మిలియన్ రిఫరల్స్ ఉత్పత్తి అయ్యాయి. గీవార్స్ గెయిన్ బీఎన్ఐ ప్రధాన ఉద్దేశం. ఇది సభ్యులకు నెట్‌వర్క్ చేయడం, సహకారం, జ్ఞానాన్ని పంచుకోవడం, ముఖ్యంగా వ్యాపార రిఫరల్స్ పొందే అవకాశాన్ని అందిస్తుంది. బీఎన్ఐ భారతదేశంలో 19 ఏళ్ల చరిత్ర కలిగి ఉంది. దేశంలోని 131 నగరాల్లో 68,904 సభ్యులు ఉన్నారు. బీఎన్ఐ హైదరాబాద్ 12 ఏళ్ల క్రితం ప్రారంభమైంది.

# వాడవాడల్లో బొడ్డెమ్మ పండుగ

చిగురుమామిడి,సెప్టెంబర్13 (తెలంగాణ పత్రిక):



మండలంలోని 17 గ్రామాలలో వాడవాడలో బొడ్డెమ్మ పండుగ ఘనంగా బాలికలు అమ్మాయిలు శనివారం ఘనంగా నిర్వహించారు తెలంగాణ ప్రాంతంలో బొడ్డెమ్మ పండుగకు ఒక విశిష్టమైన ప్రాధాన్యత ఉన్నది బతుకమ్మ పండుగకు ముందుగా బాలికలు ఆడుకునే పండుగే బొడ్డెమ్మ, తెలంగాణ ప్రాంతంలో కనిపించే ఈ వేడుకలు గ్రామీణ ప్రాంతంలోని గోచరించడం ఒక ప్రత్యేకత బతుకమ్మ బిడ్డగా బొడ్డెమ్మను కొలుస్తారు భాద్రపద శుద్ధ సప్తమి రోజు నుండి అమావాస్య వరకు 9 రోజుల పాటు బొడ్డెమ్మ పండుగ వేడుకలను జరుపుకుంటారు.ఈ సంవత్సరం సెప్టెంబర్ 13వ తేదీ నుండి శనివారం రోజున ప్రారంభమై 21వ తేదీ ఆదివారం వరకు ఈ వేడుకలు జరగనున్నాయి చెక్క పీట పైన పుట్టమన్ను అలాగే చెరువులో తీసుకువచ్చిన మట్టితో ఐదు సోపానాల వరకు వలయకారముగా పేర్చి,ఇంటి ముందుఎర్ర మన్ను తోఅలికి బియ్యపు పిండితో ముగ్గులు వేసి పసుపు కుంకుమలతో అలంకరించి ఆపైన గౌరమ్మను పెట్టి పువ్వులు ఉంచి పూజ చేస్తారు సాయంత్రం వేళలో ఇంటిముందు లేక దేవాలయాల్లో పెళ్లి కాని అమ్మాయిలు బాలికలు ఈ బొడ్డెమ్మను ఆటపాటలతో ఆడుకుంటారు బతుకమ్మ పాటల వల్లే ఉన్న బొడ్డెమ్మ పేరును జోడిస్తూ వలయాకారముగా తిరుగుతూ లయబద్ధంగా పాడుతూ ఆనందో ఉత్సవాలతో గడుపుతారు బొడ్డెమ్మ బొడ్డెమ్మ కోల్ బిడ్డలఎందరేకోల్ ఎందరే,కోల్, అంటూ పాడుతారు 9 రోజులు బొడ్డెమ్మ ఆటలను ఆడి యధావిధిగా చెరువులో నిమజ్జనం చేస్తారు,ఆ తర్వాత బతుకమ్మను పేర్చుతారు ఈ బతుకమ్మ వేడుకలను పెండ్లి అయినా మహిళలు జోరుగా సంబరంబుగా జరుపుకుంటూ ఉండగా బొడ్డెమ్మ వేడుకలు బాలికలు జరుపుకోవడానికి ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు బొడ్డెమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్న బాలికలకు చక్కటి వరుడు లభిస్తాడన్నది గ్రామీణ ప్రాగాడ విశ్వాసం.

# సంగారెడ్డి లోక్ అదాలత్ లో 4 3 3 4 కేసులు పరిష్కారం

సంగారెడ్డి సెప్టెంబర్ 13 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి






సంగారెడ్డి జిల్లా కోర్టులో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవాని చంద్ర అధ్యక్షతన 4 334 కేసులు పరిష్కరించబడ్డాయి. క్రిమినల్ కాంపౌండ్ కేసులు 3850, సివిల్ కేసులు 22, మోటార్ వాహనాల కేసులు 21, ఫ్రీ లిటిగేషన్ కేసులు 40, బ్యాంకు రికవరీ కేసులు 58, సైబర్ క్రైమ్ కేసులు 93, మరియు విద్యుత్ సౌర్యం కేసులు 238 పరిష్కరించబడ్డాయని ఆమె తెలిపారు. ఒక జిల్లా సంబంధించిన కోర్టులో శనివారం జరిగినటువంటి లోక అద్దాల కార్యక్రమంలో ఒకటే రోజు 4334 కేసులు పరిష్కారం కావడం గర్వకారణం అని ఆమె తెలిపారు. ఇందులో పేదవారుగాని ధనికులు గాని ఉన్న వారు తిరగడం కేసుల కోసం కోటల చుట్టూ పోలీస్ స్టేషన్లో చుట్టూ తిరగడం తప్పిందని ఇలాంటి పరిష్కారాలు ఎప్పుడైనా లోక అదాలత్లో చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుంది కాబట్టి ఏదైనా పరిష్కార చేసుకోవాలనుకుంటే చేసుకోవచ్చని ప్రభుత్వ స్థలాలతో లాయర్ సలాలతో కానీ పోలీస్ స్టేషన్ సలహాలతో గానీ సమస్యలను తొందరగా పరిష్కారం చేసుకుంటే జీవితాలు బాగుపడతాయని ఆమె తెలిపారు. ఈ కేసులైనా పరిష్కారానికి మార్గాలు ఉంటాయని అలాంటప్పుడు అందరూ వాటిని పరిష్కరించే విధంగా నడుచుకోవాలని ఆమె సూచించారు.

## వెంకటాపురం(నూగురు) మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి అత్యవసర సమావేశంలో,పాల్గొన్న, వావిలాల స్వామి, మాదిగ,

(తెలంగాణపత్రిక)సెప్టెంబర్ 13,జిల్లా బ్యూరో, వెంకటాపురం( నూగురు)



విహెచ్పిఎస్ మండల కన్వీనర్ మడప రాంబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించగా ఈసమావేశానికిముఖ్యఅతిథిగా వావిలాల స్వామి మాదిగ, వాజేడు,(నూగురు) వెంకటాపురం మండలాల ఇన్చార్జి హాజరై మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి దేశాల మేరకు ఈ నెల 15వ తారీకు రోజున వృద్ధులు వితంతువుల వికలాంగుల చేయూత పెన్షన్ల దారుల ఎమ్మార్వో కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయుటకు వాజేడు మరియు నూగురు వెంకటాపురం మండలాలలోని వృద్ధులు వితంతువులు మరియు వికలాంగుల లందరూ హాజరై వారికి జరుగుతున్న అన్యాయాన్ని నిలదీస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయూదార్ల పెన్షన్ పెంచుతామని వారి ఎన్నికల మేనిఫెస్టో పెట్టడం జరిగింది . ఈ సమస్యకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15 తారీకు రోజున ఎమ్మార్వో కార్యాలయాల ముందు ముట్టడి కార్యక్రమాన్నికీ హాజరై విజయవంతం చేయాలని పెన్షన్ దారుల అందర్నీ విజ్ఞప్తి చేస్తున్నాము,కార్యక్రమంలో వాజేడు ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు చెన్నం స్వామి మాదిగ, వేల్పుల వెంకటేష్ మాదిగ, చెన్నం సత్యం మాదిగ, వేల్పుల సమ్మయ్య మాదిగ, వేల్పుల బాబురావు మాదిగ, మరియు తదితరులు పాల్గొన్నారు,

# విష్ణు పాఠశాలలో ఘనంగా హిందీ భాష దినోత్సవం

నర్సాపూర్ ప్రతినిధి. సెప్టెంబర్ 13తెలంగాణ దినపత్రిక




నర్సాపూర్ మున్సిపల్ పట్టణ సమీపంలోని విష్ణు ఉన్నత పాఠశాలలో జాతీయ భాష హిందీ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా ప్రముఖ హిందీ కవి తులసీదాస్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించిన అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు హిందీ భాష ప్రాముఖ్యతను ప్రసంగించారు. ఈకార్యక్రమంలో భాగంగా మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులకు లేఖన పోటీలు ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులకు ప్రహేళిక క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగిదని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పి. నాగజ్యోతి తెలిపారు. ఈ పోటీలలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యజమాన్యం అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో. హిందీ భాషా ఉపాధ్యాయులు రాందాస్. శేఖర్. నందగోపాల్. భవాని. వివిధ విభాగాల ఉపాధ్యాయులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కళాకారులను అభినందించిన చైర్మన్



యాదాద్రి, తెలంగాణ పత్రిక ప్రతినిధి:

హైదరాబాదులోని మాదాపూర్ ఆర్ట్స్ గ్యాలరీ కల్చరల్ కాంప్లెక్స్ లో రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ గుమ్మడి వెన్నెల శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కళాకారులను అభినందించారు. అనంతరం మైక్ సెట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఏవో విజయ్ కుమార్, జిల్లా కళాకారులు బోయపల్లి రంగయ్య ఉప్పల శంకర్ మందుల కృష్ణ మా పల్లె శంకర్ చరణ్ రాజ్ సుడి లావణ్య గొల్లపల్లి కిట్టు బోనాల నరేందర్ గుండెల లింగస్వామి తాటిపాముల శంకర్ భూపతి సిద్దులు యాట సంధ్య పాశం రాములు పల్నాటి జగజ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో అక్రమంగా చేపలు పట్టే వారిపై చర్యలు తీసుకోవాలి

నేరేడుచర్ల: సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక



నర్సాయిగూడెం గ్రామ ఊర చెరువుల్లో దొంగతనంగా చేపలు పట్టే వారిపై చర్యలు తీసుకోవాలని నేరేడుచర్ల మత్స్య సహకార సంఘం చైర్మన్ పేర బోయిన వీరయ్య అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేరేడుచర్లలో , నరసయ్యగూడెంలో చేపల దొంగలు అక్రమంగా చేపల వేట చేస్తుండడంతో శుక్రవారం నాడు ఐదుగురిని, శనివారం నాడు ముగ్గురిని పట్టుబడి చేసి పోలీసులకు అప్పగించి ఫిర్యాదు చేశామని, సొసైటీ ఆ దినంలో ఉన్న చెరువుల్లో అనుమతి లేకుండా చేపల వేట చేసిన ఎవరైనా శిక్ష తప్పదని తెలిపారు. లక్షల రూపాయలు వెచ్చించి చెరువులను కాపాడుకుంటుంటే, ఇప్పటికే వరదలు వచ్చి మచ్చ సంతల పోతుంటే చేపల దొంగలతో మరింత నష్టం జరిగే అవకాశం ఏర్పడిందని. అధికారులు వీధిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట



లక్షెట్టిపేట, సెప్టెంబర్ 13, తెలంగాణ పత్రిక :

రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మున్సిపాలిటీ లోని మోదేల లో పొలం బాటను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు విద్యుత్ సిబ్బంది కలిసి వంగిన పోల్స్ ను సరి చేయడం ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎర్తింగు, లూస్ లైన్స్ సరిచేశారు. ఈ సందర్భంగా ఏఈ గణేష్ మాట్లాడుతూ... రైతులు పొలాలలోని మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలన్నారు. దాని ద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే రైతులు విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. అగ్రికల్చర్ కు నాణ్యమైన విద్యుత్ అందియడమే తమ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో. జి నర్సింగరావు, ఎఫ్ఎం సత్యనారాయణ, లైన్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, భూమన్న,స్థానిక విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## నామకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన

**-మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ దంపతులు**

నర్సంపేట సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణంలోని మాతంగి రాజ్యశ్యామల దేవాలయం కమిటీ అడ్వైజర్ నాగ యశ్వంత్ శర్మ- లావణ్య దంపతుల పుత్రికకు నామకరణం, బారసాల కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ సంధ్య దంపతుల పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది.

## ఎల్కపల్లి గ్రామానికి చెందినయువకుడు అదృశ్యం

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,13(తెలంగాణ పత్రిక):



ఇంటి నుండి వెళ్లిన ఒక యువకుడు అదృశ్యమైన ఘటన వెల్దుర్తి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాలు.. ఎల్కపల్లి గ్రామానికి చెందిన వల్లూరి పవన్ కళ్యాణ్ (25) తన యువకుడు శుక్రవారం ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల వెతకగా మంగల్ పరిస్థితి అడవి ప్రాంతంలో ద్విచక్ర వాహనం కనిపించినట్లు బంధువులు తెలిపారు. యువకుడు ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. బంధువుల ఫిర్యాదుతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిఐ,ఎస్ఐలకు ఘన సన్మానం



తెలంగాణ పత్రిక జగిత్యాల జిల్లా ప్రతినిధికోరుట్ల సెప్టెంబర్ 13:

జగిత్యాల జిల్లా కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సురేష్ బాబు కోరుట్ల ఎస్ఐ చిరంజీవి రెండవ ఎస్ ఐ రామచంద్రం గౌడ్ లకు సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు పట్టణంతోపాటు కోరుట్ల మండలం కోరుట్ల సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంలో పోలీస్ అధికారుల పాత్ర అభినందనీయమన్నారు. అదేవిధంగా వినాయక నిమజ్జన మహోత్సవ కార్యక్రమాలు కూడా భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకునేందుకు అనేక సలహాలు సూచనలు ఇచ్చి ఎన్నడు లేని విధంగా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన మహోత్సవం నిర్వహించుకునేలా చేశారన్నారు. మూడు రోజులపాటు జరిగిన నిమజ్జనం వేడుకల్లో నిద్ర ఆహారాలు లేకుండా విధులు నిర్వహించినందుకు గాను ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ అధికారులకు సహకరించిన గణేష్ ఉత్సవ కమిటీ మంటపాల నిర్వహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బద్ది మురళి అంబేద్కర్ సంఘ నాయకులు గురు మంతుల సత్తయ్య, బలిజ సంతోష్ కుమార్, సామల వేణుగోపాల్, కండ్లే మైఖేల్ తదితరులు ఉన్నారు.ం

## గుప్త నిధుల కోసం తవ్వకాలు కేసు నమోదు



సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

గుప్త నిధుల కోసం తవ్వకాలు చేస్తున్నారని విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఘటన స్థలానికి చేరుకొని తవ్వకాలు చేపడుతున్న వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించిన ఘటన మండలంలోని ర్యాగట్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో ఉన్న పురాతనమైన బసవేశ్వర స్వామి ఆలయం శిథిలావస్థకు చేరడంతో గ్రామస్తులు ఆలయాన్ని పునర్నిర్మానంలో భాగంగా తీసేశారు. గుడి ఉన్న స్థలంలో గుప్త నిధులు ఉన్నాయని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఇతర గ్రామాలకు చెందిన వ్యక్తులతో కలిసి శనివారం జెసిబి సహాయంతో తవ్వకాలు చేపడుతుండగా గమనించిన గ్రామస్తులు తవ్వకాలు చేపడుతున్న వారిని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి

**-ఈ నెల 15న మండలంలో అమరవీరుల వర్ధంతి వేడుకలు..**

**-హాజరుకానున్న సిపిఐ నేత చాడ వెంకటరెడ్డి,జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్..**

**-విలేకరుల సమావేశంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి...**

చిగురుమామిడి,సెప్టెంబర్13 (తెలంగాణ పత్రిక):

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 11నుంచి 17వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ఈనెల 15న సోమవారం చిగురుమామిడి మండలంలో జరగనున్న వారోత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా చిగురుమామిడిలో లక్ష్మారెడ్డి మాట్లాడుతూ అమరవీరుల వర్ధంతి కార్యక్రమం,సాయుధ పోరాట వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.మండలంలో జరగనున్న సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసన సభ్యులు చాడ వెంకటరెడ్డి,సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ హాజరవుతున్నారని చెప్పారు.ఇందుర్తి ప్రాంతంలో పార్టీ కోసం ప్రజల కోసం ప్రాణాలర్పించిన గునుకుల జనార్దన్ రెడ్డి,ముస్కు రాజిరెడ్డి,కూన ముత్తయ్య లతో పాటు




అనేకమంది అమరవీరుల వర్ధంతి కార్యక్రమం ఇందుర్తిలో జరుగుతుందని అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా బైకు ర్యాలీ నిర్వహిస్తారని ఈ బైక్ ర్యాలీగా గాగిరెడ్డిపల్లి,సుందరగిరి,చిగురుమామిడి,రేకొండ,బొమ్మనపల్లి గ్రామాల మీదుగా వెళుతూ పార్టీ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల స్మారక స్థూపాల వద్ద నివాళులర్పిస్తామన్నారు.అనంతరం మండలం నుండి మందాపూర్ కు వెళ్ళి నిజాం రజాకర్ పోలీసుల ఎన్కౌంటర్లో అనభేరి ప్రభాకర్ రావు తో పాటు మరికొంత మంది అమరులైన వారికి నివాళులర్పించే కార్యక్రమం ఉంటుందని లక్ష్మారెడ్డి వివరించారు.మండలంలో జరిగే బైక్ ర్యాలీని,వర్ధంతి కార్యక్రమాలను విజయవంతం చేయుటకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని లక్ష్మారెడ్డి కోరారు.

## ఫర్టిలైజర్ వ్యాపారిపై చర్యలు తీసుకోవాలి

**-నకిలీ మందు పిచికారితో ఎండిపోయిన మూడెకరాల వరిపొలం.**

**-న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రైతుల రాస్తారోకో.**

నల్లబెల్లి సెప్టెంబర్ 13 తెలంగాణ పత్రిక

నల్లబెల్లి: నకిలీ పురుగు మందులు అమ్మి పంట నష్టానికి కారణమైన ఫర్టిలైజర్ షాప్ యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నల్లబెల్లి మండలం కేంద్రంలోని ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి నిరసన తెలిపారు. మండలంలోని నందిగామకు చెందిన రైతు ఇస్లావత్ రాజ్ కుమార్ తన మూడు ఎకరాల వరి పొలంలో కలుపు నివారణకు మందు కొనుగోలు చేయడానికి స్థానిక ఖాజా మైనుద్దీన్ ఫర్టిలైజర్ దుకానానికి వెళ్లాడు.



అతను కోరిన 'నామిని గోల్డ్' కంపెనీ మందుకు బదులుగా, షాప్ యజమాని హైమద్ పాషా 'విన్ సూపర్' అనే మరో మందును బాగా పనిచేస్తుందని చెప్పి రూ.1700కు అంటగట్టాడు. రాజ్ కుమార్ ఆ మందును తన పొలంలో పిచికారీ చేయగా, వరి పంట ఎండిపోయింది. పంట నష్టపోయిన తర్వాతషాప్ యజమాని కంపెనీ ప్రతినిధులతో కలిసి రైతు ఇంటికి వచ్చి, నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పి, ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని కోరాడు. అయితే, 20 రోజులు గడిచినా పరిహారంపై ఎలాంటి స్పందన లేకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రాజ్ కుమార్ మాట్లాడుతూ, తన నష్టం మరే రైతుకు జరగకూడదని, నకిలీ మందులు విక్రయించే షాపును సీజ్ చేసి, యజమానిపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోలో విద్యార్థి సంఘం నాయకుడు బొట్ల నరేష్, బట్టు సాంబయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ నిరసన కారణంగా వాహనాల రాకపోకలకు కొంతసేపు అంతరాయం కలిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరారు.

## గ్రామపంచాయతీ నిధుల మళ్లింపు కోసం అధికారుల ఆరాటం అంటూ గ్రామస్తుల ఆందోళన









**-గ్రామంలో బోలెడు సమస్యలు.**

**-ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు.**

**-గ్రామంలో పడకేసిన పారిశుధ్యం..**

**-బురదమయంతో అంతర్గత రోడ్లు,**

**-పేరుకుపోయిన చెత్తాచెదారం.**

**-ప్రజా ప్రతినిధి మెప్పుకోసం అధికారుల ఆరాటం..**

**-అనుమతులు లేకుండా 52 లక్షల రోడ్డు వేశారు..**

**-నిర్మించిన రోడ్డు కోసం మూడు సార్లు గ్రామసభ..**

**-పోలీస్ పహారాతో నాలుగో సారి గ్రామసభ..**

**-వ్యతిరేకించిన స్థానికులు.**

**-ప్రజల ప్రాణాలు పోయిన పర్వాలేదు కానీ.**

**-రోడ్డు తీర్మానం కోసం మాత్రం గ్రామ సభ నిర్వహిస్తున్నారు అంటూ అధికారులపై విరుచుకుపడ్డ స్థానికులు.. గ్నకలిసి ఉండే గ్రామాన్ని కక్షలతో ప్రేరేపించద్దంటు గ్రామస్తులు వేడుకోలు.**

**-ఓటింగ్ ప్రక్రియ చేపట్టిన ఎంపీడీవో శ్రీనివాస్ ..**

**-గ్రామ సభ తీర్మానంపై 90% ప్రజా వ్యతిరేకత ఓటింగ్ ..**

వరంగల్ జిల్లా సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

గ్రామంలో పడకేసిన పారిశుధ్యం బురదమయంతో అంతర్గత రోడ్లు పేర్కపోయిన చెత్త చెదారం గ్రామంలో అక్కడక్కడ పైప్ లైన్ లీకేజీలు, గ్రామ ప్రజల బాగోగులు వదిలేసి ఉన్నత ప్రజా ప్రతినిధి కోసం అధికారుల ఆరాటం అంటూ అధికారులపై విరుచుకుపడ్డ స్థానికులు, వివరాల్లోకి వెళితే వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మల అంగడి రోడ్డు వరంగల్ టు నర్సంపేట రహదారి నుండి కొమ్మాల అంగడి మీదుగా ఇతర గ్రామాలకు వెళ్లే రోడ్డు గత నెలలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో ప్రారంభించారు, రోడ్డు పన్ను కోసం కొమ్మాల విశ్వనాధపురం నందనయక్ తండ దశరు తండా సూర్య తండా 5 గ్రామపంచాయతీ జిపి నిధుల నుండి 52 లక్షల రూపాయలు అంగడి ఆదాయం పొందే గ్రామాలు రోడ్డు కోసం జిపి పండ్స్ కేటాయించాలని , దీనిపై జిపి ల గ్రామసభలు నిర్ణయించిన అధికారులు మొదట కొమ్మల గ్రామపంచాయతీ నుండి 20 లక్షలు రూపాయలు కేటాయించాలి కాబట్టి కొమ్మల గ్రామపంచాయతీలో గ్రామసభ మూడుసార్లు నిర్వహించారు కానీ గ్రామస్తులు దీన్ని బహిష్కరించారు, అయినా కూడా అధికారులు గురువారం రోజు నాలుగోసారి పోలీస్ బందోబస్తు నడుమ గ్రామ సభను నిర్ణయించారు, కానీ కొమ్మాల గ్రామ ప్రజలు జిపి నిధుల నుండి ఇచ్చేది లేదంటూ గ్రామ సభ తిరస్కరించారు, మా గ్రామ పంచాయతీ అస్తవ్యస్తంగా ఉంది ట్రాక్టర్ డ్రైవర్ లేక పారిశుద్ధ్య పనులు లోపించియి నల్లాల పైపులైన్లు అక్కడక్కడ రిపేర్ లో ఉన్నాయి డ్రైనేజీలు అస్తవ్యస్తంగా అధ్వానంగా ఉన్నాయి, ప్రజల ప్రాణాలు పోయిన పర్వాలేదు కానీ ప్రజల కోసం పనిచేయకుండా ప్రజాప్రతినిధి మెప్పు కోసం అరట పడుతున్న అధికారులు అని గ్రామ ప్రజలు మండిపడ్డారు, మెజార్టీగా మూడు సార్లు గ్రామసభ తిరస్కరించిన నాలుగోసారి పోలీస్ బందోబస్తు నడుమ గ్రామసభ నిర్వహించడం, విడ్డూరంగా ఉందని కలిసి ఉండే వాళ్లని రక్షణ పాలు చేస్తున్నారని గ్రామ ప్రజలు అధికారులపై మండిపడ్డారు, ఎంపీడీవో శ్రీనివాస్ సమక్షంలో గ్రామ ప్రజలకు రోడ్డు విషయంలో ఓటింగ్ నిర్వహించారు 90% ప్రజలు జిపి లో నుంచి కేటాయించేది లేదని వ్యతిరేకించారు.చేసేది ఏమీ లేక ఎంపీడీవో శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్,పంచాయతి కార్యదర్శి శెంకర్రావు గ్రామపంచాయతీ నుండి వెళ్లిపోయారు,

## బోధన్ (AIPSU) విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలోని ,సే నో టు డ్రగ్స్, నిర్వహించే అవగాహన సదస్సును విజయవంతం చేయండి.

సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

బోధన్ పట్టణంలోని అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం (ఆ౫ూఖ) రాష్ట్రవ్యాప్తంగా సే నోటు డ్రగ్స్ అనే అంశం పై సెమినార్లు ఏఐపీఎస్ యు. విద్యార్థుల సంఘం నిర్వహిస్తూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా అవగాహన కలిగిస్తూ, ఈ సందర్భంగా ఏఐపీఎస్ యు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ఏఐపీఎస్ యు విద్యార్థి సంఘం నిర్వహిస్తున్న "సే నోటు డ్రగ్స్ క్యాంపెయిన్" లో భాగంగా బోధన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో "సే నో టు డ్రగ్స్" అనే అంశంపై అవగాహన సదస్సు ఈనెల 15వ తారీకు సోమవారం నాడు ఉదయం 11 గంటలకు బోధన్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త రాష్ట్ర కార్యదర్శి మన్నే కుమార్ గారు హాజరవుతున్నారని తెలియజేశారు. ఈ ఆహ్వాన సదస్సుకు బోధన్ ఎక్సైజ్ శాఖ సీఐ, మరియు బోధన్ పట్టణ సర్కిల్ సీఐ గారు హాజరవుతున్నారని అన్నారు. కావున విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో హాజరై ఈ సెమినార్ ను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐపీఎస్యు విద్యార్థి సంఘ నాయకులు రామ్, శ్రీకాంత్, ఆకాష్, నవీన్, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# హిందీ భాషా ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి

-ఆర్ సి ఓ సేరు శ్రీధర్

లక్షెట్టిపేట సెప్టెంబర్ 13, తెలంగాణ పత్రిక :

హిందీ భాషను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలల ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్ సి ఓ సేరు శ్రీధర్ తెలిపారు. లక్షెట్టిపేట పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల కళాశాలలో శనివారం ముందస్తుగా హిందీ దివస్ ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మాతృభాష తెలుగు ఇంగ్లీష్ తోపాటు హిందీ భాష వస్తే ప్రపంచంలో ఏ చోటనైనా జీవించవచ్చు అన్నారు. హిందీ భాష రాజవాసి అని హిందీ భాషా ప్రచారం కోసం గత రెండు వందల సంవత్సరాల నుండి వ్యోహార్ రాజేంద్ర సింగ్ తోపాటు భారతేందు హరిచంద్ర లాంటి వాళ్ల కృషి వల్లనే ఈరోజు హిందీ భాష రాజభాషగా రాజ్యాంగం సెప్టెంబర్ 14 1949 సంవత్సరంలో ప్రకటించిందన్నారు. స్వాతంత్రం తీసుకువచ్చే సమయంలో మహాత్మ గాంధీ, నెహ్రూ,పటేల్ తదితరులంతా హిందీ భాషని మాట్లాడే వారిని గుర్తు చేశారు. కేవలం భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా ప్రతి ఒక్కరు హిందీ భాషను నేర్చుకుంటున్నారని తెలిపారు. పలు





వ్యాపార లావాదేవీలు నిమిత్తం ప్రతి ఒక్కరికి ఇంగ్లీష్ భాష రాదు కాబట్టి హిందీ మాట్లాడంతోనే వ్యాపార లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. మన ప్రాంత వాసులకు హిందీ ఎక్కువగా మాట్లాడడం వస్తుంది కాబట్టి హిందీకి అంత ప్రాధాన్యత లభించిందన్నారు. అంతేకాకుండా ప్రపంచ దేశాల్లో సైతం హిందీ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసి హిందీ భాష ప్రచారం చేస్తున్నారన్నారు. మనం కూడా తప్పకుండా హిందీ భాష నేర్చుకోవాలని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ మంగ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండి హిందీ విద్యను నేర్చుకున్నట్లయితే ఉన్నత స్థాయి విద్య వరకు చాలా ప్రావీణ్యం లభించడంతోపాటు మాట్లాడడం రాయడం సులభంగా వస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ జాతీయ భాష అయిన హిందీను కచ్చితంగా నేర్చుకోవాలని సూచించారు. ముందుగా హిందీ ఉపాధ్యాయులు ఆర్సిఓ శ్రీధర్ ప్రిన్సిపల్ మంగ నుశాలువానుతో ఘనంగా సన్మానించారు. హిందీ దివస్ ను పురస్కరించుకొని వ్యాసరచన ఉపన్యాస పాటలు నృత్య పోటీలు ఏర్పాటు చేయగా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. హిందీ ఉపాధ్యాయులు ప్రసన్నకుమార్, శైలజలను ప్రిన్సిపల్ ఉపాధ్యాయ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ తిరుమల్ తో పాటు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డు గ్రహీత ఎంపీ బాబురావుకు ఘన సన్మానం

-మూల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ,

-మాల మహానాడు రాష్ట్ర జిల్లా నాయకులు,

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

మాల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన దామల సత్యం ఈరోజు బిఆర్ అంబేద్కర్ భవన్లో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి సన్మాన గ్రహీత డాక్టరేట్ అవార్డు గ్రహీత ఎంపీ బాబురావు కి మాల మహానాడు ఖమ్మం జిల్లా జాయింట్ ఆక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ముఖ్య అతిథులుగా రాష్ట్ర జిల్లా మండల నాయకులు పాల్గొని ఎంపీ బాబురావు సేవలు కొనియాడుతూ వారి యొక్క స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు జర్నలిస్టుగా అనేక సంవత్సరాలుగా వివిధ రకాలుగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారు చేసిన సేవా కార్యక్రమాలకు అంతర్జాతీయ





సంస్థలు గుర్తించి డాక్టరేట్ అవార్డును ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ డాక్టర్ పొందిన ఎంపీ బాబురావు ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించాలని వారు కొనియాడారు ,ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు గుంతెటి వీరభద్రం ,పల్లా రాజశేఖర్, లింగాల రవికుమార్, ముదుసు జాకబ్ , జి,ఎల్లయ్య, కొప్పుల రామారావు కొర్లపాటి చిరంజీవి, తలారి రాధాకృష్ణ, పేరం మల్లయ్య, ఏసురత్నం, పిల్లి సురేందర్, కొట్టే సుధాకర్, గుమ్మడి కనకరాజు, తో గర భాస్కర్ కొరివి భాస్కర్ కొనకంచి మోషే, తలారి రాములు , దుంపల ప్రకాష్, ఎస్.కె యాకూబ్, రత్నం ,ఎర్ర గంగాధర్ , కుమ్మరి వీరబాబు, ఫిరంగి నరసింహ రావు, జమ్మి వీరబాబు, మధ్యల నటరాజన్, పోతుల సుదర్శన్, గాదరి బాబు, మారం జంగయ్య, తెలగమల్ల గోవింద్ చింతల రవి నీరుడు రాంబాబు కళాకారుడు పాగా వెంకన్న తదితరులు పాల్గొన్నారు,

# కార్ నంబర్ మార్చి దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

కామారెడ్డి, సెప్టెంబర్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో శనివారం ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆగస్టు 25వ తేదీన రాత్రి మాసిరెడ్డి శివారెడ్డి అని కుటుంబం దైవదర్శనానికి వేములవాడ పుణ్యక్షేత్రానికి వెళ్లారు. తిరిగి మరసటి రోజు ఆగస్ట్ 26వ తేదీన ఇంటికి వచ్చేసరికి డోర్ లాక్ పగలగొట్టి, బంగారు ఆభరణాలు తీసుకువెళ్లారని పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఏఎస్పీ చైతన్య ఆధ్వర్యంలో సిసిఎస్ శ్రీనివాస్, పట్టణ ఇన్స్పెక్టర్ ప్రత్యేక బృందాలు ఏర్పడి ప్రారంభించారు. ఫిర్యాదుదారుని మేరకు కేసు దర్యాప్తు ప్రారంభించారు. కేసు దర్యాప్తులో భాగంగా శనివారం ఉదయం కామారెడ్డి పట్టణంలో



పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఒక వ్యక్తి కారులో అనుమానస్పదంగా తిరుగుతున్నట్టు సమాచారం అందుకున్న పోలీసులు.. అక్కడికి వెళ్లి అక్కడ తిరుగుతున్న కారు టీజీ అనే నెంబర్ ప్లేట్ ఉంది. తెలుగు మాట్లాడకపోవడంతో అతను రాజస్థాన్‌కు చెందిన వ్యక్తిగా భావించిన పోలీసులు.. పట్టణ పోలీస్ స్టేషన్కు తరలించి అతని విచారించగా, అతని పేరు హన్సరాజ్ మీనా ధర్మేందర్ (34 ) రాజస్థాన్ రాష్ట్రం, కరోలి జిల్లా, తోడభీం తాలూకా, అజీజ్‌పూర్ గ్రామం అతడు తన సహచరుడు అభిషేక్ తో కలిసి ఇటీవల కామారెడ్డి టౌన్ పరిధిలోని అశోక్ నగర్ ఏరియాలో జరిగిన ఇంటి దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. కారు, దొంగతనం చేసిన కొన్ని బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నాడు.

ఇద్దరు నేరస్తులు గతంలో రాజస్థాన్ రాష్ట్రంలో పలు దొంగతనాలలో జైలు శిక్ష అనుభవించినట్లు తెలిసింది. ఆ తర్వాత తెలంగాణకు వచ్చి ఇక్కడ కూడా దొంగతనాలు చేయాలని యత్నించినట్లు బయటపడింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు హన్సరాజ్ మీనాను అరెస్టు చేసినట్లు తెలిపారు.

# అవయవ దానం చేయడానికి కుటుంబం ముందుకు రావడం అభినందనీయం

-దానం చేసిన రాజేష్ కుటుంబాన్ని అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి..

( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఒక మనిషి చనిపోయిన తర్వాత అవయవాలు దానం చేయడానికి వారి కుటుంబం ముందుకు రావడం ఎంతో కష్టంగా ఉన్న ఈ రోజుల్లో, రాజేష్ భార్య, తల్లిదండ్రులు మరి ఒక్కరి ప్రాణాలను కాపాడాలని అవయవాలు దానం చేయడానికి అంగీకరించినందుకు అభినందనీయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి పేర్కొన్నారు. డిచ్ పల్లి మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన బుర్ర రాజేష్ గౌడ్ మరణించిన అనంతరం అవయవాలు మరొకరికి దానం చేసిన అ కుటుంబాన్ని శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే



డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అభినందించారు. ముందుగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి రాజేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శనివారం రోజు బుర్ర రాజేష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సంస్మరణ సభలో మాట్లాడుతూ ఈ రోజుల్లో చాలామంది బ్రెయిన్ డెడ్ వల్ల చనిపోతున్నారని, వారి కుటుంబ సభ్యులు అవయవాలు దానం చేయడానికి అంగీకరిస్తే, అతని వల్ల మరొక ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారన్నారు. కండ్లు, కాలేయం, కిడ్నీలు,గుండె వంటి అవయవాలను దానం చేసి ఇతరులను కాపాడమే గోప్ప ధానం అన్నారు. ఎన్నో సంస్థలు అవయవ దానాలపై అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు వాసు బాబు, ధర్మ గౌడ్, శ్యామ్ సన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్లో పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ట్రస్మా పూర్వ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు అన్నారు. జమ్మికుంట పట్టణం లోని న్యూ మిలీనియం స్కూలులో ఉమ్మడి కరీంనగర్ , వరంగల్ జిల్లాల బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల యాజమాన్యాల సమావేశం శనివారం స్థానిక మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి శేఖర్ రావు మాట్లాడారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఈ స్కూళ్లకు రావాల్సిన బకాయిలు పెండింగ్ లో ఉన్న అంశంపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంటర్ మీడియట్ , డిగ్రీ కళాశాలల యాజమాన్యాల వలె స్కూళ్లు కూడా సహాయ నిరాకరణ బాటలో పయనించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెండు రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని చెప్పారు. పాఠశాల దసరా సెలవుల తర్వాత పునః ప్రారంభం కష్టతరం అవుతుందని, కాబట్టి బాస్ స్కీమ్ పిల్లల తల్లిదండ్రుల పిల్లల భవిష్యత్తుకు నీలు నీడలు కమ్ముకున్నాయన్నారు. తల్లిదండ్రులు మీ జిల్లాలలో రాష్ట్ర వ్యాప్తంగా సంబంధిన అధికారులు, మంత్రులు ,ప్రజా ప్రతినిధులు వెళ్లి పాఠశాలలకు రావాల్సిన బకాయిలు చెల్లించే విధంగా ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు తిరిగి పునః ప్రారంభం చేయలేని పరిస్థితి ఉంది కావున ఈ నెల 18 లోపు బకాయిలు చెల్లించని పక్షంలో తదుపరి కార్యాచరణను విడుదల చేస్తామని చెప్పారు. వృత్తి విద్యా కళాశాలలు జూనియర్, డిగ్రీ కళాశాలలు వారి కార్యాచరణకు మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రవేట్ స్కూళ్ల యాజమాన్యాల సంఘం పూర్వ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, ప్రస్తుత జిల్లా అధ్యక్షులు కోరం సంజీవ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిపట్ల తిరుపతి రెడ్డి , జమ్మికుంట పట్టణ అధ్యక్షులు డా. పుల్లూరి సంపత్ రావు , లక్ష్మారెడ్డి, శ్రీనివార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 36182 కేసులు పరిష్కరం



( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టులో 8 బెంచీలు ఏర్పాటు చేసినట్లు ఇందులో మొత్తం 36182 కేసులు పరిష్కరించడం జరిగిందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఎ. జయరాజు, తెలిపారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ ను భువనగిరిలోని జిల్లా కోర్టు ప్రాంగణములో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ కార్యాక్రమములో వైవాహిక వివాదాన్ని సామరస్యంతో పరిష్కరించుకొని ఒక్కటైన దంపతులను, రూ. 22 కోట్ల కు సంబందించిన భూమి కొనుగోలు వివాదాన్ని ఇరు పక్షాలు లోక్ అదాలత్ సామరస్యపూరితంగా పరిష్కరించుకున్నొదుకు ఇరువర్గాలను, న్యాయవాదులను అభినందించారు. కోర్టు ఆవరణలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటుచేసి తమ కేసులను పరిష్కరించుకోవటానికి వచ్చిన కక్షిదారులకు తగిన సూచనలు, సలహాలు ఇవ్వటానికి న్యాయ సహాయ న్యాయవాదులను, సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా చిన్న తగాదాలను రాజీ చేసుకొని స్నేహపూర్వక వాతావరణములో ఉండటమే కాకుండా , సివిల్ కేసులను పరిష్కరించుకొని తమ కుటుంబ శ్రేయస్సుకు , ఆర్థిక ప్రగతికి తోడ్పడాలన్నారు. రాజీయే రాజ మార్గమన్నారు. జిల్లా మొత్తంగా 8 లోక్ అదాలత్ బెంచీలలో 2500 క్రిమినల్ కేసులు, 14 సివిల్ కేసులు, ప్రి లిటిగేషన్ కేసులు టెలిఫోన్ ఋణ బకాయల కేసులు, ఎస్.బి.ఐ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చెందిన 76 కేసులను, ట్రాఫిక్ చలాన కేసులు 33592 మొత్తం 36182 పరిష్కరించబడ్డాయి. ఈ కార్యాక్రమములో కార్యదర్శి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వి. మాధవిలత, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి పి. ముక్తిదా, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్యామ్ సుందర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జ్ జి.స్వాతి, ప్రభుత్వ న్యాయవాదులు, ఎ పి పి ఒలు సౌజన్య, చంద్రశేఖర్, లోక్ అదాలత్ సభ్యులు పిడుగు ఐలయ్య , ఇరానీ కిష్టయ్య, బొద్దు కిషన్, న్యాయ సహాయ న్యాయవాదులు, కక్షిదారులు, పోలీసు యంత్రాంగం, కోర్టుల సిబ్బంది పాల్గొన్నారు.

# మద్నూర్ డిగ్రీ కళాశాలలో తక్షణ ప్రవేశాలు..

( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15, 16 తేదీలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కే అశోక్ తెలిపారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలకు వచ్చి స్పాట్ అడ్మిషన్లు పొందగలరని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇంతకుముందు వేరే కాలేజీలలో అడ్మిషన్ పొందిన వారు అనర్హులని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.